RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్


కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 36 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మే, 22, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

# ఉద్యోగం ఒకటి విధి నిర్వహణ మరొకటి..?






## రెండు మండలాలను శాసిస్తున్న మాయల ఫకీరు..?

- ఒకరికి బదులు ఒకరు కేసులు సైతం నమోదు..!
- ఆర్డీవో కార్యాలయం అంత మాయాజాలమే..?
- అయ్యా కలెక్టర్ గారు ఇటువంటి తప్పులు మీ కంటికి కనిపించవా..!

12లో..

# మహారాష్ట్రలో 52 కోవిడ్ కేసులు..!



ముంబయి,మే 21:మహమ్మారి కోవిడ్-19 మళ్లీ విజృంభిస్తోం ది. ప్రస్తుతం మహారాష్ట్రలో 52 కొవిడ్ పాజిటీవ్ కేసులను గుర్తించినట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. జనవరి నుండి ఇప్పటివరకు 106 కో విడ్-19 పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు తెలిపింది.వైరస్ కారణంగా ఇద్దరు మరణించినట్లు పేర్కొంది. వీటిలో 101 కేసులు ముంబైలో నమోదైనట్లు వెల్లడించింది. మంగళవారం మరో 19 కోవిడ్ కేసులు బయటపడినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

# నారాయణ్‌పూర్‌లో భీకర ఎన్‌కౌంటర్..



**దంతెవాడ,మే 21:** 'ఆపరేషన్ కగార్' తో ఉనికిని కోల్పోయే పరిస్థితుల్లో ఉన్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఈ మేరకు ఇవాళ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా మాఢ్ అటవీ ప్రాంతంలో జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో సుమారు 25 మంది మావోయి స్టులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. అబూజ్‌మడ్ అడవులు, నారాయణ పూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల పరిధి లో మావోయిస్టు అగ్రనేతలు సమావేశమయ్యారనే సమాచారం మేరకు రంగంలోకి దిగిన సుమారు 2 వేల మంది డీఆర్జీ జవాన్లు ఇవాళ తెల్లవారుజాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు.అయితే, నారాయణపూర్ జిల్లా మాఢ్ అటవీ ప్రాంతంలో వారికి పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఎదురుపడగా.. ఇరు వర్గాల మధ్య భీకర ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ క్రమంలోనే డీఆర్జీ జవాన్లు మావోయిస్ట్ అగ్రనేతలను చుట్టుముట్టినట్లుగా తెలుస్తోంది. జరిగిన ఎన్‌కౌంటర్ సుమారు 25 మంది మావోయిస్టులు తీవ్రమైన బుల్లెట్ గాయాలతో ప్రాణాలు కోల్పోయినట్లుగా ప్రాథమికంగా సమాచారం అందుతోంది. అయితే, డీఆర్జీ జవాన్లకు మావోయిస్టులకు మధ్య తగ్గేదే లేదు అన్నట్లుగా హోరాహోరీగా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.



## రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే..

# తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

### మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమంలో సీయం రేవంత్

**హైదరాబాద్, మే 21:** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు. రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్ అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.

# కమీషన్ల పాలనగా మారిన ప్రజాపాలన



## కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

**హైదరాబాద్, మే 21, తెలంగాణ పత్రిక:** సమస్యలను గాలికి వదిలినోటీస్ లు ఇస్తున్నారని రేవంత్ సర్కార్ పై ఫైర్ అయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దిక్కుతోచని పరిస్థితుల్లోనే కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారని అన్నారు. ప్రజాపాలన కాస్త కమీషన్ల పాలనగా మారిందన్నారు. చట్టాల మీద విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్ని నోటీసులిచ్చినా హామీల అమలుపై ప్రభుత్వాన్ని వదలమని అన్నారు. ఇదంతా కాంగ్రెస్, బీజేపీ కలిసి ఆడుతున్న నాటకమని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండలో నేడ కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమీషన్ల పాలన అని కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమీషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమీషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఎస్ ఎల్ బిసి టన్నెల్ కూలి, 8 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు%ా% అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది రేవంత్ సర్కార్ కు లేకపోయిందన్నారుమీ కమిషన్‌ల అరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారని మండిపడ్డారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇదన్నారు%ా% ప్రజల సమస్యలపై కాకుండా పచ్చినాటకంపై దృష్టి ఉంచి, కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొడుతున్నారన్నారు కెటిఆర్.. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి.. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు అని అన్నారు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది. తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర ప్రయత్నాలు మాత్రమే.

## కాళేశ్వరం విచారణకు

# హాజరవుతా: ఈటల



**హైదరాబాద్, మే 21, తెలంగాణ పత్రిక:** కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు వంద శాతం హాజరవుతానని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. అయితే ఇంత వరకు ఎలాంటి నోటీసులు తనకు అందలేదని ఆయన తెలిపారు. అయితే తనకు నోటీసులు పంపిన విషయం మీడియా ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. తనకు నోటీసులు అందిన అనంతరం ఈ విషయాన్ని పార్టీలో చర్చించి.. అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా తాను ముందుకు వెళ్తానన్నారు. బుధవారం హైదరాబాద్ లోని శామీర్‌పేటలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నీది.. నువ్వు ఎలాంటి విచారణ అయినా చేయి అంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు.గతంలో దేవరాయాంజాల్ భూముల విషయంలో కేసీఆర్ చేసిన తప్పే.. నేడు నువ్వు చేస్తున్నావంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఈటల రాజేందర్ మండిపడ్డారు.

## హయత్‌నగర్‌లో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి దుర్మరణం

**హైదరాబాద్, మే 21, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ శివారు హయత్‌నగర్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. కుంట్లూరులో డీసీఎం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. అందులో ప్రయాణి స్తున్న ముగ్గురు మృతి చెందారు. మరో వ్యక్తికి గాయా లయ్యాయి. మృతులను కుంట్లూరుకు చెందిన పిన్నింటి చంద్రసేనారెడ్డి (24), చుంచు త్రినాథ్ రెడ్డి (24), చుంచు వర్షిత్ రెడ్డి (23)గా గుర్తించారు.



## నేషనల్ హెరాల్డ్ కేసు.. సోనియా, రాహుల్‌పై

# ఈడీ సంచలన ఆరోపణలు

**న్యూఢిల్లీ,మే 21:**నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంచలన ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల ద్వారా వారు రూ.142 కోట్లు లబ్ధి పొందారని ఆరోపించింది. ఈ మేరకు బుధవారం ఢిల్లీ ప్రత్యేక కోర్టులో ఈడీ తన వాదనలు వినిపించింది. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు వాదనలు వినిపించారు. నవంబర్ 2023లో నేషనల్ హెరాల్డ్‌తో ముడిపడి ఉన్న రూ.751.9 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసే వరకూ ఆ నేరం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సోనియా, రాహుల్ అనుభవించారని కోర్టుకు తెలిపారు. నేషనల్ హెరాల్డ్ పేపర్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీని ఈడీ గతంలో విచారించింది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపారన్న ఫిర్యాదు మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేపట్టాయి.



అయితే, సీబీఐ విచారణ అర్థాంతరంగానే నిలిచిపోగా.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతూ వస్తున్నది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబర్‌లో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌కి చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించి.. నోటీసులు జారీ చేసింది. ఈడీ ఇప్పటి వరకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్, యంగ్ ఇండియాకు చెందిన దాదాపు రూ.751.9కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకుంది. ఆయా ఆస్తుల్లో అద్దెకు ఉంటున్న వారు తమకే ఆ మొత్తాన్ని చెల్లించాలని సూచించింది. అక్రమ చలామణి నిరోధక చట్టంలోని సెక్షన్ (8) నిబంధన 5(1) ప్రకారం జప్తు చేసిన ఆస్తులను స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టినట్లు చెప్పింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించారు. దీన్ని అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ అంటే ఏజేఎల్ ప్రచురించింది. 2008లో ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ వార్తాపత్రిక మూసివేశారు. అయితే,దీని తర్వాత 2010లో, యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ఏర్పడింది. దీంట్లో దీనిలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ 38-38శాతం వాటాను కలిగిఉన్నారు. ఈ కేసులో బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి 2012లో వైఐఎల్ రూ.2వేలకోట్లకుపైగా విలువైన ఏజేఎల్ ఆస్తులను కేవలం రూ.50లక్షలకు కోనుగోలు చేసిందని.. ఇది మోసమని ఆరోపించారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం..



**హైదరాబాద్,మే 21, తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పెను ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌ను అత్యవసర ల్యాండింగ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది.

# గ్రామ పరిపాలిన అధికారిగా పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులందరూతప్పకుండా నియమాలను పాటించాలి

## అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి.



ఏటూరునాగారం(ములుగు) మే21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గతంలో పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ శాఖలో చేరడానికి ప్రస్తుతం పలు శాఖలో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు విఆర్ఓలకు సైతం ఈ పరీక్ష నిర్వహించడంజరుగుతుందని అర్హులైన వారందరికీ గ్రామాలలో ఉద్యోగ విధులు నిర్వహించడానికిఅర్హులైన అభ్యర్థులు ఈనెల,25-05-2025 రోజున జిపివో పరీక్ష లకు హాజరయ్యే (వి ఆర్ ఓ,వి ఆర్ ఏ అభ్యర్థులందరూ తప్పకుండా కింది నియమాలను అనుసరించి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని అన్నారు. నియమ నిబంధనలు:: హాల్ టికెట్ పైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి ఫోటో పైన ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి సంతకంతో అట్టేస్టెస్ చేయించాలి.లిఅభ్యర్థి నామినల్ రోల్ కోసం తమ వెంట మరొక పాస్ పోర్టు సైజ్ ఫోటో కాపీని తీసుకొని, అట్టి ఫోటో పైన కూడా ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి యొక్క సంతకంతో చేయించి పరీక్షా కేంద్రానికి హాజరు కాగలరు.. (మొత్తం రెండు పాస్ ఫోటోలు. ఒకటి హాల్ టికెట్ పైన రెండవది సందేహాలు ఉన్నచో టోల్ఫ్రీనెంబర్9493716990కి కాల్ చేయగలరనిఈ ప్రకటన ద్వారా తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

## రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



సూర్యాపేట బ్యూరో, మే 21,(తెలంగాణ పత్రిక): ఐటీ రంగా అభివృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గం ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు అధ్యక్షులు చెవిటి వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతు భాస్కర్ సూచనల మేరకు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు.దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాగుల వాసు, వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, గందూరి రమేష్, సిరివెళ్ల శబరి, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్, గడ్డం వెంకన్న, పంతంగి దశరథ, మద్దేబోయిన శ్రీనివాస్, శనగాని రాంబాబు గౌడ్, అన్నమయ్య రాము, కోడి శివ, గాజుల రాంబాయమ్మ, కొత్తపల్లి వెంకన్న, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల సంజయన్న టీం జెర్సీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్ మే 21 (తెలంగాణ పత్రిక) రాయికల్ పట్టణంలో జరుగుతున్న జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో భాగంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయన్న టీం ప్రాంచైజీ ఓనర్ బి ఆర్ ఎస్ రేగుంట గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన టీం సంజయన్న జెర్సీలను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.. ఎమ్మెల్యే సంజయ్ గారు మాట్లాడుతూ రేగుంట క్రీడాకారులకు మద్దతుగా తన పేరు మీద ప్రాంచైజీని తీసుకుని క్రీడాకారులకు అండగా నిలిచిన నాయకులను అభినందించారు.. అనంతరం కల్వకుంట్ల సంజయన్న టీం సభ్యులకు నైపుణ్యంతో ఆడి విజయం సాధించాలని కోరి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో.. మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య గనవేని మల్లేష్ యాదవ్, రాజోజి సాయిరామ్ చారి, భషీర్, కుక్కదూగు అశోక్, బొల్లారపు వినోద్, టీం సభ్యులు నల్ల వినోద్ ఏలేటి శేఖర్, ముస్తఫా, ఎనగందుల నవీన్,మామిడి నరేందర్ మోతె రామరాజు, మాట్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు

# రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లకు ఈపాస్ మెషిన్లు ఏ డి ఏసత్యనారాయణ అందజేశారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు మే 21 రాయికోడ్ మండల పరిధిలోని రైతు వేదికలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లకు ఈపాస్ మెషిన్లు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్లో ఎక్కడ కూడా పత్తి విత్తనాల కొరత లేకుండా చూసుకోవాలని డీలర్లకు దిశానిర్దేశం చేయడం జరిగింది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే విత్తనాలను ఎవరూ కూడా తీసుకోవద్దు సర్టిఫైడ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయగలరు ఫర్టిలైజర్లు కానీ పెస్టిసైడ్లు కానీ విత్తనాలు కానీ అన్నీ కూడా ఎమ్మార్పీ ధరలకు మాత్రమే రైతులకు అమ్మాలి కొనుగోలు చేసిన ఎరువులకు గాని పురుగుమందులకు గాని విత్తనాలకు గాని రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలి అదేవిధంగా ఫర్టిలైజర్ దుకాణాలలో స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్ లో యధావిధిగా రోజువారి అప్డేట్ చేయాలి తదుపరి కోరమన్డల్ కంపెనీ వారు డీలర్లకు



ఈ-పాస్ మిషన్ల పనితీరును మరియు పనిచేయు విధానాలను సావివరంగా వివరించడం జరిగింది కార్యక్రమంలో రాయికోడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ మూడు మండలాల మండల వ్యవసాయ అధికారులు, రాయికోడ్ డివిజన్ ఫర్టిలైజర్ డీలర్లు మరియు కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సిబ్బంది పాల్గొన్నారు

# 2025-26 విద్యా సంవత్సరమునకు గాను

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలకు ఎస్సీ ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20మే ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వముచే లేదా సెంట్రల్ బోర్డ్ ద్వారా గుర్తింపు పొందిన మరియు పేరు ప్రఖ్యాతులు కలిగిన ప్రైవేట్ పాఠశాలల నుండి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం క్రింద ఆసక్తి కలిగిన పాఠశాలల నుండి ప్రతిపాదనలు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి ఆహ్వానించనైనది. ధరఖాస్తు చేయు పాఠశాలకు ఈ క్రింది అర్హతలు ఉండవలెను :- 1) ఉత్తమ విద్యా ప్రమాణాలు కల్గిన ప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థలు / పాఠశాలలు, మిషనరీ స్కూల్స్ / రెసిడెన్షియల్ / నాణ్యమైన విద్యా అందించే పాఠశాలలు. 2) దరఖాస్తు చేసే పాఠశాలలు స్టేట్ బోర్డ్ లేదా సెంట్రల్ బోర్డ్ ద్వారా గుర్తించబడాలి. 3) సంబంధిత పాఠశాలలో గత (5) సంవత్సరాల్లో 7 వ మరియు 10వ తరగతిలో 90% కంటే ఎక్కువ ఫలితాలు మరియు 50% కంటే ఎక్కువ మొదటి తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. 1) సంబంధిత పాఠశాలలు మంచి విద్యా ప్రమాణాలను కలిగి ఉండాలి మరియు విశాలమైన గదులు, వసతి, విశాలమైన క్రీడా మైదానం, క్రీడా పరికరాలు, లైబ్రరీ మరియు కంప్యూటర్ ల్యాబ్ 5) అనుభవజ్ఞులైన మరియు అర్హత కలిగిన బోధన సిబ్బందిని కలిగి ఉండాలి మరియు 50% కంటే ఎక్కువ శాశ్వత బోధన సిబ్బంది 3 సంవత్సరాలకు పైగా పని చేసే వారిని కలిగి ఉండాలి. పై అర్హత కలిగిన పాఠశాలలు తమ ప్రతిపాదనలను అన్ని సర్టిఫికెట్లతో తేది: 28.05.2025 లోగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, రూమ్ నెం. %ూ%-27, సెకండ్ ఫ్లోర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి వారి కార్యాలయము, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో సాయంత్రం గం. 5.00 లోపు సమర్పించవలెను. పాఠశాలల ఎంపిక కలెక్టర్ మరియు చైర్మన్ అధ్యక్షతన జిల్లా కమిటీ ద్వారా ఎంపిక చేస్తారు

# సిరిసేడు గ్రామ పంచాయతీలో నిధుల గోల్‌మాల్..

## - గతంలో పని చేసిన ఎంపీవో వెంకటేశ్వర్లు, కార్యదర్శి అంకూస్ కుమ్మక్కై..- పంచాయతీ కార్యదర్శి కుమారుని పేరుతో చెక్కు జారీ..- రూ.1.89 లక్షలు డ్రా చేసినట్లు ఆరోపణలు ..- బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటున్న ఆర్.టి.ఐ కార్యకర్త జవాజి అనిల్



హుజురాబాద్ మే 21 (తెలంగాణ పత్రిక) గ్రామ పంచాయతీల పాలన గాడి తప్పుతోంది. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలనే ఆలోచనలో కొందరు కార్యదర్శులు ప్రజల సొమ్మును కాజేస్తున్నారు. పంచాయతీల సర్వతోముఖాభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్న నిధులు పక్కదారి పడుతున్నాయి. ఇల్లంతకుంట మండలంలోని సిరిసేడు గ్రామం లో గతంలో ఇక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శి అంకూస్ , గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న అప్పటి ఎంపిఓ వెంకటేశ్వర్లు కుమ్మక్కై జిపి నిధులను కాజేశారని ఆర్.టి.ఐ కార్యకర్త జవాజి అనిల్ తెలిపారు.గ్రామ పంచాయతీ పలు అభివృద్ధి పనుల పేరిట ఎంబీ నెం 18047 ఏకె 47 47023. నుంచి రూ.59829 వేలు.15వ ఫైనాన్స్ నుంచి వేర్వేరు గా రూ 58,550. రూ.71776 వేలు మొత్తం రూ.1.89 లక్షలు కార్యదర్శి తన కుమారుని పేరిట డ్రా చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం రూ.5 వేలకు మించి కుటుంబీకుల పేరిట గానీ, ఇతర అకౌంట్లకు గాని



డబ్బులు పంపరాదు .గ్రామ అభివృద్ధి కోసం పని చేయవలసిన కార్యదర్శి,ఇక్కడ గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న ఎంపీవో వెంకటేశ్వర్లు కార్యదర్శి తో కుమ్మక్కై మామూళ్ల మత్తులో నీకో సగం నాకో సగం అనే రీతిలో అక్రమంగా నిధులు స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు.అక్రమార్కులకు అధికారుల అండదండలు, ప్రభుత్వ అధికారుల సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నిధుల దుర్వినియోగం సాఫీగా సాగుతుందన్నారు.నిధుల గోల్మాల్ పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి రికవరీ చేసి,బాధ్యులపై చట్టపరమైన శాఖా పరమైన చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

# వనపర్తి పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై అందరం కృషి చేద్దాం, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరం కృషి చేద్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం ప్రాణాలర్పించిన నాయకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు పీసీసీ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ వనపర్తి పట్టణ అధ్యక్షులు వనపర్తి జిల్లా దిశా కమిటీ నెంబర్ మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మాజీ కౌన్సిలర్స్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోషల్ మీడియా కన్వీనర్ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ నాయకులు ఎన్ ఎస్ యు ఐ ఐ ఎన్ టి యు సి నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీసీసీ. పరిశీలకుడు. ప్రమోద్ కుమార్ కి. నామినేషన్ పత్రాన్ని అందజేసిన లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన. కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి మే 21 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. ప్రముఖ హోటల్. సూర్యా ప్యాలెస్ లో. కొత్తగూడెం నియోజకవర్గ. స్థాయి. మీటింగ్లో. పాల్వంచ లక్ష్మీదేవి పెల్లి చుంచుపల్లి సుజాతనగర్. కొత్తగూడెం. మండలాలకు సంబంధించిన. కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. డిసిసి అధ్యక్షులు. పోదాం వీరయ్య నాయకత్వంలో. ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ. 2017 ముందు నుంచి. పనిచేసిన కార్యకర్తలకు. అవకాశం కల్పించాలని. గ్రూపులకు అతీతంగా పదవుల కేటాయించాలని. టీపీసీసీ పరిశీలకులు ముందు వారు ఆవేదన వ్యక్తం చేసినా కార్యకర్తలు. ఈ యొక్క కార్యక్రమంలో. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్. చింతిరాల రవికుమార్. పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. కోనేరు చిన్ని. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కృష్ణ. సిరంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట మే 21 (తెలంగాణ పత్రిక) శ్రీ ఆంజనేయ స్వామి మండల దీక్షలో భాగంగా నేడు నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఇరుముడి కట్టుకున్న కన్నె స్వామి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కత్తి స్వామి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కన్నె స్వాములు చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, గడ్డం భీష్మ, స్వాముల మాల విరమణ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, 5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల మధు, గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# దేశ సమైక్యత,సమగ్రతను కాపాడిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,21 (తెలంగాణ పత్రిక): మన దేశ సమైక్యత, సమగ్రతను కాపాడిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లిలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే పూల వేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మన దేశ సమైక్యత, సమగ్రతను కాపాడిన గొప్ప ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు. వారి వర్ధంతి దినాన్ని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటిస్తున్న మనమంతా ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో ఐక్యంగా పోరాడుతూ, దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడటానికి ప్రతిజ్ఞ



తీసుకుందామన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన గొప్ప మార్గదర్శి, నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నేతలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అమెరికా విముక్తి పేరుతో ప్రపంచంపై దాడి!

అదిరింపులు, బెదిరింపులతో దారికి తెచ్చు కోవాలని చూశాడు. వాటితో ఒరిగేదేమీ లేదు. మాకెంత నష్టమో మీకూ అంతే నష్టం తప్పదంటే పోరుకు సిద్ధమే అంటూ ఒక్క దేశమూ లొంగలేదు. చివరికి తొడగొట్టి బస్తీమే సవాల్ అంటూ 50 దేశాల మీద డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధానికి దిగాడు. పన్ను అస్త్రాన్ని ప్రయోగించాడు. అమెరికాలో ఆర్థిక అత్యవసర పరిస్థితి చట్టానికి దుమ్ము దులిపి వినియోగంలోకి తెచ్చాడు. యాభై దేశాల మీద వివరాలు ప్రకటించినప్పటికీ కనీసం 100 దేశాలు ప్రభావితం అవుతాయని చెబుతున్నారు. దాంతో దేశాలూ, నేతలూ%ెూ%కాస్త వెనుకా ముందూ చూసుకొని తమ శస్త్రాలను సంధిస్తారు. విముక్తి దినంగా ప్రకటించిన ఏప్రిల్ రెండవ తేదీ సుంకాలతో 30 లక్షల కోట్ల డాలర్లు లేదా నలుగురున్న కుటుంబం మీద మూడు లక్షల డాలర్ల మేర భారం పడుతుందని అమెరికా మాజీ విత్త మంత్రి, ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన లారెన్స్ హెచ్ సమర్స్ హెచ్చరించాడు. ఇది రాసిన సమయానికి ఒక్క నరేంద్ర మోడీ తప్ప అనేక దేశాల నేతలు ఇప్పటికే స్పందించారు. ఔషధాలు, మరికొన్నింటి మీద పన్నులను మినహాయించినట్లు, అందువలన మన మీద పెద్దగా ప్రభావం ఉండదనే విశ్లేషణలు వెలువడినప్పటికీ స్టాక్‌మార్కెట్ వడిదుడుకులకు లోనైంది. కొన్ని పన్నులు గురువారం నుంచి అమల్లోకి రాగా మిగిలినవి క్రమంగా వస్తాయి. వస్తుసేవల ఎగుమతుల్లో తలసరి 2,638 (2023 జనాభా) డాలర్లు ఉన్న చైనా మీద 34 శాతం, 538 డాలర్లున్న మన మీద ట్రంప్ 26 శాతం పన్ను విధించాడు. మొత్తం మీద కనీసంగా పది శాతం, దేశాల వారీ అమెరికా దిగుమతులు మీద ఎంత పన్ను విధిస్తే దానిలో సగం అమెరికా విధించింది. చైనా 67, భారత్ 52 శాతాలుగా ఉన్నందున వాటి మీద సగం విధించాడు. గరిష్టంగా కంపూచియా మీద 49 శాతం, వియత్నాంపై 46 శాతం మోపాడు. యాభై దేశాలకూ ఇదే ప్రమాణాన్ని పాటించాడు తప్ప నరేంద్ర మోడీతో ఉన్న స్నేహం కారణంగా మనకు ప్రత్యేక రాయితీ ఇచ్చిందేమీ లేదు. గ్రామాల్లో రెండు సామాజిక తరగతులు రైతుల ఇళ్లలో భోజనం చేయరుగానీ వారి నుంచి పాలు, పెరుగు, మజ్జిగల స్వీకరణకు మినహాయింపులు ఇస్తున్నట్లుగానే అమెరికాకు అవసరమైన వాటికి సుంకాల నుంచి మినహాయించారు లేదా నామమాత్రంగా విధించారు. అలా మన దేశం నుంచి ఔషధాలు, ఐటి, సెమీ కండక్టర్లు, రాగి, కలప, కొన్ని ఖనిజాలు వీటిలో ఉన్నాయి. దీని అర్థం మనకు శాశ్వత మేలు కాదు. తక్షణ ఉపశమనం మాత్రమే. తమ వ్యవసాయ, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకొని వాణిజ్య అసమతూకాన్ని సరి చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. దానికోసం వాణిజ్య ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతూ ఒత్తిడి తెస్తోంది. దాన్లో మోడీ సర్కార్ లొంగిపోయి దిగుమతులకు తలుపులు బార్లా తెరిస్తే సరే లేకుంటే ఇప్పుడు మినహాయించిన వాటినీ ట్రంప్ వదలడని గ్రహించాలి. తన తొత్తు ఇజ్రాయిల్ మీదా 17 శాతం విధించిన అంశాన్ని మరచిపోరాదు. ప్రధాని మోడీ మంచివాడు, తనకు గొప్ప స్నేహితుడని అయితే భారత్ చెడ్డది, తమ పట్ల సరిగా వ్యవహరించటం లేదని డోనాల్డ్ ట్రంప్ అన్నాడు. ఇది బిస్కెట్ వేయటం తప్ప మరొకటి కాదు, అందుకే మోడీ మౌనంగా ఉన్నారా! ఏమో ఎవరికి తెలుసు? పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నా ఇంతవరకు పన్ను ప్రతిపాదనలు మనకు మేలు చేసేవా హానికరమా అన్నది ఏదో ఒకటి చెప్పకుండా 140 కోట్ల జనాభాకు తాను జవాబుదారీ, తనవి సురక్షిత హస్తాలని ఎలా చెప్పుకోగలరు? కెనడా, ఇటలీ, బ్రెజిల్, జపాన్, దక్షిణ కొరియా, థారులాండ్, ఐరోపా సమాఖ్య, తదితర దేశాలు వెంటనే స్పందించాయి. ప్రస్తుతం ప్రపంచ దిగుమతుల్లో అమెరికా వాటా 16 శాతం కాగా వాటిన్నింటి మీద పన్నులు పెరుగుతాయి, ఎంత అయితే అంత దాదాపుగా అమెరికా వినియోగదారులే భరించాల్సి ఉంటుంది. ఎప్పటి నుంచో అమెరికా వైపు నుంచి ఇలాంటి బెదిరింపులు వెలువడుతున్న కారణంగా అనేక దేశాలు తమ ఎగుమతులకు వేరే మార్కెట్లను చూసుకుంటున్నాయి. చైనా వద్ద భారీ మొత్తంలో వాణిజ్య మిగులు పేరుకు పోతున్న కారణంగా దాని వద్ద డాలరు నిల్వలు కూడా ఏ దేశం వద్దా లేనన్ని ఉన్నాయి. అందువలన అది ట్రంప్ దాడిని తట్టుకోగలదు, మన వంటి దేశాల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ట్రంప్ ప్రయాణం నల్లేరు మీద నడక కాదు. కెనడాపై పన్నులు విధించడాన్ని వ్యతిరేకిస్తూ సెనెట్‌లో జరిగిన ఓటింగ్‌లో నలుగురు అధికారపక్ష సెనెటర్లతో సహా మెజారిటీ 51 మంది ఒక తీర్మానాన్ని ఆమోదించారు. మిత్రులు, శత్రువులు అని లేకుండా అందరి మీద యుద్ధం ప్రకటించిన అమెరికా ఈ విషయంలో ఒంటరైంది. అన్ని దేశాలూ కలసి దాని మెడలు వంచుతాయా లేదా రాజకీయాలకు తెర లేపుతాయా అన్నదే ప్రపంచం ముందున్న సమస్య.అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ ఇటీవల గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లి 56 వేల మంది జనాభా కలిగి వ్యూహాత్మకంగా కీలకమైన ఈ ఆర్కిటిక్ దీవిని ఎలాగైనా తమ అధీనంలోకి తెచ్చుకోవాలన్న ట్రంప్ పన్నాగాన్ని గురించి గట్టిగా మరోసారి నొక్కిచెప్పడం అమెరికా కండకావరాన్ని తెలియచేస్తోంది. అందుకే ఆయన పర్యటనకు గ్రీన్‌లాండ్ స్థానిక నేతలు, డెన్మార్క్ ప్రభుత్వం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. గ్రీన్‌లాండ్‌పై డెన్మార్క్ ప్రభుత్వానికే సార్వభౌమాధికారం వుంది. గత కొద్ది వారాలుగా ఉద్రిక్తంగా వున్న అమెరికా–గ్రీన్‌లాండ్ సంబంధాలు దీంతో మరింతగా దిగజారాయి. పిటూఫిక్ స్పేస్ బేస్ (గతంలో తులే ఎయిర్ బేస్)ను వాన్స్ తనిఖీ చేస్తుండగా, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం కోసం అమెరికా ఎంతకైనా తెగిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఆ దీవిని స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నించడం ఇదే మొదటిసారి కాదు. 1867లో, రష్యా నుండి అలాస్కాను కొనుగోలు చేసిన తర్వాత అమెరికా, గ్రీన్‌లాండ్‌ను కొనేందుకు డెన్మార్క్‌తో చర్చలు జరిపింది. కానీ అవి ఫలించలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో, నాజీ జర్మనీ డెన్మార్క్‌ను ఆక్రమించిన తర్వాత, గ్రీన్‌లాండ్‌లో మిలిటరీ, రేడియో స్టేషన్లను అమెరికా నెలకొల్పింది. 1946లో, గ్రీన్‌లాండ్ కోసం వంద మిలియన్ల డాలర్లు ఇస్తామంటూ అమెరికా ముందుకొచ్చింది. కానీ దాన్ని డెన్మార్క్ తిరస్కరించింది. ఇటీవలే, ట్రంప్ మొదటి హయాంలో కూడా ఇదే రకమైన ఆఫర్ చేశారు. దాన్ని కూడా డెన్మార్క్, గ్రీన్‌లాండ్‌లు మళ్లీ తిరస్కరించాయి. అట్లాంటిక్ సముద్రానికి రెండు వైపులా దేశాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ దానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు రెండో పదవీకాలంలో ట్రంప్ తన ఆలోచనను మళ్లీ దూకుడుగా ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నారు.అయితే 19వ శతాబ్దంలో లేదా 20వ శతాబ్దం మధ్యలో వున్న గ్రీన్‌లాండ్‌కు ఈనాటి గ్రీన్‌లాండ్‌కు చాలా తేడా వుంది. ఒకప్పుడు డానిష్ కాలనీగా వుండే గ్రీన్‌లాండ్ 1953లో డెన్మార్క్ రాజ్యంలోకి లాంఛనంగా చేరింది. 1979 రెఫరెండం తర్వాత, గ్రీన్‌లాండ్‌కు స్వయంప్రతిపత్తి వచ్చింది. కానీ విదేశాంగ వ్యవహారాలు, రక్షణ విభాగాలు మాత్రం డెన్మార్క్ ప్రభుత్వ అధీనంలో వుంటాయి. అప్పటి నుండి, గ్రీన్‌లాండ్‌లో జాతీయవాద భావజాలం బాగా పెరిగింది. 80 శాతం మందికి పైగా గ్రీన్‌లాండ్ జాతీయులు పూర్తి స్వాతంత్ర్యం కావాలని కోరుకుంటున్నారు.

# యువతకు ఆదర్శం... రాజీవ్ గాంధీ.!

## - కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్, నాగమణి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):నేటి యువతరానికి రాజీవ్ గాంధీ ఆదర్శమని కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్, నాగమణి అన్నారు. భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక పొన్నల ఫ్లై ఓవర్ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దిపేట డిసిసి లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ బైరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ అనేక సేవలు చేసారని, భారతదేశానికి టెక్నాలజీని పరిచయం చేసి దేశ ప్రగతిని రాకెట్ వేగానికి చేర్చిన యువ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, వెంకటేశ్వర దేవస్థానం డైరెక్టర్ బైరీ నాగమణి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నేటి యువతకు ఆదర్శ ప్రాయుడని, రాజకీయ సేవా భావం కలిగిన దార్శనికుడని, అతని దూర దృష్టి వల్లనే మన దేశం, ప్రపంచ దేశాలతో పోటీపడే స్థాయికి ఎదిగింది న్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి పెద్ద ఎత్తున ప్రవేశించి దేశ భవిష్యత్తును శాసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్సనగండ్ల ఉప సర్పంచ్ రమేష్, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ నాయకుడు రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన

## - అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక)అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.

సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.

# కాళేశ్వరం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్ర..

## - మేధావులు విద్యావంతులు రైతన్నలు యువత యావత్తు ప్రజానీకం నివేదికను చదివి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం తిప్పి కొట్టాలని నా విజ్ఞప్తి

## - బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట మే 21 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రైతాంగానికి వంప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్ట్.కాంగ్రెస్, బిజెపిల కుట్ర లను చేదిస్తూ అనుభవజ్ఞులైన నిపుణులచే రూపొందించిన సమగ్ర నివేదికను నేడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ముందు,రైతాంగం ముందు ఉంచుతుంది..మేధావులు, విద్యావంతులు, బుద్ధి జీవులు, ప్రజలు రైతన్నలు,యువత ఈ నివేదికను చదివి వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం..కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ డామేజ్ జరిగితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారం, దుర్నీతి రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు..ఇటీవల జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వచ్చిన ఆదరణను చూసి,సభ కోసం లక్షలాదిగా తరలివచ్చిన యువత, రైతాంగాన్ని చూసి ఓర్వలేక వారిని కేసీఆర్ నుండి దూరం చేసే కుట్రలో భాగంగా ఈ దుష్ప్రచారానికి తెర లేపారు..కాళేశ్వరం విచారణలో పిసిఘోష్ కమిషన్ గడువు ముగిసిందని ప్రకటించిన, కుట్రపూరితంగా తిరిగి రెండు నెలలు పెంచి వెంటనే గడియాల్లో నిర్ణయం తీసుకుని కేసీఆర్ కి,హరీష్ రావు కి నోటీసులు పంపించడం ఈ కుట్రలో భాగమే అని తెలంగాణ ప్రజలు తెలంగాణ రైతాంగం మేధావులు ఆలోచించాలని తెలియజేస్తున్నాం. పెద్ది సుదర్శన్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే

# మఠంపల్లి మండలం ఊహించనంత అభివృద్ధి చేశాను

## - మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుడి అభివృద్ధి కి 2 కోట్ల రూపాయలు మంజూరు- ఎత్తి పోతల పథకం నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలి- బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





మఠంపల్లి, మే 21(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంను ఎవరు ఊహించనంతగా అభివృద్ధి చేసానని రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం సబ్ స్టేషన్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ కి నేనే శంఖుస్థాపన చేసి నేనే ప్రారంభించటం ఇంత త్వరగా పూర్తి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన విద్యుత్ సేవలు అందించటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి అభివృద్ధి కి, భక్తులకి మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకి 2 కోట్లు నిధులు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు.

మట్టంపల్లి మండలంలో 50 కోట్లతో మట్టపల్లి బ్రిడ్జి, 80 కోట్లతో హుజూర్ నగర్ నుండి మట్టపల్లి వరకు డబుల్ రోడ్, 3 కోట్లతో బక్కమంతులగూడెం నుండి అలిపురం వరకు రోడ్ , 10 కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు వరకు రోడ్, 4 కోట్లతో చౌటపల్లి నుండి అలిపురం రోడ్, 28 కోట్లతో అలింగాపురం నుండి అమరవరం వరకు రోడ్లు నిర్మించానని ఇలా ప్రజలకి మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటు కి నిరంతరం కృషి చేస్తున్నాని తెలిపారు. ఎత్తిపోతల పథకం నిర్వహణలో రైతులు భాధ్యతగా భాగస్వాములు కావాలని తెలిపారు. ఎత్తి పోతల పథకం వద్ద ట్రాన్స్ ఫార్మర్ లు,కాపర్ వైర్లు దొంగలించటం జరుగుతుందని లబ్దిదారులు భాధ్యతగా తీసుకొవాలని సూచించారు. ఎత్తి పోతల పథకాలకి ఎమైనా మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియపర్చి చేపించాలని సూచించారు. చెన్నాయిపాలెం సబ్ స్టేషన్ ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అలాగే మట్టపల్లి సబ్ స్టేషన్ ని వేరే ప్రదేశం కి మార్చుటకి నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో శ్రీనివాసులు, ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టియూడబ్ల్యూజే హెచ్143 జిల్లా ఉపాధ్యక్షుడిగా సంజీవ్,ఆర్గనైజేషన్ సెకరెట్రీగా తోకల పవన్..



మల్లాపూర్ మే 21 (తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా టియూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా ఉపాధ్యక్షుడుగా కనుక సంజీవ్,జిల్లా ఆర్గనైజ్ సెకరెట్రీ గా తోకల పవన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్,ప్రింట్ మీడియా అధ్యక్షుడు శికారి రామకృష్ణ ఎలాక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు దొమ్మాటి అంజుగౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు,కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ పాల్గోన్నారు...

# మల్లూరు సతీమణి ను పరామర్శించిన సీఐటీయూ, సీపీఐ నేతలు!



వేంసూరు, మే 21, (తెలంగాణ పత్రిక)సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,టి.డబ్ల్యు.జె.ఎఫ్. జిల్లా కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఈ నెల 11 న ప్రమాదవశాత్తూ కిందపడగా ఆమె ఎడమ కాలు మెలి తిరిగి ఫ్యాక్చర్ అయిన విషయం విదితమే. ఖమ్మం నగరంలోని శివ ఆర్థోపెడిక్ ఆసుపత్రిలో 19 న వైద్యులు నంబూరు సునీల్ కుమార్ సర్జరీ సక్సెస్ చేశారు. అట్టి విషయం తెలుసుకున్న సిఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణు వర్ధన్, సిపిఐ జిల్లా నేతలు తాటి వెంకటేశ్వరరావు,తాటి నిర్మల లు బుదవారం పరామర్శించారు. మల్లూరు కు మనో ధైర్యాన్ని కల్పించారు.

# తాగునీటి సమస్యపై వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులు



కొందుర్గు, మే 21 (తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలానికి చెందిన చెక్కలోనిగూడ గ్రామంలో గత రెండు రోజులుగా తాగునీటి సమస్య ఎదురైంది. గ్రామంలో ఉన్న బోరు మోటార్ రిపేర్ కావడంతో గ్రామస్థులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి, కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్ కుమార్ వెంటనే గ్రామ పంచాయతీ సెక్రటరీ సురేఖ మేడం మరియు ఎండి. ఫార్మక్ గారిని ఫోన్ ద్వారా సంప్రదించి సమస్యను వివరించారు.వెంటనే స్పందించిన గ్రామ సిబ్బంది,

గ్రామానికి కొత్త స్టార్టర్ సెట్ ఏర్పాటు చేయించి బోరు మోటార్‌ను మరమ్మతు చేయించారు. తక్కువ సమయంలో స్పందించి నీటి సమస్యకు పరిష్కారం చూపిన పంచాయతీ అధికారుల తక్షణ చర్యను విజయ్ కుమార్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజలకు ఎప్పటికప్పుడు సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం. చిన్న సమస్యను పెద్ద సమస్యగా మారే ముందు పరిష్కరించడం మా విధి. అధికారులు చొరవగా స్పందించడం అభినందనీయం. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలి," అని అన్నారు. గ్రామస్థులు కూడా అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నాణ్యతప్రమాణాలు పాటిస్తూ త్వరగతిన పాలెం వాగు ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఏటూరునాగారం(ములుగు)మే21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వెంకటాపూర్ మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్మాణం పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. ఈ కార్యక్రమంలోఇరిగేషన్ ఏఈ ఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, ఆయా సంబంధిత అధికారులు ఉన్నారు.



## టిజి ఆర్‌జెసి ఫలితాల్లో జయ స్కూల్ ప్రభంజనం



కోదాడ : మే 21 ( తెలంగాణ పత్రిక ) రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలోని 301 కేంద్రాలలో నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం టిజి ఆర్ జె సి పరీక్ష ఫలితాల్లో కోదాడ జయ స్కూల్ కు చెందిన షేక్ ఇఫ్రా తస్నీమ రాష్ట్ర స్థాయిలో 150 మార్కులకు 138 మార్కులు సాధించిన జయ స్కూల్ 4వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని షేక్ ఇఫ్రా తస్నీమ వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా విద్యా అధికారి ఎంఈఓ సలీం షరీఫ్, జయ స్కూల్ ఉపాధ్యాయ బృందం పాఠశాల కరస్పాండెంట్ జయ స్కూల్ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ లు ప్రధాన ఉపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.

## జిల్లాలో ఆరుగురు తాసిల్దారులు బదిలీలు

సంగారెడ్డి మే 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి జిల్లాలో ఆరుగురు తాసిల్దార్లను బదిలీ చేస్తూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. సిహెచ్ రవీందర్ రెడ్డిని, కోయిర్ కు, సంగారెడ్డి, దేవదాస్ జిన్నారం, వెంకటేష్ అమీన్పూర్, సంధ్య చౌటుపల్లి, తాసిల్దారులుగా సదానందం కలెక్టరేట్'సి "సెక్షన్ సూపరిండెంట్ గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## హనుమాన్ జయంతిని పురస్కరించుకొని



మందమర్రి టౌన్ మే 21 (తెలంగాణ పత్రిక ) ఆలయరజతోత్సవం సందర్భంగా మందమర్రిపంచముఖ హనుమాన్ ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిదండి రామానుజ జీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 మంది పూజారుల మంత్రోచ్ఛారణ 108 కళాశాలతో వాయు పుత్రునికి అభిషేకం నిర్వహించారు. భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ 108 కళాశాలలోని పంచామృతాలు, పండ్ల రసాలు, వివిధ జలాలు పంచామృతాలతో స్వామి వారికి జరిపించిన అభిషేకం చూసి భక్త జనులు పులకరించిపోయారు. ఈ సందర్భంగా ఐదు రోజులుగా జరుగుతున్న రామాయణ హోమం ఈరోజుతో ముగిసింది. అంతకుముందు ఆలయం పై భాగంలో సుదర్శన చక్రాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రతి రోజు వ్యాయామం తప్పనిసరి! కలెక్టర్, సిపి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక): ఆరోగ్యానికి మంచిన సంపాదన లేదు... ప్రతి రోజు వ్యాయామం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. బుధవారం సిద్దిపేట రంగనాయక సాగర్ రిజర్వాయర్ వద్ద సిద్దిపేట రన్నర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 27న జరిగే హాఫ్ మారథాన్ సంబంధించిన వాల్ పోస్టర్ జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఉత్సాహవంతులైన యువతి, యువకులు పాల్గొనాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వ్యాయామం రన్నింగ్ , చేయాలన్నారు. ఇప్పటికే హాఫ్ మారతాన్ డిజిటల్ లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు ఆసక్తి గల అభ్యర్థులు ప్రతినిత్యం వివిధ రకాల వ్యాయామాలు చేస్తున్న వారు ఈ రన్ లో పాల్గొనాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్నటువంటి క్రీడాకారుల్లో మారతాన్ పరుగు తెలియజేయుటకు, ప్రోత్సాహపరిచేందుకే హాఫ్ మారథాన్ రన్ ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇది గ్రామీణ క్రీడాకారులకు గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజు సభ్యులు హరికృష్ణ, నారాయణరెడ్డి, రాజిరెడ్డి, రమేష్, లింగారెడ్డి, శ్రవణ్ రెడ్డి, జీవన్ రెడ్డి, కృష్ణారెడ్డి శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రాజీవ్ గాంధీ వర్ధంతి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 21: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండలశాఖసమక్షంలో పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించినారు, ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, మీడియాతో మాట్లాడుతూ దేశానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన ఆ నేత మాజీ ప్రధాని అని ఆయన ఆశయాలను కొనసాగించాలని మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ బత్తిని సహదేవు కాసుల వెంకన్న చెరుకు శివయ్య గౌడ్ ఈతాప రాములు రేఖల ప్రభాకర్ ఉల్లిపా మల్లేశం సయ్యద్ బత్తిని సత్యనారాయణ బత్తిని వరుణ్ ఆరోగ్యం సత్తిరెడ్డి రమేష్ ఎల్ఐసి లక్ష్మయ్య గణేష్ దేశపాక రమేష్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ కి ఇందిరా గాంధీ ఎత్తిపోతల పథకంగా నామ కరణం

# కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల ప్రజా ధనం దుర్వినియోగం


### - గత పాలకుల తీరుతో పదేళ్లు కృష్ణ నది జలాల పంపకాలలో తెలంగాణ కి అన్యాయం జరిగింది- మూడు లిఫ్ట్ ఇరిగేషన్ ల ద్వారా 71000 ఎకరాలకి సాగు నీరు- ఇరిగేషన్ స్కీం లలో భూ సేకరణచెసిన వెంటనే నష్ట పరిహారం-చింతలపాలెం మండలం లో మూడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి భూ సేకరణ జులై నాటికి పూర్తి చేయాలి-మంత్రినలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





సూర్యాపేట జిల్లా బ్యూరో మే 21 (తెలంగాణ పత్రిక): కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం చింతలపాలెం మండలం అంజలి సిమెంట్ ఆడిటోరియం లో రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం,ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ల పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణా నది జలాల పంపకం లో బ్రిజేష్ ట్రిబ్యునల్ పై గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో దక్షిణ తెలంగాణా ఎడారి లాగా మారిందని తెలిపారు. తెలుగురాష్ట్రాలకి 811 టి యమ్ సి లు కేటాయించగా 512 టి యమ్ సి(66%) లు ఆంధ్రకి 299 టి యమ్ సి లు (34%) తెలంగాణ కి అని జరిగిన లిఖిత పూర్వక ఒప్పందంపై గత పాలకులు ఒప్పుకొని తెలంగాణకి తీవ్ర అన్యాయం చేసారని మన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రిగా నేను నిపుణులు, న్యాయ కోవిద్దుల సలహాలు తీసుకొని కృష్ణ జలాల పంపకం లో 70 % తెలంగాణకి తీసుకొచ్చేలా కేసు రిఓపెన్ చేపించి ట్రేబ్యునల్ కి ఇరిగేషన్ మంత్రిగా స్వయంగా హాజరై వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. పాలమూరు -రంగారెడ్డి కి కృష్ణ జలాలలో నీరు కేటాయించకపోయినా గత ప్రభుత్వం నిషబ్దంగా ఉందని మేము వచ్చాక నీటి కేటాయింపు కోసం పోరాడుతున్నామని తెలిపారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 38,000 కోట్లతో తుమ్మడి హట్టి వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టగా దానిని రద్దు చేసి మెడిగడ్డ పదేళ్లు కాళేశ్వరం పేరుతో కాలయాపన చేస్తూ లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని అవే నిదులతో కృష్ణ నది పై భీమా, నెత్తంపాడు, కోయిల సాగర్, కల్వకుర్తి, డిండి, ఎస్ ఎల్ బి సి టన్నెల్ అలాగే గోదావరి పై దేవదుల, సీతారామ ప్రాజెక్టు లు పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు. నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పై మాట్లాడుతూ 2008 లో పనులు మొదలు పెట్టి 2012 లో పూర్తి చేసి రైతులకి సాగునీరు అందజేసామని 2018 నుండి మరమ్మత్తులు చేపించకుండా పక్కన పెట్టడంతో రైతులు ఇబ్బంది పడ్డారని మరల మన ప్రభుత్వం హయాంలో 37.70 కోట్ల రూపాయలతో నక్కగూడెం, చింత్రియాల, కిష్టపురం, తమ్మారం 3200 ఎకరాలు సాగులోకి వస్తుందని 2025 ఆగస్టు నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. భూమికింద వేసిన పైపులు కి కుడా రైతులకి నష్ట పరిహారం ఇచ్చామని తెలిపారు.ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకి ఇందిరాగాంధీ ఎత్తిపోతల పథకం గా నామకారణం చేయటం జరిగిందని ఈ స్కీం ద్వారా 1450 కోట్ల రూపాయలతో మఠంపల్లి మండలంలో 20500 ఎకరాలు,మేళ్లచెర్వు మండలంలో 15800 ఎకరాలు, చింతలపాలెం మండలంలో 16700 ఎకరాలు మొత్తం 53000 ఎకరాలు సాగు లోకి తీసుకొని రావటం జరుగుతుందని 2026 ఆగస్టు నాటికో పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నాగార్జున సాగర్ లో నీరు లేకపోయినా కృష్ణ నది నుండి నీరు ముక్త్యాల కాల్వలో నీరు ఎత్తిపోసి రైతులకి సాగు నీరు అందించటం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను 394 కోట్ల రూపాయలతో మేళ్లచెర్వు, కోదాడ, హుజూర్ నగర్, చింతలపాలెం, చిలుకూరు మండలాల పరిధిలోని 12 గ్రామాలకి చెందిన 14100 ఎకరాలు సాగులోకి తేవటం జరుగుతుందని 2026 మే నాటికి పూర్తి చేసి అందుబాటులో కి తేవాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. ఈ మూడు స్కీం ల్ ద్వారా 71000 ఎకరాలు సాగులోకి రావటం జరుగుతుందని అన్నారు. రాష్టంలో ఎక్కడైనా ఇరిగేషన్ పథకాలకి సంబంధించి భూ సేకరణ చేస్తే రైతు కి న్యాయ బద్దంగా వెంటనే నష్ట పరిహారం అందజేయటం జరుగుతుందని తెలిపారు. ఈ మూడు లిఫ్ట్ ఇరిగేషన్ లకి సంబంధించి భూ సేకరణకి రైతులు సహకరించాలని, స్థానిక ప్రజా ప్రతి నిధులు కుడా ప్రజలకి తెలియజేయాలనీ సూచించారు. పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు పూర్తి చేయాలనీ కలెక్టర్ ని, ఆర్డీవో లకి తెలిపారు. ఎక్కడైనా లిఫ్ట్ ఇరిగేషన్ లకి మరమ్మత్తులు ఉంటే అధికారులకి తెలియజేయాలనీ సూచించారు తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకి సంబంధించిన రైతుల నుండి భూ సేకరణ పనులు పూర్తి చేసి , నష్టపరిహారం అందజేసి ఇరిగేషన్ అధికారులకు అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,ఇరిగేషన్ సి ఈ రమేష్ బాబు, ఎస్ ఈ శివ ధర్మ తేజ, డి ఈ లు చారి, హరి కిషోర్, తహసీల్దార్ సురేందర్ రెడ్డి, ఎంపిడిఓ భూపాల్ రెడ్డి,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మరియు శుభ కార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



తెలంగాణ పత్రిక మే 21మునిపల్లి మండల పరిధిలోని వివిధ వివాహ వేడుకల్లో శుభ కార్యాలల్లో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మంగళవారం రోజు జరిగిన కంకల్ అభిషేక్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగమేశ్వర్ గౌడ్ కుమార్తె వివాహం ఖమ్మం పల్లిలో చాకలి నరసింహులు కుమార్తె వివాహం సదాశివపేటలో బుర్లె కన్వెన్షన్ లో మునిపల్లి రాములు టీచర్ కుమారుని వివాహంలో అంతారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రగొల్ల విట్టల్ మనుమరాళ్ళు మనుమడు పుట్టు వల్లే కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను చిన్నారులను ఆశీర్వదించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మునిపల్లి మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ మునిపల్లి మండల మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్ అంతారం మాజీ సర్పంచ్ ఎడ్ల శంకర్ ఖమ్మం పల్లి మాజీ సర్పంచ్ పైతర మొగులయ్య కంకల్ మాజీ సర్పంచ్ అమర్ బాబు ఏ ఎం సి మాజీ డైరెక్టర్ చిన్న వీరయ్య స్వామి ఖమ్మం పల్లి మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య తాటిపల్లి మాజీ ఉప సర్పంచ్ అంజన్న జీవన్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుడుం సుభాష్ టేకూరి నాగరాజ్ గడీల సంగమేశ్వర్ కలాల్ అంజయ్య గౌడ్ బుర్ర సురేష్ అంతారం విట్టల్ రెడ్డి మంగలి ఆనంద్ టేకూరి వీరన్న కలాల్ నవీన్ గౌడ్ చాకలి సుభాష్ అంతారం జహంగీర్ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవమును విజయవంతం చేయండి



పాలక వీడు బిమే 5 తెలంగాణ పత్రిక: ప్రజా చైతన్య వ్యవస్థాపకులు బాదే నరసయ్య ఆధ్వర్యంలో 2025 జూన్ 05 గురువారం రోజున హుజూర్నగర్ టౌన్ హాల్ నందు మధ్యాహ్నం రెండు గంటలకు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సదస్సును నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధికారి శ్రీ వంగర శ్రీనివాసులు మరియు సీఐ జి చరమందరాజు విచ్చేయుచున్నారు. ఈ రోజు పాలకవీడు మండలంలో పత్రిక ప్రకటనలో బాదే నరసయ్య మాట్లా డుతూ... ప్రకృతి మన ప్రాణం ప్రకృతి మన కల్పవల్లి ప్రకృతి మన కన్నతల్లి చెట్టు నీటిని ఇస్తుంది గాలి ఆక్సిజన్ ఇస్తుంది ఆహారాన్ని ఇస్తుంది ప్రాణకోటిని కాపాడుతుంది పర్యావరణాన్ని కాపాడుకోకపోతే రానున్న భవిష్యత్తులో మనిషికి ఒక ఆక్సిజన్ సిలిండర్ను పెట్టుకొని ఆక్సిజన్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది పర్యావరణంలో గణనీయమైన మార్పులు వస్తున్నాయి వాతావరణంలో మార్పులు వస్తున్నాయి భూ మండలం వేడెక్కుతుంది అతివృష్టి అనావృష్టి అకాల వర్షాలు వరుస తుపానులు కరువు కాటకాలు సర్వసాధారణమైపోతున్నవి అడవులు అంతరించి వృక్షజాతులు నశించి జీవవైవిధ్యం ఎగ్జామ్స్ అవుతున్నది నదీ జలాలు ఎండిపోవుచున్నవి భూగర్భ జలాలు అడుగంటు ఉన్నాయి మానవాళికి మనుగడగా రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరకు తూట్లు పడుతున్నాయి ఈ రకంగా పర్యావరణం దెబ్బతిని అనేక రూపాల్లో నష్టం కలుగుతున్నది చెట్టు టన్నుల కొద్ది నీటిని ఇస్తుంది గాలినిస్తుంది ప్రాణకోటికి రక్షణగా నిలుస్తున్నది అందుకే పర్యావరణాన్ని ప్రాణంగా ప్రేమించాలని కోరుతూన్నాం ఈ కార్యక్రమానికి తమ వంతుగా సహకరించి విజయవంతం చేయాలని బాదే నరసయ్య కోరడం జరిగింది.

# గొప్ప ధార్మనికుడు...రాజీవ్ గాంధీ!

### - దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాడు - చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):దేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐటీ టెక్నాలజీ అందించిన గొప్ప మహనీయుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ అని చిన్నకోడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ అన్నారు. రాజీవ్ గాంధీ 38 వ వర్ధంతి సందర్భంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మండల నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి స్వాతంత్రం అందించి, దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబంలో పుట్టి అతి చిన్న వయసులోనే ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి... దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి శాస్త్ర సాంకేతిక, ఐటీ రంగాలను దేశానికి పరిచయం చేశాడని కొనియాడారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరిని, యువతను బాగస్వామ్యులు చేయాలనే ఉద్దేశంతో వయోజన ఓటు హక్కును 21 ఏండ్లు నుండి 18 ఏండ్ల కు కుదించడం రాజీవ్ గాంధీ కృషి ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు సంద బోయిన పరశురాములు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాలరాజేష్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, జిల్లా వికలాంగుల విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సలీం, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,సీనియర్ నాయకులు కొమ్ము ఎల్లయ్య, నముండ్ల వినోద్, జయంత్ మంద శ్రీకాంత్, గొట్టిపర్తి చందు, జంగాపల్లి నరేష్, పేరాబోయిన కనకరాజ్, మాసం శేషు, నక్కరాజు, కర్రె మధు, భాస్కర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్ గాంధీకి నివాళు లర్పించిన మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 21): దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. దేశంలో కంప్యూటరైజేషన్, టెలీ కమ్యూనికేషన్స్ విప్లవానికి ఆధ్యులని, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని.. ఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకున్నారు.

## వెన్నె వారి పుట్టినరోజు వేడుకలు పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి,కరాటే వేణు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 21): వెన్నె శ్రీకాంత్ మౌనిక దంపతుల పుత్రుడు చిరంజీవి రుద్రాంశ్ మొదటి జన్మదిన వేడుకలు స్థానిక మరిపెడ బంగ్లా ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై చిరంజీవి రుద్రాంశ్ ఆశీర్వదించారు. ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గౌరిశెట్టి పవన్ కుమార్ హరిణి దంపతులు స్వయంగా సతీ సమేతంగా పిల్లలతో కలిసి వచ్చి చిరంజీవి రుద్రంశ్ ఆశీర్వదించి శ్రీకాంత్ మౌనిక దంపతులకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ గౌరీశెట్టి పవన్ కుమార్, హరిణి లింగంపల్లి శ్రీనివాస్ రేణిగుంట సుధాకర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ బాబు శ్రావణ్ సర్వన్ నాగ బండి ప్రకాష్ అచ్యుత్ మరికొందరు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కరీంనగర్ టౌన్,మే21(తెలంగాణ పత్రిక)కాకతీయ కెనాల్ ఈదుల గట్టెపల్లి శివారులో గుర్తు తెలియని శవం లభ్యమైన ఘటన బుధవారం మానకొండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి (35) కెనాల్ పడి మృతి చెందినట్లు ఈదుల గట్టేపెల్లి కారోబార్ ఎల్లయ్య పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇట్టి వ్యక్తి బీహార్ లేదా ఇతర ప్రాంతానికి చెందిన లేబర్ గా, ఇట్టి వ్యక్తి 3-4 రోజుల క్రితం చనిపోయినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం



ఇల్లంతకుంట మే 21 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు 5 రోజులు పాటు కొనసాగుతాయని ఉపాధ్యాయులు పాల్గొని తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు సందీప్ , హరీందర్ రెడ్డి , బ్రహ్మాచారి , రమేశ్ ,రమేశ్ , శ్రీనివాస్ రాజు అరవింద్ పాల్గొన్నారు

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో జన్మ దిన వేడుకలు



నార్సింగి మే 21 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుదీప్ గౌడ్ జన్మదినాన్ని మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో జరుపుకున్నారు. తన జన్మ దినం సందర్భంగా హరీష్ రావు ను ఆయన గృహం లో కలుసుకుని హరీష్ రావు సమక్షంలో కేకు ను కోసి దీవెనలను పొందాడు. ఈ సందర్భంగా సుదీప్ గౌడ్ ను దీవిస్తూ భవిష్యత్తు లో మంచి నాయకునిగా ఎదగాలని హరీష్ రావు అన్నారు. ఆ దేవుడు అతనికి నిండు నూరేళ్ళ ఆయుష్షు ను ఇవ్వాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. భగవంతుడి దయ వల్ల అన్ని రంగాలలో రాణించాలని,ఎంతో ఎత్తుకు ఎదగాలని,మంచి భవిష్యత్తును ప్రసాదించాలని మాజీ మంత్రి దీవించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సబితా రవీందర్, చిందం రవీందర్,బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఓం ప్రకాష్ యాదవ్ లు పాల్గొన్నారు.

## రాయితీ పై విత్తనాలు



దుబ్బాక ప్రతినిధి, మే21(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గం తోగుట మండల పరిధిలోని రైతులకు అగ్రోస్ రైతు సేవా కేంద్రం(4)లో రాయితీ పై జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి మోహన్ బుదవారం తెలిపారు.రైతులు ఆధార్ కార్డు, పట్టాపాస్ బుక్ తో అగ్రోస్ సేవా కేంద్రంను సందర్శించి 40 కేజిల బస్తా ధర రాయితీ పోను రూ. 2510 చెల్లించి రైతులు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ అవకాశం మండల రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంటపెట్టి ఐదు రోజులు గడిచిన కదలని వరి ధాన్యం.. రైతు చిలుక స్వామి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రం లో అయిదు రోజుల క్రితం చిలుక స్వామి అనే రైతు యొక్క వరి ధాన్యాన్ని కాంట పెట్టీ అక్కడే వుంచడంతో అప్పటి నుండి వర్షానికి పైన కవర్లు కప్పుతూ పడిగాపులు కాస్తున్నడు కురిసిన అకాల వర్షానికి చివరికి ధాన్యం బస్తాల కింది నుండి వరద నీరు వెళ్లడంతో రేపు మొలకలు వస్తాయని తూకం వేసిన తర్వాత కూడా అయిదు రోజులుగా రాత్రి పగలు వాన ఎండను లెక్క చేయకుండా వున్నానని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు బుధవారం రోజున కొత్తపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వర్షానికి కొనుగోలు కేంద్రంలలో వరి ధాన్యం తడసి ముద్ద కావడంతో రైతులు ఆరుగాలం పండించిన పంట ఆగమై పోతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని రైతుల గోడును పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకుని కాంట అయిన వారి ధాన్యాన్ని తరలించాలని అలాగే వడ్ల కొనుగోలు త్వరగా పూర్తీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుకుంటున్నారు



# దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం

### మంత్రి నలమంద ఉత్తంకుమార్ రెడ్డి





సూర్యాపేట బ్యూరో, మే 21,(తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో మెయిన్ రోడ్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పౌరసరఫరాల మరియు భారీ నీటిపారుదల మంత్రి నలమంద ఉత్తంకుమార్ రెడ్డి నివాళులర్పించారు .మాట్లాడుతూ ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్క పేదవాడికి అభివృద్ధి పథకాలు అందుతున్నాయని స్పష్టం చేశారు. దేశంలో నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు ఎరగని నాగన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మా మాజీ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ నాయకుడు కుక్కడపు మహేష్ అజీజ్ పాషా, బానోతు సైదులు సుబ్బరాజు, బానోతు రవి, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జల్లాపల్లి ఫారంలో ఈదురు గాలులకు నేలరాలిన మహా వృక్షాలు. ట్రాఫిక్ జామ్ ,ట్రాఫిక్ అంతరాయం ,పట్టించుకునే నాధులు కరువు.



పోతంగల్ తెలంగాణ పత్రిక మే 21. పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం, జల్లాపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో భారీగా కురిసిన వర్షానికి ,ఈదురుగాలులకు రోడ్డుకు ఇరువైపులా ఉండే చెట్లు నేల రాలి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయినాయి. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్డు పరిధిలో మంగళవారం ఈదురు గాలుల వలన పోతంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి బీర్కుర్ ఆర్ అండ్ బి రోడ్డు మధ్యలో ఉన్న, జల్లాపల్లి ఫారం రోడ్డుకు ఇరువైపులా పెద్ద,పెద్ద చెట్లు పడిపోయినవి. ఆర్ అండ్ బి అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు , అటు పక్కన చూసిన దాఖలాలు లేవు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు మొత్తం జామైపోయింది. వాహనదారులకు పోవటానికి, రావడానికి ఇబ్బందికరంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా మండలాధికారులు , పంచాయతీరాజ్ అధికారులు , ఆర్ అండ్ బి అధికారులు స్పందించి చెట్లను తొలగించాలన్నారు. రోడ్డు పై వాహన దారులు నడిచే విధంగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి..!

### - స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి- కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి పొన్నం




హుస్నాబాద్ ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక ): పార్టీ సంస్థాగత అభివృద్ధి , స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూర కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , రూ. 500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ, సన్న వడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు , కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ , గిరిజనలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు కొనసాగిస్తుందని వీటిని గ్రామగ్రామాన ప్రజల్లో వివరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే హుస్నాబాద్ ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి!

### - కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ యస్ పార్టీ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి.!!

### - బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి



హుస్నాబాద్ ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అడ్డగోలుగా ప్రజలకు హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతుందని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు దాదాపు అన్ని పూర్తి చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేస్తామని మోసం చేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చి 17నెలలు గడుస్తున్న హామీలను అమలు చేయలేదని ప్రభుత్వంపై విమర్శలు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి జరిగిందని ఇష్టారీతిలో మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్ళించే%శీ%దుకు కేసీఆర్ పై అవినీతి ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకాక బి ఆర్ యస్ పార్టీ పై కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలు అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని అన్నారు.

# రూరల్ ఏడిఏ ప్రదీప్ సస్పెన్షన్

### - ఉత్తర్వులు జారీ చేసిన వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరి- వ్యవసాయ శాఖ ఏవో కుటుంబాన్ని వేదించిన ఫలితం.....కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపిన ఏవో కుటుంబ సభ్యులు....మద్దతు తెలిపిన టీజీవో,మండల వ్యవసాయాధికారులు....




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21: నిజామాబాద్ రూరల్ మండల వ్యవసాయ శాఖ ఏడిఏ ప్రదీప్ ను సస్పెన్షన్ చేస్తూ వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరి రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. రూరల్ ఏడిఏగా పని చేస్తున్న ప్రదీప్ తమను వేదిస్తున్నాడని ఈ నెల 14న కలెక్టరేట్ లో సంఘం ప్రవీణ్ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ లో నిరసన వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల వ్యవసాయాధికారిగా పని చేస్తున్న సంఘం ప్రవీణ్ గతేడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధి నిర్వహణలో గుండెపోటుతో చనిపోయాడు. ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం తరపున రావాల్సిన బెనిఫిట్స్ అందజేయడంలో రూరల్ ఏడిఏ ప్రదీప్ నిర్లక్ష్యం చేశాడు. దానితో అతని కుటుంబానికి ఏడాది కాలంలో రావాల్సిన ప్రయోజనాల్లో ఒక్క రూపాయి కూడా రాలేదు. కనీసం కారుణ్య నియామకంతో పాటు ప్రయోజనాల ఫైల్ ముందుకు కదులాలంటే తనను సాటిస్ ఫై చేయాలని ఏడీఏ ప్రదీప్ కుటుంబ సభ్యులను వేదించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా ఆయన అదనపు కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి ఏడి ప్రదీప్ పై చర్యలకు సిఫారసు చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ నుంచి ఎలాంటి ఉత్తర్వులు రాకపోగా ప్రవీణ్ కుటుంబ సభ్యులు,టీజీవో బాధ్యులు,మండల వ్యవసాయాధికారులపైనే ఏడి స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో న్యూసెన్స్ చేస్తున్నారని వారిపై ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ప్రవీణ్ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగారు. వారికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మండల వ్యవసాయాధికారుల సంఘం మద్దతు తెలిపింది. ఏడీఏను సస్పెన్షన్ చేయాలని లేకపోతే తాము సామూహిక సెలవులో వెళ్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈ విషయంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కు నేరుగా మాట్లాడడంతో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సింగిరెడ్డి,అకౌంట్స్ ఆఫీసర్ శివాజిపటేల్లతో విచారణ జరిపించారు. వారు వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలో,రూరల్ ఏడిఏ కార్యాలయంలో విచారణ జరిపి నివేదికను కమిషనర్ కు అందజేశారు. విచారణ నివేదిక ఆధారంగా వ్యవసాయ శాఖ రూరల్ ఏడిఏ ప్రదీప్ ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21(తెలంగాణ పత్రిక) ఈ నెల 25 న జరగబోయే గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం భువనగిరి పట్టణంలోని పరీక్ష జరగబోయే వెన్నెల కాలేజీలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తూ ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్వహణ పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా , పక్కాగా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిపించాలన్నారు. కలెక్టర్ వెంట భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, కలెక్టరేట్ ఏ. ఓ. జగన్మోహన్ ప్రసాద్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## డబ్బుల కోసం వేధిస్తున్నాడని కొడుకును హతమార్చిన తండ్రి

### కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి




కామారెడ్డి, మే 21 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) డబ్బుల కోసం నిత్యం వేధిస్తుండడంతో ఉద్దేశ్యపూర్వకంగానే కొడుకును తలపై కొట్టి తండ్రి హత్య చేశాడని కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. బుధవారం సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎస్పీ వివరాలు వెల్లడించాడు. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన వడ్ల నిఖిల్ రెండు నెలల క్రితమే దుబాయ్ నుంచి వచ్చాడు. అయితే వచ్చినప్పటి నుంచి చెడు వ్యసనాలకు బానిసైన నిఖిల్ ప్రతిరోజూ డబ్బుల కోసం తండ్రిని వేధించేవాడు. వేధింపులు భరించలేక ఈనెల 19న నిఖిల్?ను తండ్రి బాలరాజు రాడ్డుతో నిఖిల్ తలపై కొట్టి హత్య చేశాడు. కొడుకును హత్య చేసిన బాలరాజును అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ రామన్, దేవునిపల్లి ఎస్సై రాజు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



పాలక వీడు:–మే 5 తెలంగాణ పత్రికపాలక వీడుమండలకేంద్రములో బుధవారం నాడు మాజీప్రధాని,భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మండలకాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు,మాజీఎంపిపి భూక్యా గోపాల్ నాయక్, మాజీ జడ్పీటిసి మాలోట్ మోతిలాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి,నరసింహ రావు,ఎలంచెర్వు బాల్ రెడ్డి మీసాల ఉపేందర్,నీమా నాయక్,మొహమ్మద్ ఖాసిం,సందీప్ , సుబ్బు గౌడ్, బుడిగే సైదులు,శ్రీను,బుర్రి వెంకయ్య, రమేష్,జార్జి చంద్రయ్య, సురేష్,గురవయ్య,తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరై సంతాపం తెలిపిన మాలమహనాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 21): రఘునాథ పాలెం మండలం బూడిదేం పాడు గ్రామానికి చెందిన గుడిబండ్ల స్వామినాధం ఇటీవల మరణించారు. బుధవారం బూడిదేం పాడు గ్రామంలో ఆయన దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలమహనాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ హాజరై స్వామినాధం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి,పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తురక నాగేశ్వరరావు, కరాటే వేణు,జమ్మి వీరబాబు,కామా ప్రభాకర్,ముల్లగంటి కాంతారావు,ముల్లగంటి ఆనందరావు,తురక సంజీవమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



గార్ల మే 21 (తెలంగాణ పత్రిక):దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ లు అన్నారు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ కూడలిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బాపనపల్లి సుందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసయ్య రామ్ సింగ్ గుగులోతు శ్రీను హథిరం భయ్యా సురేష్ సుందర్ కుమార్ ఇమ్రాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు..



నేరేడుచర్ల: -మే 5 తెలంగాణ పత్రిక:భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దే శించి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అతి తక్కువ వయసులో భారత ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఐటీ సాంకేతిక రంగం ద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామీగా నిలబెట్టి భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచిన నాయకుడిగా యువ ప్రధాని రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచిపోయారన్నారు.. వారి ఆధ్వర్యంలో భారతదేశంలో ఏర్పాటైన ఐటీ సాంకేతిక పరిజ్ఞానమే ఈనాడు భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశ అభివృద్ధి పదంలోకి దూసుకుపోతుందనతానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి డైరెక్టర్ మచ్చ శ్రీనివాస్ మాజీ సర్పంచులు ఆకార వెంకటేశ్వర్లు చింతమల సైదులు మాజీ కౌన్సిలర్ నాగయ్య యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్ నాయకులు రాచకొండ అజయ్ పాండు నాయక్ తోట శ్రీనివాస్ లీలామనుష్ రెడ్డి గుంటూరు శ్రీను సతీష్ పిచ్చయ్య జానయ్య రవి సతీష్ పాల్గొన్నారు...

## ఈద్గా మైదానంలో బహిరంగ సభ




జహీరాబాద్ ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక)జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో ఈనెల 24న పార్లమెంట్ అమోదించిన వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా బహిరంగ సభనిర్వహిస్తున్నట్లు కన్వీనర్ ముఫ్తి అబ్దుల్ సుబూర్ ఖాష్మి తెలిపారు బుధవారంమాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంఐఎం కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులతో పాటు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు సభ్యులు పాల్గొంటారని చెప్పారు

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్ ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక) జహీరాబాద్ పట్టణంలోని భారత మాజీ ప్రధాని యువ భారత్ శిల్పి శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గారు భారతదేశానికి నూతన దిశను చూపిన మహానాయకుడు 21వ శతాబ్దం భారతానికి తగిన సాంకేతికత ఐటీ విప్లవం యువతలో నూతన ఆశలు నూరిపోసిన వ్యక్తి గ్రామీణ అభివృద్ధి విద్య, ఆరోగ్యం రంగాల్లో ఆయన దూరదృష్టితో అమలు చేసిన పథకాలు ఇవాళా కూడా దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి ప్రజాస్వామ్యాన్ని గౌరవించిన రాజీవ్ గాంధీ గారు గ్రామ పంచాయతీ వ్యవస్థను బలపరిచారు ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆయన కలలను సాకారం చేయడంలో ముందుండి నడుస్తోంది అని వ్యాఖ్యానించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు రాజీవ్ గాంధీ గారి జీవితం స్వప్నాలు దేశాభివృద్ధికి చేసిన సేవలపై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ శ్రీనివాస్ రెడ్డి రామలింగారెడ్డి మాక్సూద్ అహ్మద్ పట్టణ అధ్యక్షులు కందేం నర్సింలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ సామెల్ కేతకి సంగమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి మాజీ జడ్పీటీసీ భాస్కర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ అశోక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు హుగెల్లి రాములు శుక్లవర్ధన్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకేశ్ షెట్కార్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ ఉదయ్ శంకర్ పాటిల్ మరియు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ

### -నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21: మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ అని నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విపుల్ గౌడ్ మాట్లాడుతూ పిన్నవయసులో భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి టెలి కమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని ఆయన అన్నారు.ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మార్పులు చేసిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని అన్నారు. ఐటి రంగంలో భారత్ సాధిస్తున్న అభివృద్ధి ఆయన కృషివల్లే సాధ్యమైందని ఆయన అన్నారు.బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రాజీవ్ గాంధీ సమ సమాజ స్థాపన కోసం కృషి చేశారని ఆయన అన్నారు.ఆధునిక భావాలు కలిగిన వ్యక్తిగా అంతర్జాతీయంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం లో సుస్థిర స్థానాన్ని రాజీవ్ గాంధీ సంపాదించుకున్నారని, టెలి కమ్యూనికేషన్స్ రక్షణ వాణిజ్య విమానయాన సంస్థలలో దిగుమతి విధానాలను సంస్కరించడంతో పాటు ఆర్థిక వ్యవస్థలో అధిక విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలను ఆధునికరించడంలో ఆయన కృషి చేయడంతో నేడు భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలు ఒకటిగా నిలిచిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ హత్య నుండి నేటి పహల్గాం ఉగ్రదాడి వరకుభారతదేశంలో ఉగ్రముకులు దాడి చేస్తున్నాయని ఉగ్రవాదం వల్ల ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలు పీడించబడుతున్నాయని ఉగ్రవాదం నశించిన రోజు ప్రపంచం శాంతియుతంగా స్వేచ్ఛావాయులు పీలుస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ వర్ధంతి రోజును ఉగ్రవాద నిరోధక దివాస్ గా జరుపుకుంటూ రాజీవ్ గాంధీకి,పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన భారతీయ పౌరులకు ఘనంగా నివాళులర్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఆదిత్య పాటిల్,నరేందర్ గౌడ్, రషీద్,రూరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహీందర్,పట్టణ ఉపాధ్యక్షులు శుభం, అర్మూర్ సృజన్, నాయీమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయీమ్, అక్రమ్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

# దేశ సమైక్యత సమగ్రతల కోసం బలిదానం అయిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ

### రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి మే 21 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి. మాట్లాడుతూ. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ శ్రేణులు. దేశ సమైక్యత సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని,ఇందిరా,రాజీవుల, ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ,రాజీవ్ గాంధీ వర్ధంతి,సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ,విగ్రహానికి,కొత్వాల ,కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి,రాహుల్ గాంధీ, అని అన్నారు రాజీవ్ వారసునిగా ఆయన కుమారుడు,రాహుల్ గాంధీ, ప్రధాని అయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవెల్లి కృష్ణ, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, ఆర్టిఏ. డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూస్ నాయకులు ఎస్ ఏ. జలీల్ ,కాంగ్రెస్ నాయకులు బద్దికిషోర్, గంగిరెడ్డి భువనసుందర్రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై వెంకటేశ్వర్లు ఉండేటి శాంతి వర్ధన్ పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు కాపా శ్రీను ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం

# రజతోత్సవ సభను జయప్రదం చేయండి

### -టి డబ్ల్యూ జే యు హెచ్ (143)అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్ రాజుకుమార్



ధర్మసాగర్ మే 21 (తెలంగాణ పత్రిక):తెలంగాణ జర్నలిస్టుల దిక్సూచి అల్లం నారాయణ నాయకత్వం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుడు పోసుకున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలను జయప్రదం చేద్దామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్ 143) హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శి మస్కపురి సుధాకర్ అర్షం రాజ్ కుమార్ పిలుపునిచ్చారు.తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి మే 31వ తేదీతో 25 వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహిస్తున్న సంబరాలను గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో మీడియా పాయింట్ అధ్యక్షులు గంగారపు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్ ప్రధాన కార్యదర్శి ఆర్షం రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31న టీజేఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదం తో 2001 మే 31న ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 వరకు అన్ని వర్గాల ప్రజలను ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజేఎఫ్ దని గుర్తు చేశారు. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు హన్మకొండ జిల్లా నుండి జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సిరిమల్లె సదానందం జిల్లా సహాయ కార్యదర్శి పొడిశెట్టికరుణాకర్ జిల్లా నేతలు ఆదర్శ్ కొయ్యడ రాజు మీడియా పాయింట్ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి కమలాకర్ జర్నలిస్టులు పద్మయ షరీఫ్ మధు రమేష్ శ్రీధర్ రణ ధీర్ మ్యాథ్యూ ప్రపుల్ల కుమార్ సదానందం ప్రసాద్ సుధాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మహిళా కాంగ్రెస్ జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు అస్మా ఆధ్వర్యంలో కోహీర్ మండలం లోని దిగ్వాల్ గ్రామంలో ఘనంగా నిర్వహించి రాజీవ్ గాంధీ గారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా మాట్లాడుతూ మహిళలకు సాధికారత కల్పించడం కేవలం సమానత్వం మాత్రమే కాదు మన సమాజ పురోగతికి కూడా అవసరం మహిళలు ఒక దేశం యొక్క సామాజిక మనస్సాక్షి మరియు వారు సమాజాన్ని ఐక్యంగా ఉంచుతారు అని రాజీవ్ గాంధీ గారు అన్నారు అతిపిన్న వయసులోనే ప్రధాన మంత్రి పదవిని అధిష్ఠించిన రాజీవ్ గాంధీ దేశ భవిష్యత్తుకు నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు వృక్షాలై ఫలాలు అందిస్తున్నాయి ఆయన దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ%ఎ%ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం పరిశ్రమలకు రాయితీలు, పంచా యతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారు. ఆయన యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాంక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోంది దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములుగా మార్చాలనే ఉన్నతమైన ఆశ యంతో ఈ చట్ట సవరణ ద్వారా ఓటు వేసే కనీస వయసును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. దీంతో దేశ రాజకీయాల్లో యువత ప్రాధాన్యం పెరగడమే కాకుండా వారు తమ ఆశయాలకు అనుగుణంగా ప్రజాప్రతి నిధులను ఎన్నుకునే అవకాశాలు ఏర్పడ్డాయి భారత్లో సాంకేతిక విప్లవానికి ఆద్యుడైన రాజీవ్ గాంధీ గురించి ఎంత చెప్పినా తక్కువే ఇప్పుడు మనం ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్సును అనుసరిస్తున్నామంటే అందుకు నాడు సాంకేతిక రంగానికి రాజీవ్ గాంధీ వేసిన బీజాలే కారణం ఈ కార్యక్రమం లో కోహీర్ మండల మహిళా ముఖ్య నాయకురాలు చంద్రకళ మహిళా కార్యకర్తలు ప్రభావతి సాయి ప్రియ తుల్జమ్మ అనిత మహేశ్వరి పద్మ, రుక్కమ్మ ప్రియాంక అంబమ్మ, జ్యోతి మరియు తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ రాజన్న గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం



వేములవాడ, మే,21, తెలంగాణ పత్రిక.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను గజ ఈతగాళ్ల సహాయంతో పోలీస్ వెలికి తీసినారు, మృతులు ఒకరు అందజా 55-60, మరొకరు 35-40 సం వరకు ఉండొచ్చు, ప్రమాద వశత్తు పడి మరణించినట్లు గా అనుమానిస్తున్నాం.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

## జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి ని సందర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక)ఈరోజు శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఏరియా ఆసుపత్రి ని సందర్శించి ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని తనిఖీ చేశారుఈ సందర్భంగా ప్రతి విభాగంలో రోగులతో మాట్లాడుతూ వారి సమస్యలను మరియు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం సూపరెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ గిరి ఇతర వైద్యులు %ఒ% స్టాఫ్ తో మాట్లాడుతూ హాస్పిటల్ కు వచ్చే రోగులకు ప్రతి విభాగంలో స్టాఫ్ అంకితభావంతో సేవలందించాలని వచ్చే నెలలో తిరిగి ప్రతి విభాగంతో సమావేశం అవుతా అని అన్నారు ఎమ్మెల్యే తో పాటుగా సీనియర్ నాయకులు నామ రవికిరణ్ మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ బండి మోహన్ తదితరులు ఉన్నారు

## దోమకొండ లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



కామారెడ్డి మే 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటా నికి మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి తిగల తిరుమల్ గౌడ్, ఆబ్రబోయిన స్వామి, సీతారాం మధు, డైరెక్టర్ గోపాల్ రెడ్డి నల్లపు శ్రీనివాస్, పల్లె రామస్వామి గౌడ్ నరసారెడ్డి, సమ్మి, శంకర్ రెడ్డి, అబ్రబోయిన రాజేందర్, రాజు నయీమ్ నిమ్మ బాలరాజ్, నరసింహులు, సుధాకర్, నరేష్, రసూల్, శంకర్, మల్లేశం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివి

### గాంధీ చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

హుజురాబాద్ మే 21 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది మరి వారు భారత దేశ ఆరవ ప్రధానమంత్రిగా గాంధీ నెహ్రూ కుటుంబం నుంచి మూడవ వ్యక్తిగా 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి నిర్వహించిన వారిలో అతిపిన్నవయస్కుడు శ్రీలంక దేశానికి చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు అతని వర్ధంతి రోజైన మే 21 నాడు జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా నిర్వహిస్తారు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలుగురు సదయ్య, పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి,దేవస్థానం మాజీ చైర్మన్ వేసిన కోటి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు, అలాగే మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్యక్క, ముద్దమల్ల రవి,మండ అశోక్,యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్ పోతుల శ్రీనివాస్, ఎండి సంజు, పార్లపల్లి నాగరాజు, మైస మహేందర్, చిలువేరు రాజమౌళి, తిరుపతి, శ్రీనివాస్,ఆడెపు కిరణ్, దొడ్డే నవీన్, రాజ్ కుమార్, అశోక్, కలీం, అనిల్, సుధాకర్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు

పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక): జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి ,విత్తన ధ్రువీకరణ అధికారి కరీంనగర్, మరియు పోలీస్ అధికారి కమాన్పూర్ లతో విత్తన తనిఖీ కొరకు టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగినదని. వీరు నిరంతరం 24/7 అందుబాటులో ఉంటారు రైతులు ఎవరైనా బిజీ %×××% పత్తి విత్తనాలు,హెచ్ టీ పత్తి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాల గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ కమిటీ ఎం శ్రీనాథ్ సహాయవ్యవసాయ సంచాలకులు, పెద్దపల్లి ,సెల్ నెంబర్. 8977752820 వై సునీల్ విత్తన ధ్రువీకరణ అధికారి, కరీంనగర్, సెల్ నెంబర్7288879682,7799011929. జె రవళి పోలీస్ఆఫ్ కమాన్పూర్ సెల్ నెంబర్:9550279233, 8712575504.ఈ క్రింది అధికారులకు సమాచారం అందించగలరని వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు.నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరన్నారు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి



–మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మే 21(తెలంగాణ పత్రిక):–మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అని తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తుర్కయంజాల్ కూడలిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాల వేసి నివాల్లర్పించారు.ఈ సందర్భంగా కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన దూరదర్శి,మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసి ఆధునిక భారత్ కు బాటలు వేసిన దార్శనికులు రాజీవ్ అని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్,గుండా శ్రీశైలం,గుడ్ల అర్జున్,రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ..



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,21:(తెలంగాణ పత్రిక):బడుగు బలహీన వర్గాల నాయకుడు నవభారత నిర్మాణ సృష్టికర్త దేశానికి దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి కొమురయ్య అన్నారు. బుధవారం మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికిపూలమాలవేసి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ దేశాన్ని టెక్నాలజీ రంగం వైపు తీసుకెళ్లిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు భారతదేశ ప్రధాన మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి గురించి గుర్తు చేశారు దేశానికి సాంకేతికతను తీసుకోవచ్చింది సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని అన్నారు అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశం నీ నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు దేశంలో బీదరికాన్ని పారదోలి సమ సమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేమని కొనియాడాడు.

# హనుమాన్ దీక్ష దారుల ఇరుముడి భక్తి కీర్తలతో పట్టణంలో శోభయాత్ర



వెల్దుర్తి, మే 22, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో హనుమాన్ దీక్ష దారుల ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 40 రోజులపాటు హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. యాదగౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి గీతాలు భజన కీర్తనలతో ఇరుముడి కట్టుకొని పట్టణంలో శోభయాత్ర నిర్వహించారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంచుకోవాలని గురుస్వామి యాదవ్ గౌడ్ తెలిపారు. ప్రతి సంవత్సరం హనుమాన్ దీక్ష చేపడుతున్నామని ప్రతి సంవత్సరం స్వాముల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇరుముడి కట్టుకొని కొండగట్టు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో యాద గౌడ్ సురేష్ గౌడ్ గురుస్వామితోపాటు హనుమాన్ దీక్ష దారులు పాల్గొన్నారు



## భూపాలపల్లి మున్సిపాలిటీని

# అన్ని విధాలా అభివృద్ధి చేస్తా

### - రూ. 455 లక్షలతో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,21(తెలంగాణ పత్రిక):భూపాలపల్లి మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం సాయంత్ర భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరిరామయ్యపల్లి తో పాటు వేశాలపల్లి లో వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ. రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు. ముందుగా పుల్లూరిరామయ్యపల్లిలో పెద్దకుంటపల్లి నుండి పుల్లూరిరామయ్యపల్లి వరకు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.355 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కల్వర్టులు, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వేశాలపల్లి లో రూ.100 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాన్నని తెలిపారు. అదేవిధంగా,



భూపాలపల్లి పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు సుమారు రూ.400 కోట్లతోప్రతిపాదనలు ఇదివరకే సీఎం రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీదేవి కి పంపినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. త్వరలోనే మంజూరు అయితే, అట్టి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

### - ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్



హుజురాబాద్ మే 21 (తెలంగాణ పత్రిక):ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు.సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు.రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

నల్లబెల్లి మే 21 (తెలంగాణపత్రిక) నల్లబెల్లి మండలకేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిగారి ఆదేశాలతో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధి వర్ధంతి వేడుకలు బుధవారం రోజు నల్లబెల్లి మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాలయ తిరుపతి రెడ్డి గారుపూలమాలవేసి నివాళులు అర్పించిన్నారు మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ ప్రధానకార్యదర్శి చార్ల శివరెడ్డి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతి రావు మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్ యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పురషోత్తం సురేష్ కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెంతల కొమురరెడ్డి మాలోత్ మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని మలయ్య తేజవత్ సమయ్య నాయక్ ఇంద్ర రెడ్డి మామిడ్ల రాజి రెడ్డి చిట్యాల ఉపేందర్ రెడ్డి గుండాల రాజకొరయ్య రుద్ర గూడెం గ్రామ అధ్యక్షులు అజ్మీరా తిరుపతి కోటి రమేష్ వీరన్న నాయక్ పాల్గొన్నారు



# వీణవంక లో కుంభమేళను తలపించిన గ్రామ దేవతల జలభిషేకాలు..

## జలభిషేకానికి జాతర వలె కదలిన మహిళా భక్తులు...



వీణవంక ప్రతినిధి,మే21( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలో బుధవారం బీరన్న ఉత్సవాలు గ్రామ దేవతలకు జలాభిషేకాలతో ఘనంగాప్రారం భమయ్యాయి.వీణవంక గ్రామంలో జరుగుతున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున గ్రామదేవతలకు ఒగ్గు పూజార్ల సమక్షంలో గ్రామ దేవతలకు పాలు, నెయ్యి తో కూడిన జలాభిషేకాన్ని గొల్ల, కురుమ కుల బాంధవులు ప్రతి ఇంటి నుండి నిండు నీటి బిందెలను అలంకరించుకొని, పాలు, నెయ్యి, నీటిని తీసుకొని గ్రామంలోని గ్రామ దేవతలైన బీరన్న,పోచమ్మ, శివాలయం, వెంకటేశ్వర స్వామి, హనుమాన్ టెంపుల్,బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, మాదేలయ్య, సమ్మక్క–సారలమ్మ, పెద్దమ్మ తల్లి,ఎల్లమ్మ తల్లి ఆలయాలలో ధ్వజ స్తంభాలకు ఒగ్గు పూజల సమక్షంలో ప్రత్యేక పూజలు జరుపుతూ, గొల్ల కురుమ కుల బాంధవులు, మహిళలు జలభిషేకాన్ని కుంభమేళాగా జరిపారు. ఈ జలభిషేకంలో మహిళలు నిండు బిందెలతో గ్రామం పురవీధుల గుండా బయలుదేరి , ప్రతి ఆలయంలో జలాభిషేకాన్ని కన్నుల పండుగ జరిపారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ కుల బాంధవులు, కుల పెద్దలు, ఒగ్గు పూజారులు, కుల బాంధవులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవ',కు తార్కాణం కాల్వ నాని



## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల,

కొత్తగూడెం ఆర్ సి మే 21 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మానవసేవే మాధవసేవ,కు తార్కాణం,కాల్వ నాని,అని,రాష్ట్ర ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని అగాపే మానసిక చెవిటి మూగ పాఠశాల కరస్పాండెంట్,కాల్వ విద్యాసాగర్, ( కె ఎస్ ఎస్ వి సాగర్) (నాని) ఇటీవల మరణించారు. బుధవారం కాంట్రాక్టర్స్ కాలనీ ఆయన స్వగృహంలో జ్ఞాపకార్థ కూటమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో,కొత్వాల, మాట్లాడుతూ విధి వంచితులైన వికలాంగులకు సేవతోనే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందన్నారు.,కాల్వ నాని, పేద ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని ఆయన కుటుంబ సభ్యులకు,కొత్వాల, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని సతీమణి త్రిసోలైట్, కుమారుడు కాల్వ సూరజ్, కేటీపీఎస్ 5వ అండ్ 6వ చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఏ డి ఈ ), కందుకూరు రాము, బండి నాగరాజు, పులి సత్యనారాయణ, పరిమితి శివ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 21 (తెలంగాణ పత్రిక): మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భోస్లే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని ఆ దిశగా అడుగులు వేస్తూ రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్ నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ మహ్మద్ షఫీ, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అర్ష ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ సాయిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల వీరయ్య సతీమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి త్రివేణి మృతి పట్ల బిఆర్ ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు . ఈ విషాద సమయంలో బత్తుల వీరయ్య కుటుంబానికి ధైర్యాన్ని, మనోబలాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బత్తుల వీరయ్య కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# భారతరత్న భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 21): భారతరత్న భారత మాజీ ప్రధాని స్వర్గ శ్రీ గాంధీ 34 వర్ధంతి వేడుకలు స్థానిక సంజీవరెడ్డి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగాయి ఈ సందర్భంగా రాజీవ్ గాంధీకి అందరూ రెండు నిమిషాలు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు గన్నోజు గోవిందమ్మ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వేణు కోమీర సుగుణ గొడుగు రమాదేవి నీలవేణి నసీమా మరికొందరు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మే 21 (తెలంగాణ పత్రిక):నర్సంపేట పట్టణం పద్మశాలి గార్డెన్ లో తాబేటి సుజాత– బాబు దంపతుల కుమారుడు తాబేటి వంశీ కృష్ణ– లోకేశ్వరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ , సామల ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు%ౌ

# 23న జహీరాబాద్ లో బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):ఈ నెల 23న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ లో జరిగే విశ్వ గురువు మహాత్మా బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని..., ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట బలిజ సంఘం

గౌరవ అధ్యక్షుడు నరుకుల శివప్ప కోరారు. బుధవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భద్రప్పతో కలిసి శివప్ప మాట్లాడారు. జహీరాబాద్ లో నిర్వహించే బసవేశ్వర విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా తరుపున పెద్ద ఎత్తున వీరశైవ లింగ బలిజ సభ్యులు, ప్రజలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పెన గౌరిశంకర్, ఆకుల ప్రశాంత్, గుండే శివకుమార్, మల్లేశం, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజశేఖర్, రాజుకుమార్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుక

**- రాజీవ్ గాంధీ చేసిన సేవలుమరువలేనివి- శైలందర్ రెడ్డిలి**

వెల్గటూర్ మే 21(తెలంగాణ పత్రిక)వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్,ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ గుండాటీ సందీప్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్,సప్ప



లింగయ్య,గుమ్ముల వెంకటేష్,బోడకుంటి రాజయ్య,కూస లక్ష్మణ్,గోపతి నరేష్,దావుల శశి,సింగతి శ్రీను,మన్నె సురేష్,బిడారి భూమయ్య, పర్వతి సాయి,ముచర్ల కొమురయ్య,తాటికొండ వెంకట్రావ్, కుశనపెల్లి దుర్గయ్య,నేరెళ్ళ బుచ్చయ్య,రామిళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పఠాన్ హుస్సేన్ ఖాన్ ఎనిమిదవ వర్ధంతి వేడుకలు

మఠంపల్లి, మే 21(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో బి ఆర్ యస్ సీనియర్ నాయకుడు మాజీ పి ఏ సి యస్ చైర్మన్ దివంగత పఠాన్ హుసేన్ ఖాన్ ఎనిమిదవ వర్ధంతి వేడుకలు బుధవారం రఘునాథపాలెం గ్రామం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ మండలంలో అజాత శత్రువుగా అణగారిన వర్గాలభివృద్ధి కోసం శ్రమించిన మంచి వ్యక్తి హుసన్ ఖాన్ అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు పఠాన్ హఫీజ్ ఖాన్, చాగంటి వెంకటేశ్వరావు, పందిరి ప్రతాప్ రెడ్డి, ఎర్రెద్దుల సుధాకర్ రెడ్డి, సాముల పుల్లారెడ్డి, బోనాల నారపు రెడ్డి, తనం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఎస్మాయిల్, డాక్టర్ బడేసా, తోట వెంకట నారాయణ, గుమ్మనం పాటి సైదాతదితరులు పాల్గొన్నారు.



# దేశానికీ దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ

సత్తుపల్లి, మే 21 (తెలంగాణ పత్రిక) దేశానికీ దిశా నిర్దేశం చూపిన మార్గదర్శకుడు, భారత దేశ దివంగత ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్ లో గల ఆ మహా నేత విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి



మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యశ్ పవార్‌కి అభినందనలు తెలిపిన మద్దిశెట్టి

సత్తుపల్లి, మే 21 (తెలంగాణ పత్రిక) అమిత్ షా యూత్ బ్రిగేడ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, దక్షిణ భారత ఇంచార్జ్ గా నియమితులైన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ యశ్ పవార్ కి అమిత్ షా యూత్ బ్రిగేడ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్



రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీల తరపున హార్దిక అభినందనలు తెలిపారు. ఇలాంటి గొప్ప పదవులు ఎన్నో అందుకోవాలని, గొప్ప విజయాలు సాధించాలని మద్దిశెట్టి ఆకాంక్షించారు.

# వైభవోపేతంగా జరిగిన మానస- రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం





**- నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఉన్నతాధికారులు**

పెద్దపల్లి,ప్రతినిధి మే21 ( తెలంగాణ పత్రిక) బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన మానస- రాజేష్ ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక చి.ల.సౌ. యన్.మానస, రేణుక యాకయ్య గార్ల ఏకైక పుత్రుడు యమ్. రాజేష్ కళ్యాణం బుధవారం రోజున ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తం నాడు ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,డిసిపి కరుణాకర్,అదనపు కలెక్టర్ డి.వేణు టి ఎన్ జి ఓ అధ్యక్షులు బొంకురి శంకర్ .జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నేడు పెళ్లి చేసుకుంటున్నా నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

# మిషన్ భగీరథ అధికారులతో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాచలం మే 21(తెలంగాణ పత్రిక) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. వేసవి కాలం సందర్భంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్యలు గురించి అధికారులను అడిగి తెలుసుకుని, ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో మంచినీటి సౌకర్యం గ్రామాలలో ప్రజలకు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూసమస్యల దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి...

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిమే 21 తెలంగాణ ప్రతినిధిరెవెన్యూ సదస్సులలో వచ్చిన భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. హచ్చభూభారతి చట్టాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న కుంటాల మండలంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతంగా ముగియడంతో బుధవారం కలెక్టర్ కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. హచ్చచ్చచ్చమండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా మొత్తం 667 భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, సాధాబైదామా,పేరు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మ్యూటేషన్ వంటి సమస్యలు తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులపై అధికారులు వివరాలను కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ఇరు పక్షాల సమక్షంలో పారదర్శక విచారణ జరిపి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రేపటి నుంచే చర్యలు



చేపట్టాలని, దరఖాస్తుదారులను ఇయరింగ్‌కు పిలిపించి, రోజువారీగా పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, ప్రవీణ్ కుమార్, ఏజాజ్ అహ్మద్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న మండల సిపిఐ మహాసభలు జయప్రదం చేయండి

మఠంపల్లి: మే 21 (తెలంగాణ పత్రిక) ఈనెల 25న సూర్యాపేట జిల్లా మఠంపల్లిమండలం వరదాపురం గ్రామంలో సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. బుధవారం ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి అమరారపు



గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకోలేకపోతున్నారని ఆయన అన్నారు . మండలంలో అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నందున ఇక్కడి విద్యార్థులకు ఐటిఐ కాలేజీ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మించాలని మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం జరపాలని, మఠంపల్లి మండలం గా ఏర్పడి సుమారు నాలుగు దశాబ్దాలు కావస్తున్నా నేటికీ జరగాల్సిన%శీ%త అభివృద్ధి జరగలేకపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పై సమస్యల పరిష్కార కొరకు మహాసభలో చర్చించి పోరాట

పున్నయ్య,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలసి విలేఖరులతో మాట్లాడుతూమఠంపల్లి మండలంలో పోడు భూముల సమస్యలను పరిష్కారం చేయాలని, మండల వ్యాప్తంగా ఉన్న అన్ని సిమెంట్ ఫ్యాక్టరీలలో స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మండలంలోని అన్ని గ్రామాలకు రహదారుల నిర్మాణం చేసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రభుత్వం కల్పించినప్పటికీ అనేక

కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ మహాసభ ఉద్దేశించబడిందని 25వ తేదీ వరదాపురంలో జరిగే మండల మహాసభకు మండల వ్యాప్తంగా సిపిఐ పార్టీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశం లో మాజీ ఎంపీటీసీ లాల్య నాయక్ సిపిఐ సీనియర్ నాయకులు దాశరథి రామకృష్ణ, అమరారపు వెంకటయ్య కొండారెడ్డి నాగేశ్వరరావు జలాలుద్దీన్ తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి

**- ఘన నివాళులు అర్పించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.**

ఏటూరునాగారం(ములుగు) మే21 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార, ఐటీ రంగానికి పునాదులు వేసినదూరదర్శి,మహనీయుడు రాజీవ్ గాంధీ. మంత్రి ధనసరి అనసూయ సీతక్కఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నా మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ ఎన్ కె సి గాంధీ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరు బాలరాజు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమటఘుమాట్లాడుతూరాజీవ్ గాంధీ భారతీయ రాజనీతిజ్ఞుడు మరియు పైలట్, అతను 1984 నుండి 1989 వరకు భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేశాడు . తన తల్లి, అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ హత్య తర్వాత ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించి , 40 సంవత్సరాల వయసులో అతి పిన్న వయస్కుడైన భారత ప్రధానమంత్రి అయ్యాడు. 1989 ఎన్నికల్లో



ఆయన ఓడిపోయే వరకు ఆయన సేవలందించారు , ఆపై డిసెంబర్ 1990లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా పదవికి రాజీనామా చేశారు, తన హత్యకు ఆరు నెలల ముందు రాజీనామా చేశారు. భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి, భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార అనమ సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటి పై తెలిపిన మహోన్నత వ్యక్తి భారతరత్న స్వర్గీయ శ్రీ. రాజీవ్ గాంధీ కి ఇవే మా నివాళులు అని అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

**- వేములవాడ పట్టణ, అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య.**

వేములవాడ, మే, 21, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణం తిప్పాపురం లో ఉన్నటువంటి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్ ని ప్రోత్సహించారు., టెలీకాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారు. శాంతి, ప్రజాస్వామ్య విలువలకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ పంజాబ్ ఒప్పందం, ఇండియా మరియు శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ



కార్యక్రమలో,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్ నాయకులు కూరగాయల కొమరయ్య చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్తాది కృష్ణ, కోయల్ కార్ మస్తాన్, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్, నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు

వేములవాడ, మే,21, తెలంగాణ పత్రిక.వేములవాడ బాల బాలికల ప్రభుత్వ పాఠశాలల్లో చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్ , అర్బన్ మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు వృత్యాంతర శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంకు మండల విద్యాధికారి భూక్య బన్నాజి హాజరై, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులలో అభ్యసన సామర్ధ్యాలను పెంపొందించడం, నాణ్యమైన విద్యను అందించడం కోసం ఎఫ్. ఎల్. ఎన్ లో భాగంగా ఈ యొక్క శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. ఇది పిల్లలలో అభ్యసన సామర్థ్యం పెంపుదలకు ఉపయోగపడుతుందని, ఇలాంటి చక్కని శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



మండల రిసోర్స్ పర్సన్ లు చక్రపాణి, రామచంద్రం , రాజు ,సదానందం కమలాకర్ రెడ్డి, వెంకటేష్ కిషన్, నిర్మల, శిక్షణ ఆర్గనైజర్ ఇంచార్జ్ కృష్ణ , పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన టీం లొంకరామన్న

కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 21జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన యటకార్ల లతకు తన రెండు కిడ్నీలు చెడిపోవడంతో ఆమెకు బుధవారం రోజున టీం లొంకరామన్న తరుపున పదివేల రూపాయలు అందివ్వడం జరిగింది ఇంకా ఎవరైనా ముందుకొచ్చి ఆమెను అదుకోవాలని టీం లొంకరామన్న తరుపున కోరుకుంటున్నారుసహాయం చెయ్యాలనుకునేవాళ్ళు 7675960720 ఈ నంబర్ కి ఫోన్ పే చెయ్యగలరు




# విశ్వహిందూ మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్

సత్తుపల్లి, మే 21 (తెలంగాణ పత్రిక) విశ్వహిందూ మహా సంఘటన దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు సత్తుపల్లి నియోజకవర్గ విశ్వహిందూ మహా సంఘ్ ఇన్చార్జిగా చెవుల నరేష్ ను నియమించారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు నియోజకవర్గాల ఇన్చార్జులను నియామక ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విశ్వవిందు మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్ కు నియామక పత్రం అందజేసినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్భంగా చెవుల నరేష్ మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్నిచ్చిన మద్దిశెట్టి సామేలు, యోగి ఆదిత్యనాథ్, మహంతు ముఖేష్ నాథ్, లక్ష్మీ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగాని



శ్రీనివాస్ గౌడ్, బుక్క గంగాధర్ యాదవ్, పుట్టబంతి హరిబాబు, పర్స సతీష్ కుమార్, కోట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి





**- జూన్ 2 నాటికి రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల మంజూరు**

**- కాల్వ మరమ్మత్తు, చెత్త తొలగింపు పనులు వేగవంతం చేయాలి**

**- గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక)గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదలు, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు పనులు గుర్తించి చేపట్టాలని, కాలువలలో నీటి ప్రవాహకానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు.యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21(తెలంగాణ పత్రిక) ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తేదీ 21-05-2025, రెండవ రోజు శిక్షణ లో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ..మొదటి రోజు జరిగిన విషయాలపై ఉపాధ్యాయులను అడిగి, ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని,విషయాలపై అవగాహన



పెంచుకొని విద్యార్థులకు చక్కటి బోధనలు అందించగలరని శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు పరిసరాల విజ్ఞానం, %శ్రీ%ఇంగ్లీషు పై శిక్షణ ఇవ్వడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు.మండల స్థాయి సి. ఆర్.పి లు గా తిరుపతిరెడ్డి,శ్రీనివాస్ ,చిట్టిబాబు,దశమంత రెడ్డి, శివాయ నమః , సురేష్,సతీష్,నరేష్ లు వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఎం. ఐ.ఎస్, ఎల్.డి. ఏ, సి. ఆర్.పి లు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని రహదారిపై గుంతలు పడ్డ అధికారులకు పట్టింపు లేదు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా. మే 21 (తెలంగాణ పత్రిక)కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అదిలాబాద్ ఎక్స్ రోడ్డు వెళ్లే రహదారి గుంతల మయంతో మరి వర్షపు నీరు మరియు మురికి కాలువల నీరు చేరి బురద రోడ్డుగా మారింది, పెద్ద పెద్ద గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, నిత్యం జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు నడిచే రహదారి గుంతలతో ఉన్న అధికారులకు పట్టించుకోవడం లేదు, అధికారులు ప్రజా ప్రతినిధులకు ప్రజాల ప్రాణాల పై పట్టింపు లేక చూసి చూడనట్టుగా వ్యవహరించడం వలన రహదారి ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయే పరిస్థితి ఉంది, మున్సిపాల్ అధికారులు రోడ్డు భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు, వాహనదారుకు ప్రమాదాలు ,జరిగిన ప్రాణాలు పోయిన ఈ అధికారులకు చీమ కుట్టినట్లు లేదు అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ నుంచి అదిలాబాద్ ఎక్స్ రోడ్ వరకు వెళ్లి రహదారి గుంతలు పడి ఉన్నాయని రోడ్డుపై రాస్తా రోకో వ్యక్తం చేశారు, వారు మాట్లాడుతూ నిత్యం జిల్లా యంత్రాంగము మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రయాణించే రహదారి ఒకరికి కూడా ఈ రోడ్డుపైన గుంతలు కనబడడం లేదా రోడ్డు భవనాల శాఖ అధికారులు ఏం చేస్తున్నారు, రోడ్డు మొత్తం గుంతల మయంతో ఉన్న చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు ద్విచక్ర వాహనాలపై వెళ్ళే



ప్రయాణికులు రోడ్డుపై పడి గాయాలపాలు అవుతున్న పాలకులకు అధికారులకు కనబడడం లేదా అని అన్నారు అంతంతరం ఆసిఫాబాద్ సి ఐ రవీందర్, ఎస్ ఐ.ప్రశాంత్ రాస్తా రోకో దగ్గరికి వచ్చి అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు బాగు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చి రాస్తా రోకో ను విరమించేశారు వెంటనే గుంతలను పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు లేనిపక్షంలో జిల్లా రోడ్డు భవనాల శాఖ కార్యాలయం ముందు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజేందర్, టికానంద్ మలశ్రీ పార్టీ ఆసిఫాబాద్ మండల బాధ్యులు గోడిసెల.కార్తీక్ నాయకులు తిరుపతి.నిఖిల్.శ్రావణి.బీ సి సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్.తదితరులు పాల్గొన్నారు

# రైతులు వ్యవసాయంలో నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలి...

సంగారెడ్డి మే 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... వ్యవసాయంలో రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలని డిసిసిబి వై చైర్మన్ పట్నం మాణిక్యం అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలం పసల్వాదిలో రైతుల అవగాహన సమావేశం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో సేంద్రియ ఎరువులను వాడాలని పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. పాత పద్ధతులు విడిచి నూతన వ్యవసాయ రంగానికి ముందుకు రావాలని రైతులకు అవగాహన సదస్సులో తెలిపారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడినట్లయితే దిగుబడులు ఎక్కువ వస్తాయని వారు తెలిపారు. ఒక ఐదు ఎకరాలు ఉన్న రైతు మంచి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే గవర్నమెంట్ ఉద్యోగస్తుల కంటే మంచిగా సంపాదించుకునే శక్తి కలుగుతుందని వారు తెలిపారు. పాత



వ్యవసాయ పద్ధతులు మరిచి టెక్నాలజీతో వ్యవసాయం సేంద్రియ ఎరువులతో చేసినట్లయితే మేలు రకమైన విత్తనాలు వేసుకొని అధిక లాభాలు పొందాలని వ్యవసాయ సదస్సులో జయశంకర్ విశ్వవిద్యాలయంఆధ్వర్యంలో జరిగినటువంటి రైతు సదస్సులో అవగాహన కల్పించారు.

# ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ

గార్ల మే 21 (తెలంగాణ పత్రిక): ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు, పిసిసి డెలిగేట్ శ్రీ ఎడ్ల శ్రీరామ్ యాదవ్ అన్నారు భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలోని స్థానిక సీతంపేట రోడ్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సభ్యులు, పిసిసి డెలిగేట్ శ్రీ ఎడ్ల శ్రీరామ్ యాదవ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని అగ్ర గ్రాముల నిలుపుటకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని దేశంలో తీసుకొచ్చి అనేక సంస్కరణలు చేసిన గొప్ప నాయకులు శ్రీ రాజీవ్ గాంధీ అట్టడుగు వర్గాల ప్రజలకు నిరుద్యోగ యువతకు మార్గదర్శకంగా ఎన్నో సంస్కరణలు చేపట్టిన గొప్ప ప్రగతి మార్గదర్శకుడు శ్రీ రాజీవ్ గాంధీ అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు ఎడ్ల అప్పయ్య సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దీకొండ రాము జవ్వాది శ్రీనివాసరావు, గార్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పళ్ళ నరసయ్య, ఎర్రగడ్డ శ్రీనివాస్ ,వస్య నాయక్, గూగులోత్ శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శైక్ యాకూబ్ పాషా, పిల్లల మర్రి వీరాస్వామి, ఏసుమల్ల రాజశేఖర్ ,చింటూ గౌడ్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని సౌకర్యాలతో కూరగాయల మార్కెట్ పనులు ప్రారంభం



**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక ) పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తావద్ద గల కూరగాయల మార్కెట్ ను స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మున్సిపల్ అధికారులు హొల్ సెల్ రిటైల్ దుకాణ యజమానులతో సమావేశమై పనులకు సంబంధించిన మ్యాప్ ను పరిశీలించి కూరగాయల మార్కెట్ ను అన్ని సౌకర్యాలతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుతెలిపారు.అనంతరం ఎమ్మెల్యే



స్థానిక నాయకులతో కలిసి మార్కెట్ చుట్టుపక్కల మొత్తం తిరిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నాలుగు కోట్ల ఇరవై లక్షల రూపాయలతో నూతన కూరగాయల మార్కెట్ నిర్మించడం జరుగుతుందని కూరగాయల మార్కెట్ లోని హొల్ సెల్, రిటైల్, మటన్, చికెన్ చేపలవ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలతో నూతన మార్కెట్ నిర్మిస్తామని అందుకు సంబంధించిన టెండర్ కూడా 15 నుండి 20 రోజులోపల పిలవడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు వినయ్, కిరణ్, మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కోల్‌కతాలో రాత్రిపూట డ్రోన్ వంటి వస్తువుల కలకలం

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో రాత్రి వేళల్లో ఆకాశంలో డ్రోన్ల వంటి వస్తువులు సంచరించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ పరిణామంతో నగర పోలీసులు అప్రమత్తమై భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. గూఢచర్యం సహా అన్ని కోణాల్లోనూ దర్యాప్తు ముమ్మరం చేసినట్లు అధికారులు వెల్లడించారు.నగరంలోని హేస్టింగ్స్ ప్రాంతం, విద్యాసాగర్ సేతు పరిసరాల్లో రాత్రి వేళ దాదాపు పది డ్రోన్ల వంటి వస్తువులు ఆకాశంలో ఎగురుతూ కనిపించాయని పోలీసులు తెలిపారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



గార్ల మే 21 (తెలంగాణ పత్రిక): గార్ల మండలం కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ సుజాత దంపతుల ఏకైక కుమార్తె అనుజ్ఞ వివాహం ప్రతీష్ కుమార్ తో బుధవారం గార్ల మండల పరిధిలోని కృష్ణ తార ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరగగా, ఈ వివాహ వేడుకకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ రామ్ సింగ్ కట్ట శ్రీను షేక్ యాకుబ్ పాషా ఏసు మల్ల రాజశేఖర్ పిల్లలమర్రి వీరస్వామి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి. శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు



సంగారెడ్డి మే 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న రాజీవ్ పార్కులో ఆయన విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాజీవ్ గాంధీ అమర హై అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మలారెడ్డి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ హత్య జరిగి నేటికీ 34 ఏళ్ల చరిత్ర ఉందని భారత దేశ మాజీ ప్రధాని మంత్రి దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తి. రాజీవ్ గాంధీ 34 ఏళ్లు గడిచిన 21 మే 1991న తమిళనాడులోని, శ్రీ పెరంబదూర్ లో ఆత్మవతీ బాంబు దాడి చేసి భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని హత్య చేశారు. ఈ ఘటనలో రాజీవ్ గాంధీ ఆయనను హత్య చేసిన అంతకురాలితో పాటు దాదాపు 14 మంది మరణించారు లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ విలన్ (ఎల్ టి టి ఈ) ఆధ్వర్యంలో ఆత్మహత్య దాడి జరిగింది. దానికి ఫలితంగా మనము మంచి నాయకున్ని కోల్పోయామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి లోని నాయకులు కూన సంతోష్ కుమార్ చంద్రయ్య, వెంకట్ కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి వృత్యంతర శిక్షణ తరగతులు



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక):.ఎస్ సి ఆర్ టి , ప్రిన్సిపల్ సెక్రటరీ యోగిత రాణా ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు కొమరం భీం జిల్లాలోని ఆసిఫాబాద్లో నాలుగు సెంటర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ బాలికలు ఆసిఫాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆసిఫాబాద్, స్పోర్ట్స్ స్కూల్ గర్ల్స్ ఆసిఫాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జనకాపూర్ నందు ఏర్పాటు చేశారు .ఈ శిక్షణ తరగతుల్లో ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ పాఠ్యపుస్తకాల బోధనలో లర్నింగ్ అవుట్ కాంస్ ప్రయోగాలు ఎన్రోల్మెంట్ పెంచడంతోపాటు ఉపాధ్యాయులకు బోధనభ్యాసన నైపుణ్యాలు వృత్తిలో అభివృద్ధి మొదలగు విషయాలను పెంచవలసిన అవసరం ఉందని క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్ వడ్లూరి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ఏవైతే శిక్షణ అందించారో వాటిని తుచ తప్పకుండా జిల్లా లోని ఉపాధ్యాయులందరికీ అందించడం జరుగుతుంది అని అన్నారు . ఈ శిక్షణ తరగతుల్లో మిగతా రిసోర్స్ పర్సన్స్ శాంతి కుమార్ ,ఆలు సాగర్ , సమత తో పాటు ఉర్దూ సెంటర్ కన్వీనర్ కే తిరుపతి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతుమాజీ ప్రధాని భారత రత్నగా పేరుగాంచిన మహనీయులు మన రాజీవ్ గాంధీ అని కొనియాడారు దేశంలోనే సాంకేతిక విప్లవానికి నాంది పలికింది స్వర్గీయ రాజీవ్ గాంధీ మాత్రమేనని పేర్కొన్నారు అంతేకాకుండా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని పర్కొన్నారుదేశంలోని పేదరికాన్ని పారద్రోలి సమ సమాజ స్థాపన కు స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు అంతేకాకుండా భారత దేశానికే ఒక దిక్సూచిగా గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నిలిచారుఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీ కే దక్కుతుందన్నారు ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశ యువతకు విద్యార్థులకు అందించి సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది కూడా రాజీవ్ గాంధీయే అని చెప్పుకొచ్చారు ప్రపంచ దేశాల ప్రముఖ కంపెనీలకు భారతయులనే సీఈఓ గా ప్రాతినిధ్యం వహించే స్థాయికి చేసి ,ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశాన్ని ముందుకు నడిపిన మహానేత భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు హమీద్ తొ పాటు పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, పార్టీ సోషల్ మీడియా శంకర్, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజీవ్ర్, గ్రామ శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, ఒరగంటి నర్సింలు, మహేందర్, మోహన్ నాయక్, ప్రసాద్ రావు, యువ నాయకులు రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, జంగం రాజులు, అక్క పెల్లి బాలయ్య, జంగా కాశి రాములు, నక్క ప్రశాంత్, లక్కం నాంపల్లి, బాబు, బంగ్ల రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, ఏగదండి వినోద్, బంటు ప్రసాద్,భరిగల సురేష్, మరియు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి వేడుకలు



పెద్ద గూడూరు కొత్తగూడ/ గంగారం:- మే 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా, బుధవారం రోజున గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పువ్వులతో ఘన నివాళులు అర్పించిన, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డి లతో పాటుగా, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి లు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గారు మాట్లాడుతూ, భారతదేశానికి ఐటీ సేవలు తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే చెందుతుంది అని ఆయన కొని ఆడారు. 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు కల్పించడం, పంచాయతీరాజ్ నవోదయ విద్యాలయాలు లాంటి అనేక పథకాలు ఆయన హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి అగ్రెమ్ వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్యలతో పాటు, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి

**- ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక )గ్రామాల అభివృద్ధికి, భారతదేశ పురోభివృద్ధికి తనదైన శైలిలో సేవలందించిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయడం జరుగుతుందని.వారి వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యేచింతకుంటవిజయరమణా రావుపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా కేంద్రం నుండి నిధులు గ్రామపంచాయతీలలో జమ చేసి పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టారని అన్నారు. అలాగే దేశంలో టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించే సమయం ఆసన్నమైందన్నారు.ఈ కార్యక్రమంలో



జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్,బిరుదు కృష్ణ, ముస్త్యాల రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన జిల్లా ఎస్పి శ్రీనివాసరావు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక):జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో బుధవారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు కుటుంబ సమేతం గా సరస్వతి దేవినీ దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. భక్తి తో పుణ్యస్నానం ఆచరించి, కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఎస్పీ ని సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. ఎస్పీ ని భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే శాలువా తో సన్మానించి, సరస్వతి మాత ఫోటో బహుకరించారు.



# రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21:కాంగ్రెస్ మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 21 వ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాదులోనీ గాంధీభవన్ లో బుధవారం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నుండి కోనేరు సాయికుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.



# మార్నింగ్ వాక్‌లో దర్గాను సందర్శించిన ఎమ్మెల్యే

**- దర్గా పెద్దలతో కలిసి ప్రత్యక ప్రార్థనలు**

కరీంనగర్ టౌన్,మే21(తెలంగాణ పత్రిక)మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం మార్నింగ్ వాక్ లో భాగంగా తీగల వంతెన సమీపంలోని హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, దర్గా కమిటీ బాధ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం దర్గా కమిటీ అధ్యక్షుడు వాజిద్ అలీతో కలిసి అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గురైన దర్గా భూమిని దర్గాకే చెందేట్లు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఆక్రమణకు గురైన దర్గా భూమి విషయంలో సర్వే చేయించి ఆ భూమి తిరిగి ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం దర్గా భూమి ఎంత ఉందో తేల్చాలని తిమ్మాపూర్ తహసిల్దార్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చేయాలని ఆదేశిస్తానన్నారు. అంతే కాకుండా దర్గా అభివృద్ధికి పాటుపడతానని, అవసరమైతే ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సుడా నిధులతో దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు , కేబుల్ బ్రిడ్జ్ నుంచి దర్గా వరకు లైట్లు ఏర్పాటు విషయమై ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో ఫోన్ లో మాట్లాడి తక్షణమే లైట్లు అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. తొలిసారిగా దర్గాకు విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్



సత్యనారాయణకు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్ అలీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేర్ అలీ బాబా దర్గా కమిటీ ప్రధాన కార్యదర్శి నదీముద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి.ఇర్ఫాన్ మొహియుద్దీన్, అయూబ్ ఖాన్, సంయుక్త కార్యదర్శుల మీర్జా యూసుఫ్ బేగ్, ఎండి సలీం, కోశాధికారి అలీ, సలహాదారులు మౌలానా అలీముద్దీన్ నిజామి, లయిఖ్ ఎంఎ సలాం, సభ్యులు ఫహీం, ముసా,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, 6,7వ డివిజన్ల పార్టీ అధ్యక్షులు తమ్మనవేణి రమేశ్ కుమార్, బండి మల్లేశం, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, రామిడి తిరుపతి, వీణవంక రవీందర్, చిందం లింగయ్య, కంది అశోక్ రెడ్డి, కాత కొమురయ్య, కంది రవీందర్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.ఖ

# రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవతం చేయాలి

**- వనపర్తి జిల్లాకు మొత్తం126.36**
**- కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు**
**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక: రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవతం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ తన చాంబర్'లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతి పై అధికారులతో బేటీ అయ్యారు. రాజీవ్ యువ వికాసం కిందూ ఉద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం126. 36 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజవర్గానికి రూ₹7203 కోట్లు మంజూరు కాగ15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి1400 కోట్లు మంజూరు కాగా3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో4334 మంది దరఖాస్తులు చేసుకోగా9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి కొల్లాపూర్ నియోజవర్గానికి రూ₹22.19 కోట్లు మంజూరు చెయ్యగా5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాకలకువచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపీక మే చివర నాటికి పూర్తి చేయాలి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.



చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జ్ లోకల్ బాడీ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి మల్లికార్జున్, మైనారిటీ కార్పొరేషన్ అధికారి అఫ్జల్ లో ద్దీన్, మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి



గార్ల మే 21 (తెలంగాణ పత్రిక): ఎస్సీ షెడ్యూల్డ్ కులాల తరగతులకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో ప్రవేశం కొరకు బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులు సంబంధిత జిల్లా ఆఫీసులో తీసుకొని చివరి తేదీ.26-5-2025 వరకు దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి సంబంధిత కార్యాలయంలో ఇవ్వలని అన్నారు. ఈ సదవకాశాన్ని మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని విద్యార్థిని,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ

**- బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21:ఈ రోజు భారత రత్నా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్దంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు ఆ మహనీయుడి చిత్రపటానికి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది అదేవిధంగా వినాయక్ నగర లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతను 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త అని, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలనదక్షులు అని,జాతీయ విద్య విధానం అమలు చేసి దేశాన్ని ముందుకు నడిపిన విద్యావేత్త అని కొనియాడారు. 40 ఏళ్ల వయసులోనే దేశానికి ప్రధాని అయిన గొప్ప నేత అని,దేశ మొదటి ప్రధాని నెహ్రూ మనుమడిల,ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడిగా గొప్ప పేరు ఆయనకు ఉంది అని అన్నారు.అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి ఐదేళ్ల పాటు ఆయన సేవలు అందిస్తూ అభివృద్ధి చేశారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అటల్ బిహారి వాజ్పేయ్ ఆరోగ్యం కోసం యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక "సహాయం మంజూరు చేసిన చరిత్ర రాజీవ్ గాంధీ గారిది.ఇవాళ కేంద్రంలోని బీజేపీ ప్రధాని రాజీవ్ గాంధీపై అవాకులు చెవాకులు పిలుస్తున్నారు అని, నరేంద్రమోడి ఒక ప్రధాని స్థానంలో ఉంటూ అనాల్సిన మాటలు కావు అని, ఆయన తన స్థాయిని దిగజార్చుకొని మాట్లాడుతున్నారని అన్నారు.రాజీవ్ గాంధీ స్ఫూర్తిని ఎవరు చెరిపివేయలేరన్నారు. యాంటి డిఫెక్షన్ లా ద్వారా పార్టీ ఫిరాయింపులను కట్టడి చేశారని,పాలనలో తాతను,నిర్ణయాల్లో తల్లిని జ్ఞాపకం తెచ్చేలా చేస్తూనే తనను తను అరుదైన నాయకుడిగా మార్చుకున్న గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని,అన్నారు. విదేశీ విధానాన్ని విజయంతంగా అమలు చేస్తూనే,ఎన్నో దేశాలతో సత్సంబంధాలు మెరుగుపరిచారని,ఇవాళ ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన ఆశించిన సమాజం వాస్తవం రూపంలో కనిపిస్తుంది అని, ఎన్నటికి రాజీవ్ గాంధీ రూపం ఆలోచనలు ప్రజల్లో ఉంటాయని,ఆయన ఆశయాలు ఆలోచనలు అందిపుచ్చుకుని యువకులు ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,డీసీసీబీ చైర్మన్



రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,మాజీ పిసిసి కార్యదర్శి రామ్ భూపాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు గోపి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,జిల్లా ఫిషర్మాన్ అధ్యక్షులు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,పోల ఉష,పుప్పాల విజయ,సుభాష్ జాదవ్,సలీం, అవిన్,సంగెం సాయిలు,యెండల కిషన్,నికిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్య సంస్థలో ఉచిత విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్**




కరీంనగర్ టౌన్,మే21(తెలంగాణ పత్రిక)రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ నిబంధనలను పట్టించుకోకుండా ఉచిత విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాలు. విద్యా హక్కు చట్టాన్ని రాష్ట్రంలో తాము అమలు చేయమని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యా హక్కు చట్టం ప్రకారం అర్హత గల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను ఇవ్వమని ఏకపక్షంగా ప్రకటించడం సరికాదని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యా శాఖ చెబుతున్న కూడా విద్యాశాఖ నిబంధనలకు వెతిరేకేస్తు కఠోర నిర్ణయం తీసుకోవడం కరక్ట కాదని అన్నారు.ప్రతి ప్రైవేట్ పాఠశాలలో తప్పనిసరిగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు.ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి ప్రైవేట్ పాఠశాలలు15 నుండి 30 శాతం ఫీజులు పెంచుకున్నారని ఆధిక ఫీజులు ప్రతి ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు ఫీజులు పెంచుకున్నప్పుడు ఉచిత విద్యను ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖ అధికారులు విద్య హక్కు చట్టాన్ని అమలు చేయించలనిరిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యా హక్కు చట్టం అమలకై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నిరుపేద విద్యార్థుల పక్షంలో పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## దేశం కోసం ఎనలేని సేవలు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ..

**- ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.**
**- ఆయన సేవలు గుర్తు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు.**
**- ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రణవ్.**

హుజురాబాద్ మే 21 (తెలంగాణ పత్రిక)దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్పనేత రాజీవ్ గాంధీ అని,దేశం కోసం వారి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని బస్ డిపో క్రాస్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ప్రణవ్.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందరికీ విద్యను అందించారని,జవహర్ నవోదయ విద్యాలయాలను ప్రారంభించి ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేశారని,ఇప్పటికీ టెక్నాలజీ వ్యవస్థ ముందుకు పోతుంది అంటే అది రాజీవ్ గాంధీ తీసుకున్న కృషి అని అన్నారు.దేశంలోని పరిశ్రమలకు రాయితీలను కల్పించి అనేక సంస్కరణలను తీసుకువచ్చారని అన్నారు.ఈ



కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ టౌన్,మండల అధ్యక్షులు తిరుపతి,కిరణ్,హుజురాబాద్ టౌన్,మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ,పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి-స్వామి రెడ్డి, డైరెక్టర్లు,హనుమాన్ దేవాలయ చైర్మెన్ శంకర్,డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్,చెల్పూర్ మాజీ సర్పంచ్ మహేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు,దశరథం,ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా ఇంచార్జి రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21:కాంగ్రెస్ మాజీ ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 21 వ వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాదులోనీ గాంధీభవన్ లో బుధవారం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నుండి కోనేరు సాయికుమార్,రవి తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 22 నుండి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు...





**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి రమణి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక) ఈ నెల 22 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లీమెంటరీ పరీక్షలు జిల్లాలోని 15 పరీక్ష కేంద్రాలలో ప్రారంభం కానున్న యని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిణి రమణి తెలిపారు.ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మధ్యాహ్నం 2.30. నుండి సాయంత్రం 5.30 ల వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరెండెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించి పరీక్షలను పక్కడబందీగా జరిపేందుకు సమావేశము ఏర్పాటు చేసి పలు ఆదేశాలు జారీ చేసామన్నారు.పరీక్ష కేంద్రాలలోని పోలీస్ స్టోరేజ్ పాయింట్స్ కు ప్రశ్న పత్రములు పోలీస్ ఎస్కార్ట్ ద్వారా పంపించడం జరుగుతుందన్నారు.మొదటి సంవత్సరములో 3593 రెండవ సంవత్సరములో 1975 మంది విద్యార్థులు పరీక్షకు ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎటువంటి మానసిక ఆందోళనకు గురికాకుండా 15 నిమిషాలముందే కేంద్రానికి చేరుకుని పరీక్షలు మంచిగా వ్రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని చిలుక రమణి తెలిపారు.

## భారతదేశనికి శాస్త్ర సాంకేతిక రంగ పితామహుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ...

**- కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు వకుళ భరణం శ్రీనివాస్.**

వేములవాడ రూరల్, మే,21, తెలంగాణ పత్రిక.భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ 6వ ప్రధానమంత్రిగా , ఆనాడు యువ నాయకుడిగా దేశానికి కావలసిన మౌలిక సౌకర్యాల కల్పనలో, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా భారతదేశాన్ని అన్ని రంగాలలో ముందుంచే క్రమంలో టెక్నాలజీ కంప్యూటర్స్, మొబైల్స్ నెట్వర్కింగ్ అనేకమైన శాస్త్ర సాంకేతికలను పరిచయం చేసిన ఘనుడని ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపీపీ



రంగు వెంకటేష్ గౌడ్, యూత్ రూరల్ పార్టీ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షులు నేదురీ రమేష్ ,మాజీ సర్పంచ్ పిట్టల వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, నాయకులు విష్ణు, ప్రవీణ్, వేల్పుల రాజు, సుధీర్ ,కమలాకర్ ,ప్రశాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

**- విద్యార్థులకు లౌడ్ రీడ్ ద్వారా పాఠాలు నేర్పించాలి**
**- బీద కుటుంబం విద్యార్థులకు చదువుతూనే పేదరికం పోయి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.**
**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక)భువనగిరి పట్టణంలోని బీచ్ మహిళ హై స్కూల్లో జరుగుతున్న టీచర్స్ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించి టీచర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారికి మంచిగా అర్థం అయ్యే విధంగా బోధన అందించాలన్నారు.పేద విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి వారి జీవితాల్లో వెలుగులు కురిపిస్తే విద్యార్థులకు అంతకమించినది ఇంకొకటి ఉండదన్నారు టీచర్లు విద్యార్థులకు మంచి చదువు అందిస్తే ఉన్నత స్థాయికి వెళ్లడం ద్వారా పేదరికం తొలగి పోతుందన్నారు.తర తరాల తల రాతలు మార్చేది చదువు ఒక్కటే అని,విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లౌడ్ రీడ్ ద్వారా టీచర్లు పాఠాలు చెప్పి ఒకటికి రెండుసార్లు వ్రాయించాలన్నారు.విద్యార్థులకు స్లిప్ టెస్ట్ లు పెట్టి అందులో వెనుకబడిన వారిని కేటగిరి వైజ్ గా తీసుకొని వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి పాస్ అయ్యే విధంగా టీచర్లు చర్య తీసుకోవాలన్నారు.విద్యార్థులకు మంచి విద్యను అందించి వారి జీవితానికి అండగా నిలవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో టీచర్లు సంబంధిత ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 34వ, వర్ధంతి వేడుకల

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన, రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య పాల్గొని, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ఈ దేశ సార్వభౌమ్యన్ని ప్రపంచానికి చాటి చెప్పారని, రాజీవ్ గాంధీ హాయంలోనే అధునాతనమైన ఐటీ ఇండస్ట్రీలో దేశంలో సరికొత్త సంస్కరణలో తీసుకొచ్చారని, ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి, డిసిసి జనరల్ సెక్రెటరీ బానోత్ రూప్ సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన



జంపయ్య, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ బొల్లు రమేష్, మండల నాయకులు బీట్ల శ్రీనివాస్, సతీష్, సోలం వెంకన్న, కుమార్, గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజ్, సిద్ధమైన లక్ష్మీనారాయణ, మల్లెల లక్ష్మణ్, తేజవత్ దేశ్య నాయక్, బిక్షపతి. మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

తల్లాడ: తెలంగాణ పత్రిక మే బి21గత రెండు రోజులుగా వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని కూలింగ్ ఉన్నందున ఉపాధి హామీ పనులు వాగులు మరియు కాలువలు మరియు రైతుల యొక్క పంట కాలువలు పూడిక తీయుట జోరుగా సాగింది. బుధవారం మంగాపురం గ్రామంలో కూలీల యొక్క పనితీరు మునుపటి కన్నా జోరుగా సాగింది కూలీలందరూ తమకు ఇచ్చినటువంటి వర్కును విజయవంతంగా పూర్తి చేశారు ఇలాగే కూలింగ్ ఉంటే మనసు ఆహ్లాదకరంగా ఉందని తెలియజేశారు..





# ఉద్యోగం ఒకటి.. విధి నిర్వహణ మరొకటి..?



మొదటి పేజీ తరువాయి

**తెలంగాణ పత్రిక అశ్వారావుపేట:** అదొక జిల్లా సివిల్ సప్లై శాఖ కార్యాలయం. అటువంటి ఆఫీస్ నందు ఓ అధికారి హోదాను మరిచి ఉన్నత స్థాయి అధికారి లా ఆధిపత్యం చాలా ఇస్తూ రెండు మండలాలను సైతం శాసిస్తున్నాడు. సీనియర్ అసిస్టెంట్ సివిల్ సప్లై కార్యాలయం నందు విధులు కొనసాగించాలి కానీ పూర్తి విరోధంగా ఉన్నత స్థాయి అధికారుల అండదండలతోనే తమ శాఖకు సంబంధించిన పై స్థాయి అధికారికి కానుకలు సరఫరా చేస్తూ వారి మెపుపొంది దర్జాగా రెండు మండలాలకు డిప్యూటీ సివిల్ సప్లై అధికారిగా చలామణి అవుతూ కేసు నమోదు చేస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ అధికారుల వద్ద గౌరవాన్ని పొందుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకరి విధులలో దర్జాగా కార్యక్రమాలు కొనసాగిస్తున్న అది తప్పని తనుకు తెలిసినప్పటికీ భారీ స్థాయిలో కాసులను కూడబెట్టుకునేందుకు ఆ అధికారి అక్రమ రహదారిని ఎంచుకొని ఇటువంటి కార్యక్రమాలను అదేచ్ఛగా కొనసాగిస్తున్నట్లు యా వత్తు ప్రజానీకం కోడైకోస్తున్నారు. దీంతో జిల్లా సివిల్ సప్లై శాఖకు సంబంధించిన కార్యాలయం అంతా మాయాజాలమేనని నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలో ప్రజల్లో సైతం భారీ స్థాయిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. గత 8 నెలలుగా రెండు మండలాల్లో అంతులేని అవినీతికి పాల్పడినట్లు విశ్వసనీయ సమాచారం. డిప్యూటీ సివిల్ సప్లై అధికారిగా చలామణి అవుతూ ఇటు ధాన్యం కొనుగోలు కేంద్రాలే కాకుండా మిల్లర్లు చివరికి లారీ సప్లై చేసే కాంట్రాక్టర్ల వద్ద సైతం ములకతై భారీ స్థాయిలో సొమ్ము




చేసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

**పేరుకే సీనియర్ అసిస్టెంట్ విధులు మాత్రం డిప్యూటీ సివిల్ సప్లై అధికారి!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట రెవెన్యూ కార్యాలయంలో ఓ సీనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహణలో భాగంగా 24 జులై 2024 సంవత్సరంలో బదిలీ కావడం జరిగింది. తదుపరి జిల్లా హెడ్ క్వార్టర్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ విధులకు జాయిన్ కావటం జరిగింది. డిటి సివిల్ సప్లై అధికారిక అవతారమెత్తి 4.నెలలు క్రింద సివిల్ సప్లై అధికారిగా చలామణి అవతారమెత్తి విధులు నిర్వహించాటీ జరిగింది. అట్టి ప్రదేశమునకు మరో ఉద్యోగి ప్రమోషన్ ద్వారా ఇల్లందు స్థానాన్ని భర్తీ చేయడంతో సదర ఉద్యోగి మరల జిల్లా కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించడం జరిగింది ఇదంతా ఒక కోణం అయితే మరో కోణం పరిశీలన చేస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హెడ్ క్వార్టర్ కార్యాలయం నందు(ఏఎస్ ఓ)అసిస్టెంట్ సివిల్ సప్లై అధికారిగా ఓ ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వహించటం జరుగుతుంది. ఇటువంటి ఉద్యోగి పై అధికారి అయిన డిస్టిక్ సివిల్ సప్లై అధికారి వద్ద అశ్వరావుపేట నుండి వెళ్లిన సదరు ఉద్యోగి అనేక రకాలుగా కానుకలు సమర్పించుకోవడంతో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పక్కనపెట్టి అసిస్టెంట్ డిటి సివిల్ సప్లైఆఫీసర్ గా అవతారం ఎత్తాడు. దీంతో సదరు ఉద్యోగికి ఇంకేముంది కాసుల పండగే పండగ.

**సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగుపై 2023 లోనే కేసు ఆపై విచారణ!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగు ఒక భూమి వివాదంలో 40 లక్షల రూపాయలను భూమి యాజమాన్యం వద్ద డిమాండ్ చేసిన విషయంలో నేటికీ అట్టి కేసు జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు ఆర్డీవో కార్యాలయం నందు నందు కొనసాగుతూనే ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇట్టి కేసు ఇంకా పెండింగ్లో ఉన్నట్లు సమాచారం.

ఇటువంటి కేసును విచారించకుండా ఉండేందుకు అన్ని రకాలుగా విష ప్రయత్నాలు కొనసాగించి కొనసాగకుండా ఉండేందుకు కొందరు అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు ఇచ్చి సదరు ఉద్యోగి తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నట్లు భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఇటువంటి కేసులో నిర్ధారణ జరిగినట్లయితే సదర ప్రభుత్వ ఉద్యోగి విధులు నుండి శాశ్వతంగా బహిష్కరణ జరుగుతుందని భయపడిన సదర ఉద్యోగి ఓ అధికారికి భారీ స్థాయిలో కానుకలు సమర్పించుకున్నట్లు విశ్వసనీయ సమాచారాలు.

**రెండు మండలాలకి డి టి సివిల్ సప్లై విధులు నిర్వహణ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నుండి జిల్లాలోని ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా వెళ్లిన సదర ప్రభుత్వ ఉద్యోగి మరలా జిల్లా కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గానే విధులకు హాజరవ్వడం జరిగింది. కానీ ఉన్నత అధికారులు కోసమా ! లేక తమ ప్రయోజనం కోసమో ! తెలియదు కానీ కాసులు కోసం అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ గా అవతారమెత్తి దమ్మపేట మరియు అశ్వారావుపేట మండలాల్లోని సివిల్ సప్లై అధికారిగా చలామణి అవుతూ ఇంధనం నిలవలు అనగా గ్యాస్ సిలిండర్ల దుకాణాలు, రేషన్ షాపులు, రేషన్ బియ్యాన్ని పట్టుకునే బాధ్యత, కేసులు నమోదు చేసే కార్యక్రమాల తో పాటు వివిధ కార్యక్రమాలకు యదేచ్ఛగా వాహనాల్లో తరలి వెళ్లి చలామణి అవటం సివిల్ సప్లై శాఖ అంతా మాయల మాంత్రికుడు మాయాజాలాల తో నడుస్తుందని తేటతెల్లమవుతుంది.

**సీనియర్ అసిస్టెంట్ సివిల్ సప్లై విధులు చేయొచ్చా !?**

ప్రభుత్వం నిబంధన ప్రకారం ఒక వ్యక్తి మరో వ్యక్తి ఉద్యోగాలు గాని విధి నిర్వహణలో గాని చేసినట్లయితే శిక్షాహర్హులుగా ప్రకటిస్తుంది ప్రభుత్వం ఓ బాధిత రహితమైన సదరు ప్రభుత్వ ఉద్యోగి కిందిస్థాయి ఉద్యోగాన్ని వదిలేసి కాసులకు కక్కుర్తి పడి పై స్థాయి ఉద్యోగంలో చేరి యదేచ్ఛగా 8 నెలలు సివిల్సప్లై అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆ అధికారి మాయాజాలానికి జిల్లా స్థాయి అధికారులు సైతం మాయలో పడినట్లు తెలుస్తుంది. నిజానికి సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగం కేవలం ఆఫీసుకు మాత్రమే పరిమితి. ఇటువంటి ఉద్యోగి విధి నిర్వహణలో బయట కనిపించిన వేరే ఉద్యోగం చెప్పి వసూళ్లకు పాల్పడిన విధి నిర్వహణను చేస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టులుపెట్టిన నేరంగా పరిగణన తీసుకొనినేరుగా జైలుకు పంపే అవకాశం ఉన్నప్పటికీ ఓ సీనియర్ అసిస్టెంట్ మాయాజాలంలో పడ్డ జిల్లా యంత్రాంగం ఏమనుకోవాలి ఈ ప్రజానీకానికి తెలియాలంటూ యావత్తు జిల్లా మొత్తం అధికార యంత్రంగా నిర్లక్ష్యాన్ని తప్పుపడుతుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి ఉద్యోగిని పూర్తిస్థాయిలో విధుల నుంచి బహిష్కరించాలని గత ఎనిమిది నెలల నుండి రెండు మండలాలలో లక్షల రూపాయలు వసూలు చేసిన సొమ్మును రికవర్ చేసి శాశ్వతంగా విధులు చెయ్యాలని అలాగే సదర ఉద్యోగికి ఎటువంటి ప్రమోషన్ కానీ ఉత్తర్వులు కానీ లేకుండా డిటి సివిల్ సప్లై అధికారిగా కొనసాగుతున్న అధికారిపై చర్యలు చేపట్టాలంటే జిల్లా ప్రజలు కలెక్టర్ ని వేడుకుంటున్నారు.

*ఇట్టి విషయంపై జిల్లా డిస్టిక్ సివిల్ సప్లై అధికారి రుక్మిణి చరవాణి ద్వారా వివరణ కోరగా తమ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నది కేవలం ఒక్క మహిళ ఉద్యోగి మాత్రమే అని అది కూడా అరుణా దేవి మాత్రమే విధులు నిర్వహిస్తుందని ఆ డిటి సివిల్ సప్లై అధికారిగా వరదరాజు ప్రస్తుతం వీధిలో కొనసాగుతున్నారని డిటిసివిల్ సప్లై అధికారిగా ప్రభాకర్ రావు సైతం కొనసాగుతున్నారని అట్టివారిని జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం జరుగుతుందని విధి నిర్వహణలో భాగంగా దమ్మపేట అశ్వరావుపేట మండలాలలో విధులు నిర్వహించడం జరుగుతుంది తెలిపారు ఇట్టి నిర్వహణలో ఎటువంటి కేసులైన నమోదు జరిగినట్లయితే ప్రభాకర్ రావు బదులు వరదరాజులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు కానీ ఒక్క కార్యాలయంలో ఒక్క ఉద్యోగం లో ఇరువురు విధినిర్వాహనాలు చేయటం రాజ్యాంగం విరోధంగా ఉన్నప్పటికీ డిస్టిక్ సివిల్ సప్లై రూపిని అధికారి ఇద్దరు పని చేయటం తెలపటం అటహాసంగా ఉందంటూ ప్రజల సైతం హేళన చేసే పరిస్థితి కనిపిస్తుంది అలాగే డి టి సివిల్ సప్లై అధికారి విధి నిర్వహణలో కేసులు నమోదు జరిగే సమయంలో కచ్చితంగా సివిల్ సప్లై అధికారి మాత్రమే కేసులు సేకరణ విధానం గాని నమోదు చేసే కార్యక్రమం గానీ జరుగుతాయని సీనియర్ అసిస్టెంట్ ఇటువంటి కార్యక్రమాలు చేయటం పూర్తిగా నిషేధమని ఓ సీనియర్ సివిల్ సప్లై అధికారికి తెలిసిన తెలినట్టు మాట్లాడటం ప్రజలను వింత సంఘటన కోల్పోతుంది ఏది ఏమైనా ఇటువంటి నమ్మలేని నిజాలను పై స్థాయి అధికారులు చెబితే ప్రజలు నమ్మాల్సిందే!*

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - వర్షాలు పడక ముందే గృహప్రవేశాలు
## - అధికారులకు ఆదేశాలు జారీ -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక, నల్లగొండ మే 21: కనగల్లు మండలం తేలకంటి గూడెం లో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులు వర్షాకాలంలోపు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె తేలకంటి గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని తనిఖీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఈ సంవత్సరం జనవరి 26 న కనగల్ మండలం, తేలకంటి గూడెం లోని ఇండ్లు లేని 107 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఇందులో 71 ఇండ్లు గ్రౌండ్ కాగా , ప్రస్తుతం 48 ఇండ్లు బేస్మెంట్ స్థాయిలో ,రెండు రూఫ్ స్థాయిలో ఉన్నాయి .44 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు బిల్లుల చెల్లింపులు చేయడం జరిగింది.ఇండ్లను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంజూరైన అన్ని ఇండ్ల నిర్మాణాలన్నింటిని వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా

పలువురు లబ్ధిదారులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ సంవత్సరాలనుం డి గుడిసెల్లో జీవిస్తున్న తమకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడమే కాకుండా, ఇంత త్వరగా ఇండ్లు కట్టించి ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఇందుకుగాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి ,జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, తదితరులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ కృషితోనే సాంకేతిక విప్లవం: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 21: దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ శ్రీరాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్, రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహా నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ,వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటాం అని అన్నారు.. ఆ మహా నేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్,దైద గిరి, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచ్లుఎంపీటీసీలు జడ్పీటీసీ లు కౌన్సిలర్స్ ఇంచార్జ్లు, గ్రామశాఖ, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 30 రోజులలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

***పెట్టుబడి లేని నిరుపేదలకు స్వయం మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం మంజూరు***

***వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహంలో జరుపుకోవాలీ***

***తంగళ్ళపల్లి మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు పంపిణీ చేసిన కలెక్టర్***



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక మే21: ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు 30 రోజులు లోగా ప్రారంభించీ వచ్చే దసరా దీపావళి పండుగలు నూతన గృహములలో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లబ్ధిదారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ తంగళ్ళపల్లి మండలం లో రెండో విడత క్రింద 500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కేకే మహేందర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ..ఎల్లారెడ్డిపేట మండలంలో రెండో విడత కింద 500లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగాఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని,నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. మండలంలో ఉన్న 23 గ్రామాలకు ఇసుక రీచ్ లను అలాట్ చేశామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.

నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుంటూ సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి షరీఫుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపా రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నరసింగం, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తాసిల్దార్ జయంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక కథనానికి స్పందన

# డ్రైనేజీని క్లీన్ చేయించిన మునిసిపల్ అధికారులు



బుధవారం డ్రైనేజీని క్లీన్ చేసిన మున్సిపల్ సిబ్బంది

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) : జగిత్యాల పట్టణ కేంద్రంలో గల 16వ వార్డులో ఉన్న డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారిందని దీనిని కొందరు కాంట్రాక్టర్లు వాళ్ల అవసరాల కోసం డ్రైనేజీని ఇష్టానుసారంగా పూడ్చడం వల్ల మురికి నీరంతా అక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, దీనితో పందులు స్వైర విహారం చేస్తున్నాయని, తెలంగాణ పత్రికలో కథనం ప్రచురించడం జరిగింది.తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు బుధవారం పూడ్చేసిన డ్రైనేజీని మునిసిపల్ సిబ్బందితో క్లీన్ చేయించడం జరిగింది.దీనితో ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాస్తున్న పూడ్చివేసిన డ్రైనేజీని తీయించడం పట్ల 16వ వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ తెలంగాణ పత్రిక ఇలానే ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాయాలని తెలియజేశారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

జగిత్యాల పట్టణంలో అస్తవ్యస్తంగా

డ్రైనేజీ వ్యవస్థ...

పందుల సంచారం..
దోమల బెడద...
తీవ్ర ఇబ్బందులు పడుతున్న
16 వార్డ్ ప్రజలు..

మంగళవారం కథనాన్ని ప్రచురించిన తెలంగాణ పత్రిక

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

# వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



## -ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

తెలంగాణ పత్రిక: ఖమ్మం స్టాపర్ /వైరా మే 21శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం బుధవారం అష్ణగుర్తి గ్రామంలో నిర్వహించారు ముఖ్య అతిథి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధినేత మల్లు నందిని హాజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.వేద పండితులు పూజారులు, అర్చకులు వేదమంత్రాలు నడుము విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేశారు. ఈ మహోత్సవంలో మల్లు నందిని ప్రత్యేక పూజలు చేశారు. కోదండ రామాలయం దేవస్థానంలో 18 అడుగుల ఏకశిల అభయాంజనేయ స్వామికి భక్తులు పూజలు చేశారు.అనంతరం పూజారులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామంలోని ఆడబిడ్డలు, చుట్టుపక్కల బంధువులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే సర్వతో ముఖాభివృద్ధి...

## - కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ.
## - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతో భివృద్ధి సాధిస్తుందని మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు. పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన 503 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనాలి

## - బీజేపీ మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 21రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రతి ఏడాది కరీంనగర్ నడిబొడ్డున నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర ఈసారి మరో శకానికి నాంది పలికేలా ఉండాలంటే హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు గడప గడప నుండి లక్షలాదిగా తరలివచ్చి ఈ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసి "పహల్గాం మృతులకు అంకితం" చేసే విధంగా ఉండాలంటే ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ హిందూ ఏక్తా యాత్ర గురువారం రోజున సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లో ప్రారంభమవుతుందని ఈ హిందూ ఏక్తా యాత్రకు మండలం నుండి వేలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని తెలిపారు ఈ యాత్ర విజయవంతంతో దేశంలో ఉంటూ, దేశానికి వ్యతిరేకంగా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద దేశాలకు వంతపాడుతున్న అర్బన్ నక్సల్స్ అనే దేశద్రోహులకు గుణపాఠం చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగాలంటే ప్రతి హిందువు



ప్రతి గడప గడప నుండి తరలిరావాలని కోరారు. ముఖ్యంగా ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం చేసేలా, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండబోతోందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుండా పాల్గొని యాత్రను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ పిలుపునిచ్చారు.

# నామినేషన్ల స్వీకరణ



గుండాల, తెలంగాణ పత్రిక: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పిసిసి పర్యవేక్షకులు ధన్వంతరి,పులి అనిల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి మండల పార్టీ అధ్యక్ష పదవికి 22 నామినేషన్లు, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పదవికి 3 నామినేషన్లు మొత్తం 25 నామినేషన్ లు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రా%శీ% రెడ్డి,ద్యాప కృష్ణారెడ్డి,బండారి వెంకటేష్,ఇమ్మడి దశరథ,పొన్నగాని నారాయణ,జోగు రమేష్,కెమిడి రవికుమార్,కొర్న నరేష్,అన్నెపర్తి యాదగిరి,కోడపర్తి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల పునరుద్ధరణకు పాటుపడిన మరాఠా యోధురాలు రాణి అహల్యాబాయ్ హోల్కర్

## - బిజెపి రాష్ట్ర నాయకురాలు నాగ పరిమళ

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రం లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో లోకమాత అహల్య భాయి హోల్కర్ 300 జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు అహల్య భాయ్ హోల్కర్ రాష్ట్ర సమన్వయకర్త నాగ పరిమళ మాట్లాడుతూ మరాఠా రాజవంశానికి చెందిన రాణి అహల్య బాయి తన పదవ యేట మరాఠ్వాడ సర్దార్లలో ప్రముఖుడైన మల్కర్ రావు హోల్కర్ కుమారుడు ఖండే రావు హోల్కర్ తో వివాహం జరిగిన కొంతకాలానికే భర్త యుద్ధంలో మృతి చెందడంతో సతీసహగమనానికి సిద్ధమైన అహల్యబాయిని మామ మల్కర్ రావ్ అడ్డుకొని యుద్ధ విద్య, రాజనీతి, పరిపాలనలో శిక్షణను ఇచ్చాడని తదనంతరం కొంతకాలానికి మామ మల్కన్ రావు మరియు ఏకైక కుమారుడు మాలోజీ మృతి చెందడంతో ఇండోర్ రాజ్య పాలనా బాధ్యతలను అహల్యబాయ్ చేపట్టారని వివరించారు. అహల్యబాయి ఇండోర్ రాజ్య పాలన చేపట్టడం పట్ల మారాఠ్వాడి సర్దార్లు అభ్యర్థన చెప్పినప్పటిక నాటి పిష్వా మాధవరావు అండతో 1967 నుంచి 1979 వరకు పాలించారని సమయంలో దేశంలో ముస్లిం రాజుల ఆగడాలకు బెంబేలెత్తిన ప్రజలు మరణించడం లేదా మతాన్ని మార్చుకోవడం జరిగిందనిదేవాలయాలను మసీదులుగా మారుస్తున్న కాలంలో రాణి అహల్యబాయ్ తన సంస్థానం నుండి వచ్చిన ఆదాయంతో దేశంలో అనేక సంస్థానాలలో హిందూ దేవాలయాలను నిర్మించారని స్వతహాగా శివుని భక్తురాలైన అహల్యవాయి సేవకు దానధర్మాలకు మారుపేరుగా నిలిచారని ముస్లిం రాజుల దాడులతో శిథిలమైన కాశీ,ద్వారక, మధుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్, కృష్ణేశ్వర్ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించారని ఆమె చేసిన సేవలకు భారత ప్రభుత్వం రాణి అల్యాబాయ్ హోల్కర్ పేరిట స్త్రీ శక్తి పురస్కారాన్ని మొదలుపెట్టారని ఇండోర్ విమానాశ్రయానికి రాణి అహల్యబాయ్ హోల్కర్ అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేశారని వారు చేసిన సేవలు భవిష్యత్ తరాలు కూడా గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికారు ప్రతినిధి బి.శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ, జిల్లా నాయకులు సుమిత్రమ్మ, బండారు కుమారస్వామి, ఎ.సీతారాములు, విష్ణువర్ధన్ రెడ్డి, పెద్దిరాజు, మనివర్ధన్ సాగర్, బోయల రాము, కదిరే మధు, అశ్విని, రాధ, వారణాసి కల్పన ఎండి ఖలీల్, రాఘవేందర్ గౌడ్, రవి నాయక్, ప్రవీణ్ కుమార్, కవిత సూగురు, లక్ష్మి, సరోజ, రాజశేఖర్ గౌడ్, నవీన్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

గార్ల మే 21 (తెలంగాణ పత్రిక): జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించి పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఆఫీస్ బేరర్స్ మండల బాధ్యత సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు మండ రాజన్న అధ్యక్షతన గార్ల మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఉపాధి చట్టానికి కేటాయింపులు స్తంభించిపోయాయి సబ్సిడీలకు కోతలు విధించారు అందరికీ అందరికీ ఆహార భద్రత గ్రామీణ కుటుంబాలకు ఆహార నిత్యవసర నిత్యవసరాలు అందించడానికి ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలి పంపిణీ వ్యక్తికి 10 కిలోలు పెంచాలని నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని అరులైన వాళ్లందరికీ రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధిలో నెల 15 రోజుల నుండి పనిచేసిన కూలీలకు వేతనాలు ఇవ్వకుండా ఉపాధి కూలీలను ఇబ్బందుల గురి చేస్తున్నారని వెంటనే వేతనాలు చెల్లించాలని కొత్తగా జాబ్ కార్డులు ఇచ్చి పని కల్పించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎంపికైన లబ్ధిదారులకు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించి ప్లే సిప్స్ ఇచ్చి వారం వారం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి అలవాల వీరయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు మంచినీరు టెంటు ప్రాథమిక కిట్టు పని పరికరాలు అందించాలని కోరారు ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికై మే 30న జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టినట్లు జిల్లా నలుమూల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీల హాజరుకావాలని కోరారు ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, గోడిశాల వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి వంగూరు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు లింగోజ్ బ్రహ్మచారి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో చదువు ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు...

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి..

హుజురాబాద్ మే 21 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మండల కేంద్రంలోని కోరపల్లి గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో బుధవారం అంగన్వాడి బడి బాటను, ఇంటింటి తిరుగుతూ ప్రారంభించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ జి రమాదేవి, ఎన్జీవో నితీష్ మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు, తల్లులకు వరాలుగా మారాయని, అంగన్వాడీ కేంద్రాల్లో చదువు ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంరక్షణలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, లబ్ధిదారులకు పౌష్టికాహారమైన పాలు, గ్రుడ్లు, బాలామృతం, కురుకురే ల వంటి నాణ్యమైన పదార్థాలను అందిస్తూ, రెండున్నర సంవత్సరాల వయసు కలిగిన పిల్లల నుండి ఆరు



సంవత్సరాలు కలిగిన పిల్లలకు ఆటపాటలతో కూడిన, చదువును నేర్పిస్తూ, అలనా పాలన కేంద్రాలుగా వర్ధిల్లుతూ, ప్రశంసలు పొందుతున్న అంగన్వాడి కేంద్రాలకు పంపించి జ్ఞానవంతులుగా



తయారు చేయడానికి తల్లిదండ్రులుగా మీ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ అంగన్వాడి బడిబాటలో ఐసిడిఎస్ సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు భాగ్య, రమ, తిరుమల, రజిత, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి పడకుండా విద్యాభివృద్ధికి శిక్షణ దోహదం

## - ఎంఈఓ చందా రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక)విద్యార్థులపై మానసిక ఒత్తిడి పడకుండా విజ్ఞానాభివృద్ధికి శిక్షణ దోద పడుతుందని ఉపాధ్యాయులే కీలక పాత్ర వహించాలని రాజాపేట మండల విద్యాధికారి చందా రమేష్ పిలుపునిచ్చారు.బుధవారం రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు 2వ, రోజు శిక్షణ కార్యక్రమం లో శిక్షణ కోర్సు డైరెక్టర్ విద్యాధికారి చందా రమేష్ పాల్గొని ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు.మాతృభాష,గణిత,ఆంగ్లంలోని శిక్షణ మెలకువలను ప్రాథమిక విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరికి రావాలన్నారు.అక్షరలక్ష్యం సాధనకు ప్రతి ఉపాధ్యాయు డు బాధ్యత తో భోధనభ్యసన ప్రక్రియలతో పిల్లలకు మెరుగైన విద్య అందించాలని కోరారు.సహజవాతావరణంలో విస్తృత విజ్ఞానాభివృద్ధికి అద్భుతమైన ప్రయత్నమే శిక్షణ అన్నారు. తెలుగు, గణితం, ఆంగ్లం తో మారుతున్న విజ్ఞాన పోకడల ను అనుసరించి విద్యాభోధన చేయాలనీ ఉపాధ్యాయులను 2 గ్రూపులు గా విభజించి తెలుగు,గణితంలలో శిక్షణ టైం టేబుల్ ప్రకారం నిర్వహించడం పట్ల అభినందించారు.ఈ సందర్భంగా తెలుగు లో పఠనము లేఖనం గణితం మెలకువలు ఆహ్లాదకరమైన వాతావరణంలో శిక్షణ జరిగింది.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు గా నమిల భరత్ కుమార్, కరుణాకర్, మహేందర్,భాస్కర్, నరేష్,సరిత, శ్రీధర్,రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని

# ప్రభుత్వం కొనుగోలు చేయాలి...

## మార్కెట్ ను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం..

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు



నర్సంపేట మే 21 (తెలంగాణ పత్రిక): అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రలలో కాంటలు పెంచి తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు అన్నారు. ఈరోజు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ ను సందర్శించడం జరిగింది నర్సంపేట మార్కెట్లో ధాన్యం రైతులను కలుసుకొని మాట్లాడటం జరిగింది నర్సంపేట మార్కెట్లో ధాన్యం సరిపడ కాంటాలు పెట్టకపోవడం పెట్టిన ధాన్యాన్ని వెంటనే షిఫ్ట్ చేయకపోవడం వలన మందకోడీగా కాంటాలు జరుగుతున్నట్లు రైతులు రైతు సంఘం నేతలతోని వాపోయారు. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ... బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల వస్తున్న అకాల వర్షాలకు జిల్లాలోని వేలాది ఎకరాలలో రైతాంగము వరి పంట నూర్పిడి చేసి కల్లాలు తీసుకొచ్చి అమ్ముకోవడం కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ఖరీద్ దార్లు బార్దాన్ సప్లై చేయక కాంటాలు సక్రమంగా పెట్టకపోవడం వల్ల సుమారుగా రెండు వారాల నుంచి కల్లాల మీద ధాన్యాన్ని పోసుకొని రైతులు ఎదురుచూస్తున్నారు ఈ క్రమంలో వర్షాలు రావడంతో కల్లాల మీద ధాన్యాన్ని తడవకుండా కాపాడుకునే ఏర్పాట్లు లేకపోవడం వలన వర్షానికి దాన్యం తడిసి ముద్దయిందని దీనివలన రైతాంగము ఎం చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నిండా మునిగే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు కావున ప్రభుత్వము మంత్రులు చెబుతున్నట్టుగా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడమే కాకుండా బోనస్ కూడా రైతాంగానికి చెల్లించాలని డిమాండ్ చేశారు అదే సందర్భంలో సమస్యను నర్సంపేట రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి చరవాణి ద్వారా తీసుకపోవడం జరిగింది రైతులు తీవ్రమైన అవస్థల్లో ఉంటే అధికారులు ఎవరూ పట్టించు పోకపోవడం చాలా దారుణమని అన్నారు ఆర్డిఓ వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చరవాణిలో రైస్ సంఘం నేతలకు హామీ ఇచ్చారు కానీ ఈరోజు వాతావరణం చూస్తే వర్షాలు తగ్గుముఖం పట్టే పరిస్థితి కనిపించట్లేదు కావున అధికారులు వెంటనే రైతుల వద్దకు వెళ్లి ఆందోళన చెందవద్దని తడిసిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని రైతాంగానికి భద్రత ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి రై సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కోరబోయిన కుమార్ స్వామి సిపిఎం నర్సంపేట పట్టణ కార్యదర్శి హనుమకొండ శ్రీధర్ గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ కుక్కల సతీష్ గడ్డమీద బాలకృష్ణ కలకోట్ల అనిల్ దాసరి నరేష్ జెట్టి రాజు జగన్నాథం కార్తీక్ జాటోద్ వీరన్న కందికొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయాన్ని పండుగ చేసిన నేత కేసీఆర్

## కాంగ్రెస్ కుట్రలను తెలంగాణ సమాజం నమ్మదు

### - కాంగ్రెస్ ప్రభుత్వం పై రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఫైర్



కథలాపూర్ తెలంగాణ పత్రిక మే 21:తెలంగాణ రాష్ట్ర ప్రజల వ్యవసాయం పైన ప్రజలు మట్టిని నమ్ముకొని జీవిస్తున్న ప్రజల మట్టి మనుషుల కష్టాలను తెలుసుకునే నాయకుడు కేసీఆర్ గారు..కాబట్టే వ్యవసాయాన్ని పండుగ చేసి..రైతుకు కుడిభుజంగా నిలిచాడు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఆ మహానేతను లక్ష్యంగా చేసుకొని విచారణ పేరుతో ప్రస్తుత సర్కారు ఇబ్బంది పెట్టాలని చూస్తే తెలంగాణ మరోసారి మర్లబడడం ఖాయమని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలకు తెరలేపిందని,సర్కారు చేతకానితనాన్ని, పాలనా వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. పదేళ్లలో కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచారని, రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేశా రన్నారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణను కేసీఆర్ సస్యశ్యామలం చేశారని, రైతుల సాగునీటి గోస తీర్చేందుకు భగీరథుడిలా కంకణం కట్టుకున్నారన్నారు.తద్వారా తెలంగాణను ధాన్యాగారంగా మారిందని, దీనిని దేశంతోపాటు మిగతా దేశాలు మెచ్చుకున్నాయ న్నారు. కేసీఆర్ గుర్తులు చెరపాలనుకుంటే ఇంకా ఎదుగుతారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు కేసీఆర్ పాలననే గుర్తు చేసుకుంటున్నారని, రాష్ట్రానికి ఎవరు వచ్చినా ఇక్కడి కట్ట డాలను, జరిగిన అభివృద్ధికి, ఇందుకు కారణమైన కేసీఆర్ ను అందరూ గుర్తు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చేందుకు, కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ను ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డి విచారణ పేరుతో ఆయనకు నోటీసులు ఇస్తున్నారన్నారు. ఇంత చేసినందుకా కేసీఆర్ కు నోటీసులు అని, ముమ్మాటికీ కాంగ్రెస్ కక్ష సాధింపు నోటీసులుగానే పరిగణిస్తామన్నారు. ప్రజలు అన్నివేళలా కేసీఆర్ ఉన్నారు. ఆయనను అడ్డుకోవాలన్న ప్రతి ప్రయత్నం చివరికి ప్రజలే తిప్పికొడతారని హెచ్చరించారు.

## నేరేడుచర్ల గరిడేపల్లి పాలకవీడు మండలాల ఇసుక దందాల పట్ల తమ దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాం

### బిఆర్ఎస్ నియోజవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల :-మే 5 తెలంగాణ పత్రిక:నేరేడుచర్లలో జరుగుతున్న ఇసుక దందాల చూస్తుంటే సామాన్య, మధ్యతరగతి మనుషులకు కళ్ళు బైర్లు కబుతున్నాయని, తక్షణమే తమరు దృష్టి సారించి ఇసుక దందాలు అరికట్టాలని బీఆర్ఎస్ నియోజకవర్గం నాయకుడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ రాష్ట్ర పౌరసర శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు బుధవారం నాడు ఆయన మూసి పరివాహక ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను చూసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇల్లు కట్టేందుకు సుమారు లక్ష రూపాయలకు పైగా ఇసుకకే ఖర్చు కావడం చూస్తుంటే ఇల్లు కట్టుకోవాలన్న ఆలోచన సామాన్య మధ్య తరగతి ప్రజలు విరమించుకుంటున్నారు అని ఇది ఇందిరమ్మ పాలన అని ఇది ప్రజా పాలన అని రోజూ మంత్రులు ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్తున్నారే కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే అవినీతి అక్రమాలకు అంతే లేకుండా పోతుంది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఒకపక్క ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఎక్కువైందని మరోపక్క అధికారులు చేతికి అందినంత దోచుకుంటున్నారని ఇదెక్కడి ప్రజా పాలన అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం పోతే భవిష్యత్తులో ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని స్థానిక నాయకత్వానికి అర్థము అయినందున ఆయిన కాడికి దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇది మీ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హితవుపలికారు ఈదంతా ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలతో కలిసి ప్రత్యక్షంగా ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తామని అంతవరకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే అని ఆయన అన్నారు అయన తో పాటు బిఆర్ యస్ నాయకులు ఇంజమూరి రాజేష్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ హుస్సేన్ ఉన్నారు.

## సీతారామ కెనాల్ పెండింగ్

# భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు మరియు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం మరియు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, మరియు డి ఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ స్పెషల్ బస్సులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21(తెలంగాణ పత్రిక):యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో నుండి సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి ఎచ్ మురళీ కృష్ణ తెలిపారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు.యాదగిరిగుట్ట, భువనగిరి మరియు ఆలేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రతి 12 సంవత్సరాలకొకసారి జరిగే సరస్వతి పుష్కరాలకు శనివారం అనగా 24-05-2025 న యాదగిరిగుట్ట డిపో నుండి ఎక్స్ ప్రెస్ బస్సులు ఉదయం 5.00 గంటలకు యాదగిరిగుట్ట నుండి బయలుదేరి 5:30 గంటలకు భువనగిరి, 6:30 కు ఆలేరు నుండి బయలుదేరుతాయని ఆయన అన్నారు.ఈ పుష్కరాల ప్రత్యేక బస్సులకు మహాలక్ష్మి పథకం వర్తించదని ఆయన తెలిపారు. పెద్దలకు రూ! 900/- మరియు పిల్లలకు రూ! 500/- చొప్పున చార్జీ చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్ళే ప్రతి బస్సుకు 40 మంది, ప్రయాణికులు/ భక్తులు తప్పనిసరిగా ఉన్నచో పుష్కరాలు పూర్తి అయ్యేవరకు ప్రతి రోజూ బస్ సౌకర్యం ఉంటుందని ఆయన అన్నారు.సరస్వతి పుష్కరాలకు వెళ్ళే భక్తులు/ ప్రయాణికులు 1) సరస్వతి పుష్కర స్నానం2) కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం 3) ఘనపూర్ (ఘనేశ్వరాలయం) 4) రామప్ప 5) వేయి స్తంభాల గుడి 6) ఆలయం ప్రదేశాలు చూసే అవకాశం కలదని ఆయన అన్నారు. సరస్వతి పుష్కరాల ప్రత్యేక బస్ బుకింగ్ కొరకు పోన్ నెంబర్లు 891995 084, 7382836203,7382835016లి సంప్రదించాలని ఆయన కోరారు.

## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ కి 23 కోట్లు మంజూరు చేసినందుకు షబ్బీర్ అలీకి పాలాభిషేకం



కామారెడ్డి, మే 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గ సాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని గత ప్రభుత్వం తన పది సంవత్సరాల పాలనలో ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి పనులను శాశ్వతంగా ఆపేసింది. కాగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ యొక్క ప్రాజెక్టుకి 23.15 కోట్ల రూపాయలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగింది. ఇది నిజంగా కామారెడ్డి నియోజకవర్గ రైతుల సాగునీటి సమస్యను శాశ్వతంగా రూపుమాపి చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడే ఘట్టంఅపర భగీరథుడు మహమ్మద్ అలీ షబ్బీర్ జీవిత కాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్లనా చివరి శ్వాస వరకు దానికోసం పోరాడుతా. ప్రాజెక్టు పూర్తి చేసి కామారెడ్డి ప్రజల సాగునీటి సమస్యను శాశ్వతంగా రూపుమాపి రైతుల కళ్ళలో ఆనందం చూసినాకే నేను మరణిస్తా" అని చెప్పడం కామారెడ్డి నియోజకవర్గ రైతుల అభివృద్ధికి కంకణం కట్టుకున్న షబ్బీర్ అలీ ప్రజాసేవకు నిదర్శనం. మండల అధ్యక్షులు నౌసిలాల్ నాయక్ మాట్లాడుతూ ఈ యొక్క ప్రాజెక్టు కోసం 23.15 కోట్ల రూపాయలు మంజూరు చేయించడమే కాకుండా భూములు కోల్పోతున్న రైతులకి వెంటనే నష్టపరిహారం చెల్లించి ప్రాజెక్ట్ పనులను త్వరలోనే ప్రారంభిస్తారని తెలియజేయడం జరిగింది.భవిష్యత్తు తరాల బాగుకోసం ముందుచూపు అది సాధించడానికి ఒక సంపూర్ణ కార్యాచరణ శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారికే సాధ్యం. ఇలాంటి ఒక మహోన్నత వ్యక్తిత్వం గల నాయకునితో పని చేయడం నాలాంటి కార్యకర్తల అదృష్టవంతులు అన్నారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకుడు రాజా గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునావత్ గణేష్. నారా గౌడ్. సుదర్శన్. శ్రీనివాస్. రాజలింగం. గ్రామ యుత్ అధ్యక్షులు రమేష్ రెడ్డి. మోజ్యా నాయక్. రవి నాయక్. డాక్టర్ ధర్మాచారి. టెంపుల్ చైర్మన్ దేవయ్య. రామచంద్రం. బుజ్జాయా నాయక్. బన్ని నాయక్. రాజు నాయక్. శంకర్ నాయక్ ఎల్లయ్య నరసయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు ఎరువులు విత్తనాలకు కోదువ లేకుండా చూడాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, మే 21 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ , డిఆర్డిఓ ఏపీఓలతో సమీక్ష నిర్వహించడం జరిగింది సమీక్ష ప్రారంభిస్తూ వ్యవసాయ శాఖ చేస్తున్న పథకాలపై ఆరా తీయడం జరిగింది జిల్లా వ్యవసాయ అధికారి ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025 కు సంబంధించి వివరాలను కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది. జిల్లాలో దాదాపు 5 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వరి 318,000 ఎకరాల్లో సోయా 84000 ఎకరాల్లో ప్రతి 34,000 ఎకరాల్లో కంది 21 ఎకరాల్లో మక్కా 50,000 ఎకరాల్లో సాగు అవుతుందని అంచనా తో వాటికి సంబంధించిన విత్తనాలు అలాగే ఎరువులు పురుగుమందులు లభ్యత మరియు అవసరం అనే విషయాలపై కలెక్టర్ కి విన్నవించడం జరిగింది కలెక్టర్ రివ్యూ ప్రారంభిస్తూ విత్తనాలు అలాగే ఎరువులు సరిపడ అందుబాటులో ఉంచాలని అలాగే నకిలీ విత్తనాలు జిల్లాలో ఉండకుండా చూడాలని ,పోలీస్ శాఖ మరియు వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన టాస్కోర్స్ టీమ్స్ ప్రతిరోజు తనిఖీలు చేసి ఈ సీజన్లో ప్రత్యేకంగా ప్రతి ఎక్కువగా సాగు చేసే బిచ్కుంద డివిజన్లో ఎక్కువ తనిఖీలు చేపట్టి సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని జిల్లాను నకిలీ విత్తనరహిత జిల్లాగా ఉంచాలని నిర్దేశించడం జరిగింది. అలాగే రైతు బీమా గురించి కూడా రివ్యూ చేస్తూ రైతు బీమా పూర్ పెర్ఫార్మెన్స్ ఉన్న మండలాలు పెద్ద కొడప్గల్ డెత్ రికార్డింగ్ చేయదానికిఎక్కువ రోజులు ,డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయదానికి ఎక్కువ రోజులు అవడం వల్ల సంబంధిత డీటెయిల్స్ అడిగి పెర్ఫార్మన్స్ సరిగా లేకపోతే చర్యలు తీసుకోవాలని నిర్దేశించడం జరిగింది. అలాగే మొన్న మార్చి నుంచి ఇప్పటివరకు జరిగిన అధికవర్షాలు వడగళ్ల వనాల వలన పంట నష్టం వివరాలు కూడా అడిగి తెలుసుకోవడం జరిగింది. అవి జిల్లాలో 193 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని తెలియజేయగా అవి వాటి వివరాలు వచ్చిన వెంటనే చర్యలు చేపట్టాలని నిర్దేశించడం జరిగింది వ్యవసాయ శాఖ వ్యవసాయ శాఖ సమీక్ష ముగిసిన వెంటనే హార్టికల్చర్ కి సంబంధించి సమీక్షించారు ఈ సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ ఎంత విస్తీర్ణంలో సాగు చేయాలని టార్గెట్ ని మండలాల వారీగా విభజించి వ్యవసాయాధికారి, హార్టికల్చర్ అధికారి అలాగే హిందూస్థాని లివర్ కంపెనీ అధికారి ముగ్గురు సమన్వయంతో ఆ టార్గెట్ ని ఎచీవ్ కావాలనిఆయిల్ పామ్ మొక్కలు 3000 ఎకరాల్లో నాటే విధంగా చర్యలు తీసుకోవాలని దానిపై దిన నివేదికలు సమర్పించాలని ఆర్టికల్చర్ అధికారి ని ఆదేశించడం జరిగింది తర్వాత డిఆర్డిఓ గారి ద్వారా ఆర్టికల్చర్ మరియు ఎన్ఆర్ఈజీ అనుసంధానమైన పండ్ల తోటల పెంపకానికి ఉన్న పథకాల వివరాలు కూడా తెలియజేయడం జరిగింది ఇవన్నీ కూడా ఏపీఓ గారు , అగ్రికల్చర్ ఆఫీసర్ అలాగే ఆర్టికల్చర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే ఫామ్ పాండ్స్ మరియు బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ గురించి కూడా అగ్రికల్చర్ ఆఫీసర్స్ అలాగే %ఘ్రూాం% కూడా సమన్వయంతో రైతుల ఐడెంటిఫికేషన్ చేసి పని ప్రారంభించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా వ్యవసాయ అధికారి మరియు డిఆర్డిఓ గారు మరియు హార్టికల్చర్ అధికారి గారు వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్లు అగ్రికల్చర్ ఆఫీసర్లు హార్టికల్చర్ అధికారులు ఏపీవోలు హిందుస్థాన్ లివర్ కంపెనీ నిధులు పాల్గొన్నారు

## ఏసీబీ కి చిక్కిన గ్రామపంచాయతీ అవినీతి అధికారి



నిజామాబాద్ జిల్లా:మే 21, తెలంగాణ పత్రిక.నిజామాబాద్ రేంజ్ ఏసీబీ డి.ఎస్.పి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న గ్రామపంచాయతీ సెక్రటరీ. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ మండల పరిధిలోని గొట్టిముక్కల గ్రామపంచాయతీ సెక్రటరీ గంగామోహన్ లంచం తీసుకుంటుండగా బుధవారం మధ్యాహ్నం ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.గొట్టుముక్కల గ్రామానికి చెందిన ముప్పడి రాజేందర్ అనే వ్యక్తికి సంబంధించిన భూ వ్యవహారంలో రూ. మొదట 20,000 లంచం డిమాండ్ చేయగా మొదటి విడుతగా 18, వేలు ఇచ్చు టకు ఒప్పందం కుదిరింది ఇట్టి రూపాయలను తీసుకునే క్రమంలో ఏసీబీకి అడ్డంగా దొరికిపోయాడు, గ్రామపంచాయతీ అవినీతి అధికారి ప్రస్తుతం ఏసీబీ అధికారుల విచారణ కొనసాగుతుంది. ఇట్టి ఏసీబీ దాడిలో ఏసీబీ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, నగేష్, వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం:కాంగ్రెస్ పార్టీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మండల కేంద్రంలోని. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎల్లవేళల కృష్ణ మాట్లాడుతూ. బడుగు బలహీనల ఆశాజ్యోతి. ఎన్నో సంస్కారం ఉంది తీసుకొచ్చి ఒక రాష్ట్రాన్ని. ముందుండి నడిపిన మహనీయులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి. అలాంటి మహానుభావుని స్మరించుకోవడం కోసం. రాష్ట్ర ప్రజలందరూ ఈరోజు 34 వర్ధంతి సందర్భంగా. ఆయనకి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.

## ఈద్గాహ్ ప్రారంభోత్సవానికి హాజరయిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



తెలంగాణ దినపత్రిక మే 21: గుడిహత్నూర్ మండల కేంద్రంలో క్షితిలవస్థకు చేరిన ఈద్గాహ్ గురించి గుడిహత్నూర్ మైనారిటీ సభ్యులు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ దృష్టికి తీసుకొచ్చి నూతన ఈద్గాహ్ నిర్మించాలని కోరిన కోరికను మన్నించి తక్షణమే మాటిచ్చిన విధంగా ఈద్గాహ్ నిర్మించి ఈరోజు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ఈద్గాహ్ ను ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనారిటీ సభ్యులు గౌరవ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఈద్గాహ్ కొరకు స్థలం దానంగా అందించిన బాబు ఖాన్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ అభివృద్ధి చేయడం తన బాధ్యత అని అన్ని కులాల అభివృద్దే బీఆర్ఎస్ పార్టీ ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వేలేరు మే 21(తెలంగాణ పత్రిక):తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి అతడి మిత్రులు చలించిపోయారు.ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు నగదును సేకరించి మొత్తాన్ని మిత్రుడి తల్లిదండ్రులకు అందజేశారు.వివరాల్లోకి వెళ్తే వేలేరు మండలంలోని మల్లి కుదుర్ల గ్రామానికి చెందిన గుజ్జుల సంపత్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు.పదో తరగతి 2008 సంవత్సరానికి చెందిన బాల్యమిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూపాయలు 10వేలు సేకరించారు. ఆనగదును మంగళవారం రోజున స్నేహితుని తల్లిదండ్రులకు అందజేశారు.తమ బాల్యమిత్రుడు కుటుంబానికి ఆర్ధిక సాయం అందించిన వారిలో బాల్య మిత్రులు షేక్ ఫరీద్ అనిల్ నాగరాజు సతీష్ తదితర మిత్రులు ఉన్నారు.

## భార్యపై హత్యాయత్నం భర్తకు ఐదేళ్ల జైలు శిక్ష

### కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, మే 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన భర్తకు ఐదేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చిందని%శీ% కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్? చంద్ర తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. గాంధారి మండలం మర్లకుంట తండాకు చెందిన బాదావత్ స్వాతిని మాచారెడ్డికి చెందిన విస్లావత్ లచ్చిరాంతో వివాహం జరిపించారు. వీరికి ఒక కూతురు ఉంది. తాగుడుకు బానిసైన లచ్చిరాం స్వాతిని అదనపు కట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధించేవాడు. ఎన్నిసార్లు చెప్పినా పద్ధతి మార్చుకోకపోవడంతో తన కూతురిని తండ్రి ఇంటికి తీసుకెళ్లాడు. 2022 ఫిబ్రవరి 26న గాంధారికి టైలరింగ్ నిమిత్తం స్వాతి వెళ్లగా బైక్?పై వచ్చిన లచ్చిరాం కత్తితో దాడి చేయగా ఆమె ఎడమ చేయికి గాయమైంది. ఈ విషయమై తండ్రి తేజానాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా లచ్చిరాంను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. విచారించిన అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుమలత ముద్దాయికి ఐదేళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్పీ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మాజీ జెడ్పిటిసి

కామారెడ్డి ,మే 21, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కేంద్రంలో శుభం కన్వెన్షన్ హాల్ లో బో రెడ్డి మంజుల -బాపు రెడ్డి కుమార్తె నవిత రెడ్డి - సంతోష్ రెడ్డిల వి వాహం వైభావంగా జరిగింది. ఈ వివాహ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ దోమకొండ మాజీ జెడ్పిటీసీ తీగల తిరుమల్ గౌడ్ లు హాజరయ్యారు.నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో మన్నె సాయి రెడ్డి పాలకుర్తి శేఖర్, బొమ్మర శ్రీనివాస్, చిట్యాల రాజిరెడ్డి, బోరెడ్డి నాగరాజు రెడ్డి, డైరెక్టర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు భరోసాగా ప్రభుత్వ దవాఖానా

- ప్రైవేయిట్ హాస్పటల్ వద్దు ప్రభుత్వ హాస్పిటల్ ముద్దు- చరిత్ర సృష్టించిన జిల్లా హాస్పత్రి అంచెలు అంచెలుగా అరుదైన సర్జరీలు- క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్య బృందానికి అభినందనలు- - జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్







పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక) వైద్యరంగంలోజిల్లా ప్రభుత్వాసుపత్రి మరో చరిత్ర సృష్టించింది సూపరిండెంట్ డాక్టర్ కె శ్రీధర్ ఆధ్వర్యంలోవారి వైద్య బృందం మరో అరుదైన ఘనత సాధించింది.స్థానిక వివరాలకువెలితేజిల్లాసూపరిండెంట్ తెలిపిన వివరాల ప్రకారం గత 4 సంవత్సరాలుగా గర్భ సంచిలో ఉన్న కణతితోఇబ్బంది పడుతున్న మైనారిటీ మహిళకు.సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ వారి వైద్య బృందంమరోవైద్య మైలురాయిని అధిగమించింది.సుమారు(40) వయస్సుగల మహిళకు 2.5 కిలోల కణితిని విజయవంతంగా తొలగించి ఆమె ప్రాణాలను కాపాడి పునర్జన్మనిచ్చారు తద్వారాజిల్లా ప్రభుత్వ హాస్పిటల్స్ తన అధునాతన వైద్య సేవల్లో విశేష ఘనతను సాధించింది. రక్తహినత ఫిట్స్ ఉన్న డాక్టర్ అనసూయ, డాక్టర్ శ్రీధర్ డాక్టర్ షౌరయ్య శస్త్రచికిత్సా విజయవంతంగా నిర్వహించారని వారు తెలిపారు.క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా జిల్లాఆసుపత్రిలో నిర్వహించినందుకుగాను వైద్య బృందాన్ని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ అభినందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శస్త్రచికిత్సా పరంగా వైద్యులకు పెద్ద సవాల్గా నిలిచిందని ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడానికి అనేక విభాగాల మధ్య సమన్వయం, ఖచ్చితమైన ప్రణాళికతో వైద్య బృందం శస్త్ర చికిత్స చేసేందుకు ముందుకు వచ్చిందని.ప్రభుత్వ హాస్పిటల్ లో ఇలాంటి ఆరుదయినా శాస్త్ర చికిత్సలు ఆస్పత్రి డాక్టర్లు చేసి చూపారని దీనిని ప్రజలు గమనించాలని తెలిపారు ప్రభుత్వ దవాఖానాలు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగాఏమాత్రం తీసిపోవని ఈ సర్జరీతోచాటి వైద్యుల బృందం క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను సాహసోపేతంగానిర్వహించి అరుదైన రికార్డును సృష్టించారు.ఈ ఘనతను సాధించి రాష్ట్ర వైద్య రంగంలో సరికొత్త అధ్యాయాన్ని నమోదు చేసిందిజిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు మాత శిశు హాస్పిటల్లోవివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు,శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ ఒక ప్రకటనలో కోరారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్



అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సై ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో యువకుడు, గొర్రెలకాపరి మృతి



పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- మే 21. తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గుండెంగా గ్రామానికి చెందిన మైదం ప్రవీణ్ 28 సంవత్సరాలు గల యువకుడు గ్రామంలోని రైతు వేదిక నుండి నడిచి వెళుతున్న క్రమంలో, ఆ యువతునిపై అకస్మాత్తుగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, ఓటాయికి గ్రామానికి చెందిన, ఏశబోయిన చేరాలు గొర్ల కాపరి, గత కొద్ది నిమిషాల క్రితం పడిన పిడుగుపాటుకు తుది శ్వాస విడిచారు. వీరిరువురి మరణంతో, గుండెంగా, ఓటాయి గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నేడు కురుస్తున్న ఈ అకాల వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలతో మెలగాలని గ్రామాలలోని నాయకులు ప్రజలను కోరుచున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం



-గొప్ప మనసు చాటుకున్న బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్

మంచాల మే 21 (తెలంగాణ పత్రిక):-ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం చేసి బండలేమూర్ మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ తన గొప్ప మనసును చాటుకున్నారు.బండలేమూర్ గ్రామానికి చెందిన పాతులోత్ చాందీ,జామ్లా దంపతుల ఏకైక కుమార్తె పాతులోత్ సుజాత వివాహానికి మాజీ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 10,000/-రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.తమ కుమార్తె వివాహం అని తెలుసుకొని కుటుంబ పరిస్థితిని తెలుసుకొని కుటుంబ పెద్దగా భావించి తన వంతుగా ఆర్థిక సహాయం చేసినందుకు మంగ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ప్రతి ఆడపడుచు వివాహానికి తోడుగా ఉంటున్నందుకు రాబోయే రోజుల్లో కూడా ఇలాగే సాయం చేయాలని సహాయం చేసే గుణం వారికి ఆ భగవంతుడు పెంపొందించాలని ఆ భగవంతుని కొరారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కిషన్ నాయక్,మాజీ విద్యా కమిటీ చైర్మన్ రేఖ్య నాయక్,మాజీ వార్డు నెంబర్ అచ్చాలి,పాతులోత్ మోతి,బిచ్చి,సోనా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘన నివాళి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 21:వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ వల్లంపట్ల సీమోను ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు వలంపట్ల ప్రవీణ్, మెరుగు జానీ మాట్లాడుతూ భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని రాజీవ్ గాంధీని గుర్తు చేశారు.కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత, దేశంకోసం ప్రాణాన్ని త్యాగం చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.అనంతరం 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెరుగు దానయ్య,అవిరెండ్ల సతీష్, మెరుగు సతీష్,వెంకన్న, చిట్యాల చింటు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పై ప్రజావ్యతిరేకతను ఓర్వలేకనే కేసీఆర్ పై కుట్ర రాజకీయాలు

ఇల్లంతకుంట మే 21 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం పొత్తూర్ గ్రామంలో బుధవారం మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళతో భీడుభూములకు సాగునీళు ఇచ్చినందుకా..కేసీఆర్ పై కక్ష సాధింపు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ కు నోటీసులు ఇప్పించి పైశాచిక ఆనందం పొందుతున్నాడని.ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామా అని. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి కోటి ఎకరాలకు సాగునీలిచ్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాక మూడున్నర ఇళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షలాది ఎకరాల బీడు భూములకు సాగును అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి రాష్ట్ర సాధకుడు అయినటువంటి కెసిఆర్ ప్రతిష్టలు



దెబ్బతీయాలని కమిషన్ తో నోటీసులు ఇప్పించి శునకానందం పొందుతున్న టువంటి రేవంత్ రెడ్డి ముందు ముందు నీకు ఉంది ముసుళ్ల పండుగ అనే విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పోత్తూరు గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్ నాయకులు బండారి మహేష్,గుంటి మధు,సిద్ధం సాగర్,కోల రాజు తదితరులు పాల్గొన్నారు

## రేగళ్ల గ్రామంలో గత రెండు నెలలుగా నీటి ఎద్దటితో తీవ్ర. తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు.

కొత్తగూడెం ఆర్ సి మే 21 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని. రేగళ్ల గ్రామపంచాయతీలో. కనీసం తాగునీరు ఇంటి అవసరాలకునీరు రాకపోవడంతో మినరల్ వాటర్ డబ్బాలు కొనుగోలు చేసి ఇంటి అవసరాలకు సినిమా దుస్థితి ఏర్పడింది. అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియపరిచిన స్పందన లేకపోవడంతో సహనం కోల్పోయిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపైకి వచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ఓపక్క వేసవికాలం తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు పదేపదే చెబుతున్న ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా అధికారులు నమ్మకు నేరెత్తినట్టు వ్యవహరించడం జరుగుతుందని గ్రామస్తులు తెలియజేశారు. ఇక నాన్న ఈ గ్రామాన్ని సందర్శించి. ప్రజల సమస్యలను. నివారించే చర్యలు తీసుకోవాలని. గ్రామపంచాయతీ ప్రజలు ఆ విధంగా చేయుచున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని. బిందెలతో దర్శనమిచ్చారు.



## శాంతి, మత సామరస్యాన్ని కాపాడండి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 21): ఖమ్మం: దేశంలో ఖమ్మం నగరానికి ఒక విశిష్ట స్థానం ఉందని అనేక దశాబ్దాలుగా గూడు కట్టుకున్న శాంతి మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ -సలాం తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం నగరానికి ఒక విశిష్టత ఉందని చైతన్యానికి, మత సామరస్యానికి, అభ్యుదయ భావజాలానికి ఖమ్మం ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఒకట్రెండు ఘటనలు చూసి ఏదో జరిగిపోతుందని ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేయవద్దన్నారు. మత విద్వేషాలకు ఖమ్మంలో స్థానం ఆలేదన్నారు. కొన్ని అరాచక శక్తులు మత ఉన్మాదులు ప్రజల మధ్య ఉన్న సద్భావన వాతావరణాన్ని చెడగొట్టేందుకు ఇప్రయత్నిస్తున్నారని ఇటువంటి శక్తులు, వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ కఠినంగా వ్యవహరించాలని సలాం కోరారు. ఇటీవల టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించి పోలీస్ పాత్ర ప్రశంసనీయమని సలాం తెలిపారు. వారైనా భారతీయులేనని సోదర సమానులుగా భావించి నడుచుకుంటే ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావుండదన్నారు. ఒకరిద్దరి కారణంగా ఘర్షణ వాత



## కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశం




కామారెడ్డి ,మే 21,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశ%శీ% జిల్లా కలెక్టరు ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఇట్టి సమావేశములో హస్గుల్, కుర్లా గ్రామాలకు స్టానిక అవసరాలకు సంబంచి ఇసుక లభ్యత , దాని పర్యావరణ అనుమతులు, మట్టికీ సంబంచి కనీస పరిమాణము లో స్థానిక అవసరాలకు తహసిల్దారులకు అనుమతి ఇచ్చి సులబమైన పద్దతి మరియు ఇసుక రవాణా నియంత్రించడం లో చెక్ పోస్టులు పెట్టేందుకు కావలసిన ఏర్పాట్ల గురించి మొదలగునవి చర్చించడము జరిగింధి. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ వి. విక్టర్ అదనపు కలెక్టర్, కె.ఎన్. రెడ్డి, అడిషనలు , నాగేశ్, సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను, ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ ఇతర అదికారులు పాల్గొన్నారు.

# సుడా నిధులతో రాజీవ్ గాంధీ

# కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 21: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయంతోపాటు నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 15లక్షల రూపాయల సుడా నిధులతో త్వరలో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ శ్రీమతి చాహత్ బాచ్ పేయ్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ

### ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు - డిసిసి కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు

హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ దేశంలో సాంకేతిక విప్లవానికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని, ఆనాడు ఎల్టిటి తీవ్రవాదుల బెల్టు బాంబుకు బలై ప్రాణాలు వదిలిన రాజీవ్ గాంధీ ని వారి కుటుంబ త్యాగాలను ప్రతి పౌరుడు నేటికీ స్మరించుకుంటున్నారని, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 15 లక్షల రూపాయల సుడా నిధులతో త్వరలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచన చేయడం అభినందనీయమని, రాజీవ్ గాంధీ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని, నేడు దేశంలో మతం పేరుతో కొన్ని పార్టీలు చేస్తున్న రాజకీయాల వల్ల దేశంలో అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని ఇటీవల కాశ్మీర్లో తీవ్రవాదుల తూటాలతో అమాయకులు ప్రాణాలు కోల్పోవడమే ఇందుకు నిదర్శనమని, ఇలాంటి మత తత్వ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం నాటి కాంగ్రెస్ నాయకులు నగేష్ ముదిరాజ్ రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, కానీ కాలానుగుణంగా దెబ్బతిన్న ఆ విగ్రహ స్థానంలో కొత్తగా కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించి త్వరలోనే జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచన మేరకు పెద్ద ఎత్తున రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం తో పాటు నెహ్రూ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుందామని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణి నాయక్, కోర్వి అరుణ్ కుమార్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి రాజీవ్ గాంధీ సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రమాలలో ఆరెపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గడ్డం విలాస్ రెడ్డి పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ వెన్న రాజమల్లయ్య నిహాల్ అహ్మద్ బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

### - నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



దుబ్బాక ప్రతినిధి, మే21 (తెలంగాణ పత్రిక): భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుదవారం నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ పదవి బాధ్యతలు చేపట్టారని, భారతదేశం లో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన మహా నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోనాపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడవెల్లి డైరెక్టర్ కడవెరుగు నాగరాజు, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, పార్టీ సీనియర్ నాయకులు కడవెరుగు రమేష్, బాల్తే వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### తృటిలో తప్పిన పెను ప్రమాదం పరుగులు తీసిన కుటుంబ సభ్యులు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 21. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, పొగుళ్లపల్లి గ్రామంలో గాలివాన సృష్టించిన బీభత్సానికి, బైరబోయిన రవి అనే వ్యక్తి ఇంటిపై కూలిన చెట్టు, అప్రమత్తమైన కుటుంబ సభ్యులందరూ పరుగులు తీసి, తృటిలో పెను ప్రమాదం నుండి తప్పించుకుని, చాకచక్యంగా ప్రాణాలతో బయటపడ్డారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఎస్ఎఫ్ఐ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

కామారెడ్డి మే 21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కామారెడ్డి పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎస్ నితిన్ కార్యదర్శిగా కె రాహుల్ ఉపాధ్యక్షులుగా నవీన్ సాయి తేజ సహాయ కార్యదర్శులు గా శ్రీకాంత్ , సాయి ప్రకాష్ గౌడ్ కమిటీ సభ్యులుగా జ్ఞానేశ్వర్ అశోక్ అశోక్ మహేష్ సన్నీ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఎస్ఎఫ్ఐ బలోపేతానికి కృషి చేస్తామని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.




## భావి సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### -బాల్య వివాహల నిర్మూలన అవగాహన పోస్టర్ ఆవిష్కణ- పిల్లలకు చిన్నప్పటి నుంచే సంస్కారం నేర్పించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలోని ఉర్దూ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా రెండవ రోజు బుధవారం ఏ హెచ్ టి యు, సఖి, భరోస వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డ్రగ్స్, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, గురించి అవగాహన కల్పించి విద్యార్థులకు బోధించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించే విధంగా ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తరగతి గదిలో దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులను తయారు చేసే నిర్మాతలు గురువులని పేర్కొన్నారు. సమాజంలో విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని, వారికి స్పష్టమైన దిశ, దశను నిర్దేశించి వారిని ఉన్నత లక్ష్యాల వైపు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత నేటి ఉపాధ్యాయులపై ఉందని తెలియజేశారు. ఒకనాటి పిల్లల బాల్యం నేటి పిల్లల బాల్యంలో చాలా వ్యత్యాసం ఉందని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రధానంగా క్రమశిక్షణతో పాటు సంస్కారాన్ని నేర్పాలని కోరారు. తల్లిదండ్రులు గురువులు తోటి సమాజాన్ని గౌరవించే విధానం చిన్నప్పటి నుంచే పిల్లల్లో అలవడాలని అన్నారు. అంతేకాక బాల్య వివాహాలు, నిరక్షరాస్యత డ్రగ్స్, సైబర్ నేరాలు, చెడువ్యసనాలపై తల్లిదండ్రుల సమావేశం రోజున పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తిస్తే షి టీం నిఘా వ్యవస్థ ఎప్పుడూ గమనిస్తూ ఉంటుందని, ఫోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసే విషయాలను తెలియజెప్పాలని ఎస్పీ వివరించారు. ఉత్తమ ఉపాధ్యాయులు విద్యార్థుల గుండెల్లో ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అందుకు ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కృషి చేయాలని ఆయన తెలిపారు. వనపర్తి జిల్లాలో విద్యని బలోపేతం చేసి పాఠశాలలలో



విద్యార్థుల సంఖ్యని పెంచి నాణ్యమైన విద్యను అందించి రాష్ట్ర స్థాయి ఫలితాలలో ఉత్తమ స్థానాన్ని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ పర్సన్స్, శ్రీనివాసులు, ఐ. సుదర్శన్ రావు, మల్లేశ్, సెంటర్ ఇంచార్జి శ్రీమతి జ్యోతి శిక్షణ కోర్స్ డైరెక్టర్ లు జ్యోతి, ఆనంద్,ఉమా దేవి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, సఖీ సెంటర్ అడ్మినిస్టేటర్ కవిత, సెక్టోరియల్ అధికారులు, యుగంధర్, శేఖర్, డిఎస్ఒ శ్రీనివాసులు, ఏ హెచ్ టి యు ఎస్సై, అంజద్, భరోస సెంటర్ సిబ్బంది, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఘనంగా చండీయాగం



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాపర్/ కొనిజర్ల మే 21:సింగరాయపాలెం గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొత్తూరులో దక్షిణముఖ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద గత మూడు రోజులుగా చండీయాగం కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం చండీయాగంలో ఆలయ కమిటీ నిర్వాహకులు.ఏలూరి శ్రీనివాసరావు దంపతులు పీటలపై కూర్చున్నారు. అలాగే గ్రామస్తులు,దంపతులతో పిట్టలపై కూర్చొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు పాల్గొన్నారు అనంతరం.అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎటువంటి ఆశుభాలు కలగకుండా, విజయాలు సాధించడానికి, పాడి పంటల అభివృద్ధికి కావాల్సిన శక్తిని ప్రసాదించాలని గ్రామంలో చండీయాగం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గత మూడు రోజులుగా ప్రత్యేక యాగాలు ఏర్పాటు చేశారు. నేడు హనుమాన్ జయంతి కావటంతో గ్రామంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఆ ప్రాంతంలో తగిన ఏర్పాట్లను ఏలూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## ఆధునిక భారత స్వాప్నికుడు రాజీవ్ గాంధీ



మంచాల మే 21 (తెలంగాణ పత్రిక):-అతిపిన్న వయసులో ప్రధాన మంత్రి అదిష్టించి రాజీవ్ గాంధీ దేశం భవిష్యత్తుకు సాంకేతికతను జోడించిన ఆధునిక భారత స్వాప్నికుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్ ల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి,పల్లాటి జయానంద్,ఎండి వాజీద్,గుడ్డిమల్లచంద్రయ్య, మార సురేష్,కందకట్ల జైపాల్ రెడ్డి,బూరుగు ఐలేష్,బుట్టి కృష్ణ,తలారి కృష్ణ,మార లక్ష్మణ్,యువజన కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,కసరమోని రాజేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్,ఆర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓ బి కార్మికులకు సింగరేణి ప్రకటించిన 5000 బోనస్ తక్షణమే చెల్లించాలి:ఐ ఎఫ్ టీ యు డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20మే ( తెలంగాణ ప్రత్యేక):కోయగూడెం ఓబి లో విధులు నిర్వహిస్తున్న బ్లాస్టింగ్ మరియు వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న 18 మందికి సింగరేణి ప్రకటించిన లాభాల బోనసు 5000 రూపాయలను నేటికీ అందలేదు .ఆ యొక్క కార్మికులు 100 నుండి 150 మస్టర్స్ చేసి ఉన్నారు .18 మంది 500 బోనస్కు అర్హులు కానీ ఇంతవరకు వారికి బోనస్ వర్తింప చేయకపోవడం సరికాదని సింగరేణి కాలరీస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎన్ సంజీవ్ ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు ఈరోజు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ కార్యాలయం వద్ద కార్మికులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి ప్రకటించిన 5000 రూపాయల బోనస్ తక్షణమే చెల్లించలేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు ఇట్టి బోనస్ విషయంపై కోయగూడెం ఓసి అధికారులకు ఇల్లందు జిఎం గారికి పలుమార్లు కార్మికులు విన్నపించుకున్న ఇంతవరకు స్పందన లేదని వాపోయారు కావున తక్షణమే




ఉన్నత అధికారులు స్పందించి కార్మికులకు 5000 వర్తింప చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రత్నాచారి లక్ష్మయ్య శ్రీను యాదగిరి వసంతరావు భూక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధాన ఎజెండా

### -ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం మే 21 (తెలంగాణ పత్రిక):-రాష్ట్రంలోని పేదల సంక్షేమమే ఎజెండాగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.బుధవారం ఇబ్రహీంపట్నంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఇబ్రహీంపట్నం మండలం,మున్సిపాలిటీకి సంబంధించి ఎంపికైన 872 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలనలో రాష్ట్రంలోని నిరుపేదలకు అండగా ఉంటూ,ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే విధంగా,పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠం వేస్తుందని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరిగింది అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను నిరుపేదలైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయించి,ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.మంజూరైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన లబ్ధిదారులకు సూచించారు.ఎవరైతే నిర్ణీత గడువులోపు పూర్తిచేసుకోలేని వారికి మంజూరైన ఇంటిని రద్దు చేయడం జరుగుతుందని,అధికారుల సమక్షంలో లబ్ధిదారులకు తెలియజేశారు. నియోజకవర్గంలోని




ప్రజలకు దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిం చడం జరుగుతుందని,ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని,ఎమ్మెల్యే తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి,ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు,హౌసింగ్ అధికారులు,ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, ఇబ్రహీంపట్నం ఇంచార్జ్ ఎంపీడీవో ఎల్లంకి జంగయ్య,ఇబ్రహీంపట్నం ఏఎంసీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి,ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ ఎదుల పాండురంగారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్,రాష్ట్ర సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు,మాజీ కౌన్సిలర్ నీళ్ల భాను గౌడ్,పలు శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా పెద్ది వెంకటనారాయణ గౌడ్



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 21.(తెలంగాణ పత్రిక)భీమదేవరపల్లి మండల%శీ%లో ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల కిరణ్ అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ (ఐ ఆర్ సి ఎస్) వైస్ చైర్మన్, వసంత చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ది వెంకటనారాయణ గౌడ్ 50 కిలోల బియ్యం అందజేశారు. మృతుల కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తున్నాడు. చంద్రశేఖర్ గుప్తా, కొలుగురి రాజు, అధరి రవి , గనవెయిన కొమురయ్య , పోగుల శ్రీకాంత్ ,కిషన్ , పాల్గొన్నారు.

## బీబీకే ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



గొల్లపల్లి మే 21(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం లోని భీమ్ రాజుపల్లె బొమ్మన కుమార్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించిన ముగ్గులు, కబడ్డీ, కోకో పోటీలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతి విజేత లుగా గుండేటి మైత్రి, కళ్లెం సంధ్యారెడ్డి, ముంజ శ్రీహిత గెలుపొందారు. కబడ్డీ పోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు దూస వర్షిత, కళ్లెం సంధ్యారెడ్డి, జూనియర్స్ లో మల్లిక, ధన్య శ్రీ, గెలుపొందారు, పాటల పోటీల్లో రేవల్లె గంగ భవాని, ధన్య శ్రీ, శ్రావణి, గెలుపొందారు. అలాగే కోకో పోటీల్లో పలువురు క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా బిబికె ఫౌండర్ బొమ్మెన కుమార్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకుగాను బిబి కే ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. క్రీడలు శారీరిక దారుడ్యానికి, మానసికొల్లోసానికి దోహదం చేస్థాయన్నారు.ఇక పై ప్రతి సీజన్లో యువతకు,మహిళల క్రీడాకారులకు బిబికే ఆటల పోటీలు నిర్వహించనుందని బొమ్మెన కుమార్ ప్రకటించారు. బీబీకే ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో విజయం సాధించిన యువత జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని కాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం మండల నాయకులు దైద గిరి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 21:రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దామనీ,ఆయన దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని వేములపల్లి మండల యువ నాయకులు దైద గిరి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోనే దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నోకీలక నిర్ణయాలు ఆయన హయాంలో తీసుకున్నారని గుర్తు చేశారు. రాజకీయాల్లో
విలువలను పాటించే వారనీ, ఆయన ప్రధానమంత్రిగా ఉన్న సమయంలోరాజకీయాల్లో ఎంతో నేర్పరిగా ఉన్నారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా కొనసాగించాలని సూచించారు.ఆయన ఆశయాల అడుగుజాడలలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీల ఆశీస్సులతో ప్రజాపాలన అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రలో.. హిందూ ఐక్యతను చాటుదాం..

చిగురుమామిడి,మే21 (తెలంగాణ పత్రిక):రాజకీయాలకు అతీతంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా,ఈనెల 22న గురువారం కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బిజెపీ ఏక్తాయాత్ర మండల ఇంచార్జి ఖమ్మం వెంకటేశం,బిజెపి పార్టీ చిగురు మామిడి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ కుమార్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని స్వయంభు శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో హిందూ వ్యతిరే యాత్ర విజయవంతం కావాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హిందూ ఏక్తా యాత్రకు మండలంలోని ప్రతి గ్రామం నుండి 3గంటలకు బస్సులు ఏర్పాటు చేశామని అందులో హిందూ బంధువులు ప్రతిఒక్కరు తరలివచ్చి సత్తా చాటాలన్నారు.మండలం నుండి దాదాపు రెండు వేల మందికి తగ్గకుండా స్వచ్ఛందంగా తరలిరావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిల్లి నర్సయ్య గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, తాజా మాజీ ఉపసర్పంచ్లు బుదార్తి మహేందర్, జంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, కంది శంకర్,భీమరా లక్ష్మణ్, గర్దాస్ సతీష్,బుర్ర శ్రీనివాస్,నక్క రాజేందర్, గొల్లపల్లి సధాచారి,గుళ్ళ రాజు, తులాఇల వెంకటేష్, గోలి ప్రాతినవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# పలు పోలీస్ స్టేషనులను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.యస్ డిచ్ పల్లి,ధర్ పల్లి పోలీస్ స్టేషన్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్లను మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు.రిసిప్షన్ సెంటర్ల పనితీరును,కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.5%ూ% విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూశారు.వాహనాల పార్కింగ్ చూసారు.రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు.గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు.దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు



వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.సిబ్బ%శీ%ది సాధక బాధలు ప్రతీ ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా డిచ్పల్లి సీఐ కె.మల్లేష్,ధర్పల్లి ఎస్ఐ బి.బిక్షపతి,డిచ్పల్లి ఎస్ఐ ఎండి.షరీఫ్,ధర్పల్లి ఎస్ఐ రామకృష్ణ,డిచ్పల్లి మహిళా ఎస్ఐ సుహాసిని , ధర్పల్లి ఎస్ఐ ఎల్.రాము మరియు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో ఇష్టారాజ్యంగా అసెస్మెంట్ నెంబర్ల కేటాయింపు

### - ప్రభుత్వ భూములు గద్దల పాలు- ప్రభుత్వ ఆదాయానికి గండి

కామారెడ్డి ,మే 21 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లాలోని పలువురు గ్రామ కార్యదర్శులు అక్రమార్జనే దే యంగా పెట్టుకుని నిబంధనలను తుంగలోకి తొక్కి ప్రభుత్వ స్థలాలకు అసైన్ స్థలాలకు అసెస్మెంట్ నెంబర్లు ఇంటి నెంబర్లను కేటాయించినట్లు నిర్ధారణ జరుగుతోంది భిక్కనూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అసెస్మెంట్ నెంబర్ కేటాయింపు అక్రమాలపై సస్పెండ్ చేయడమే ఎందుకు నిదర్శనం జిల్లా వ్యాప్తంగా పలు మేజర్ పంచాయతీల్లో స్థానిక రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగిన పంచాయతీ కార్యదర్శులు ఇస్తారాజ్యంగా అసైన్మెంట్ నెంబర్లు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయిజిల్లాలోని బిబిపేట బిట్ కన్నూర్ దోమకొండ గాంధారి లింగంపేట్ మండలాల్లో గజం స్థలం ధర 25 వేల నుండి 35 వేల వరకు పలుకుతోంది స్థిరాస్తి వ్యాపారుల అవతారమెత్తిన చోటా నాయకులు ప్రభుత్వ అసైన్డ్ స్థలాలపై కన్నేసి అసెస్మెంట్ నెంబర్లు జారీ చేయించి రిజిస్ట్రేషన్లు కాని చేశారు ఇటీవల బిక్కనూరులో అక్రమంగా అసెస్మెంట్ నెంబరు జారీ చేసిన వైనం వెలుగులోకి రావడంతో సబ్ రిజిస్ట్రార్లు అసైన్మెంట్ నెంబర్లతో పాటు పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ ఉంటేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెబుతున్నారు ఇదివరకు కేవలం అసెస్మెంట్ నెంబర్ ఉంటే చాలు మధ్య దళారుల అండదండలతో రిజిస్ట్రేషన్ చేసేశారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఖాళీ స్థలాల్లో నిర్మించిన ఇండ్లు ఉంటేనే అసెస్మెంట్ నెంబరు కేటాయించాలి 300 గజాలకు మించిన స్థలాలకు డిటిసి ఓ స్థాయి అధికారులు మాత్రమే నెంబర్లు కేటాయింపులు చేయాల్సి ఉంటుంది ఇందుకు విరుద్ధంగా 10 గుంటల నుంచి మొదలుకొని ఎకరాలు స్థలాల్లోని ప్లాట్ లకు అసెస్మెంట్ నెంబర్ కేటాయించి భారీగా అక్రమార్చనకు



పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి జిల్లాలో నిజాంసాగర్ దోమకొండ జుక్కల్ దుర్గి నస్రుల్లాబాద్ బీర్కూర్ మండల కేంద్రాల్లోనూ అసైన్డ్ భూములకు సైతం అసైన్మెంట్ నెంబర్లతో పాటు ఇంటి నెంబర్ కేటాయించినట్లు ఆరోపణలు ఉన్నాయి గాంధారి లింగంపేట్ మండలాల్లో అసైన్డ్ అటవీభూములకు అసెస్మెంట్ నెంబర్లు జారీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయిఇటీవల పలువురు అసైన్మెంట్ నెంబర్ అక్రమాలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు స్పందించిన ప్రభుత్వం ఉన్నతాధికారులు ఆర్డిఓ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో చేపట్టి విచారణలో విసిపోయే విషయాలు వెల్లులోకి వచ్చినట్లు తెలుస్తోంది జిల్లా స్థాయి అధికారి అసైన్మెంట్ నెంబర్ కేటాయింపులో కీలకపాత్ర పోషించినట్లు తెలుస్తోంది పంచాయతీ కార్యదర్శులతో కుమ్మక్కై అసెస్మెంట్ నెంబర్ కేటాయింపు దందా విషయం తెలిసినప్పటికీ ప్రేక్షక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది ఈ అసైన్మెంట్ నెంబర్రా జారీపై లోతైన విచారణ నిర్వహిస్తే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు కోరుతున్నారు అధికారులు చేసిన తప్పుడు విధానం నిరుపేద ప్రజలు ఇబ్బందుల గురికావాల్సి వస్తోంది ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ చూపోవాలని ప్రజలు కోరుతున్నారు

# రాజీవ్ గాంధీ కృషితోనే సాంకేతిక విప్లవం:ఎమ్మెల్యే- బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మే 21: దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.భారత మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ భవన్, రాజీవ్ చౌక్ నందు వారి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పు తెచ్చిన మహా నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు.దేశ సమగ్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ,వారి వర్ధంతి రోజును జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించుకుంటాం అని అన్నారు.... ఆ మహానేత వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్, వేములపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పేరెల్లి నగేష్,దైద గిరి, మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ నాయకులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు జడ్పీటీసీ లు కౌన్సిలర్స్ ఇంచార్జ్ లు , గ్రామ శాఖ, మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్, కిసాన్ సెల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తీర్మానాలు చేయకుండా చెరువును దళారికి అప్పగించే హక్కు అధ్యక్షుడికి ఎవరిచ్చారు...?

### - సంఘంలో సమావేశం నిర్వహించి వాటాదనం పంపిణీ చేయాలి- దళారి కాంటాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్-విలేకరుల సమావేశంలో ఇందుర్తి మత్స్యకారులు..

చిగురుమామిడి,మే21 (తెలంగాణ పత్రిక):మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇందుర్తి సంగోజీపేట చెరువును దళారికి అప్పగించిన సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనుతోపాటు అందులో భాగస్వామ్యం అయిన డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘం మాజీ అధ్యక్షులు గౌరవేణి కనకయ్యతోపాటు పలువురు అధికారులను కోరారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ముందు పలువురు మత్స్యకారులు విలేకరులతో వారు మాట్లాడుతూ గంగపుత్రులు,ముదిరాజులు 4వందల మంది సభ్యత్వం పొంది ఐక్యమత్యంతో కలిసి సంఘం అభివృద్ధి కోసం పని చేస్తున్నామన్నారు.గత సంవత్సరం 16నెలల క్రితం గట్టు శ్రీనివాస్ అనే వ్యక్తి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత సంగోజీపేట చెరువు,ఊర చెరువులోని చేపల విక్రయించగా 6నుంచి 8లక్షల రూపాయలు వచ్చాయన్నారు.ఈ ఆదాయంలో సంఘం యొక్క ఖర్చులు పోను మిగులు డబ్బులను సంఘ సభ్యులకు వాటాదనం ఇవ్వకుండా మరల జనరల్ బాడీ సమావేశాలు పెట్టకుండా ఈనెల 18న ఆదివారం సంగోజుపేట చెరువును దళారులకు వేలంపాటలో వేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వేలంపాటకు సంబంధించి కేవలం 20మంది సభ్యులతో మాత్రమే సంతకాలు పెట్టించి వేలంపాట వేశారన్నారు.సంఘంలో 4వందల మంది సభ్యులు ఉండగా జనరల్ బాడీ మీటింగ్ పెట్టకుండా తీర్మానం చేయకుండా అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్ కు చెరువును దళారికి అప్పచెప్పే అధికారం ఎక్కడ ఉందని వారు ప్రశ్నించారు .సంఘంలో ఉండే మత్స్యకారులు చాపలు పట్టుకొని అమ్ముకొని జీవనోపాధి



పొందే విధంగా ఉండాలే తప్ప,మత్స్యకారులకు తెలియకుండా దళారులకు ఏ విధంగా చెరువును విక్రయిస్తారని మండిపడ్డారు.ఇప్పటికైనా జనరల్ బాడీ మీటింగ్ పెట్టి సంఘంలో ఉండే ఆదాయం ఖర్చు సంఘ సభ్యులకు తెలియపరిచి మత్స్యకారులు చాపలు పట్టుకునే విధంగా తీర్మానం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.దళారికి ఇచ్చిన సంఘుజీపేట చెరువును రద్దు చేయాలని సభ్యులు కోరుకుంటున్నట్లు వివరించారు.సంఘము డైరెక్టర్ కన్నం కనకయ్య,సభ్యులు బొల్లి వెంకట నర్సు, గౌరవేని తిరుపతి,గౌరవేనీ లింగమూర్తి,పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ భారత ప్రగతికి మార్గదర్శి



మెదక్ జిల్లా చేగుంట మండల్. మే 21 .(తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ ప్రగతికి మార్గ నిర్దేశకులని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ కుమార్ అన్నారు ఆయన 34వర్ధంతిని పురస్కరించుకొని చేగుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్, మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దానికి తీసుకెళ్లిన ధార్మికుడనీ సమాచార సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడనీ అలాగే భారతదేశానికి కంప్యూటర్ విధానాన్ని అందించిన గొప్ప మహానేత పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన చేసిన కృషి మరువలేనిది, అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడ సయ్యద్, హుస్సేముద్దీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, జైల్సింగ్ నాయక్, హరిచంద్ నాయక్.

## గ్రాండ్ గా వనజ జన్మదిన వేడుకలు



తెలంగాణ పత్రిక ఖమ్మం స్టాపర్/మధిర మే 21 :మధిర సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బాహటం వనజ జన్మదిన వేడుకలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి,అమ్మ ఫౌండేషన్ అధినేత మల్లు నందిని సమక్షంలో గ్రౌండ్ గా నిర్వహించారు. బుధవారం డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ అందించారు.అమ్మ ఫౌండేషన్ అధినేత మల్లు నందిని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించిన- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



తెలంగాణ పత్రిక:నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని జూపల్లి గ్రామం కి చెందిన ఆరెకంటి యాదమ్మ, కీర్తిశేషులు బాలస్వామి మాజీ ఎంపిటిసి దంపతుల కుమార్తె వివాహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనిషా సంజీవ్ యాదవ్ 1,00,000 రూపాయలు మరియు 100 కేజీల బియ్యం ఆర్థికసాయంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని సేవలు అందించిన ఆర్కంటి బాలస్వామి ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నీతిగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన నాయకుడు ఆర్ కంటి బాలస్వామి వారి మరణం పార్టీకి తీరని లోటు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.అలాగే నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్య యాదవ్ 20000 రూపాయలను ఆర్థికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే ముస్తఫా నాయకులు రాముడు యాదవ్, బోరింగ్ నిరంజన్, ఎండి సిరాజ్, వెంకటయ్య, అక్రమ్, లక్ష్మయ్య, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ అనుమానాస్పద మృతి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 21:వివాహిత అనుమానాస్పద మృతి పట్ల ఆర్మూర్ పట్టణంలో తీవ్ర కలకలం రేపుతుంది. పూర్తి వివరాలలోకి వెళితే.. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సంతోష్ నగర్ కాలనీలో గల మక్కల పూజ(27) బుధవారం ఉదయం అనుమానాస్పదంగా మృతి చెందింది. తొర్లికొండ గ్రామం సంతోష్ నగర్ వడ్డెర కాలానికి చెందిన బోదాసు ఎర్రన్న కూతురు పూజ కు మక్కల సాయిలు తో వివాహం జరిగింది. వీరికి నాలుగు సంవత్సరాల పాప, సంవత్సరం లోపు బాబు ఉన్నారు.భర్త మక్కల సాయిలు బ్రతుకుదేరువుకై 20 రోజుల క్రితం దుబాయ్ కి వెళ్లినట్లు సమాచారం. ఇంటి వద్ద అత్త, ఆడబిడ్డలతో కలిసి ఉంటున్నారు. అత్త మక్కల నర్సు, ఆడపడుచు శైలజ లు ఇద్దరు కలిసి చంపేశారని ఇంటివద్ద మృతురాలి బంధువులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మూర్, బాల్కొండ, బీమ్గల్ పోలీసులు మృతురాలి ఇంటి వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే 21): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లోని రైతులు భూసారాన్ని పెంపొందించే పచ్చి రొట్ట పైరైన జీలుగ విత్తనాలు రాయితీ పై ఐ కే పి ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామైక్య సంఘం ఎరువులు విత్తన డీలర్ ల్ల వద్ద అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రణిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు50శాతం రాయితీపై అందుబాటులో ఉన్నాయి విత్తనాలు 30 కేజీల బస్తా ధర 4275 రూపాయలు 50 శాతం రాయితీ పోను రైతు ధర 2137.50 రూపాయలు కావల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ జిరాక్స్ తోవ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పర్మిట్ ను తీసుకొని రైతు వాటా చెల్లించి విత్తనాలు పొంది ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పచ్చిరొట్టల వాడకం ద్వారా భూసారం పెరుగుతుందని రసాయన ఎరువుల అవసరం గణనీయంగా తగ్గుతుందని నేల నీటి నిలువ సామర్థ్యం పెరిగి ఎక్కువ రోజులు తేమ ఉండి మొక్క ఏపుగా పెరగడంతో పాటుగా చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వలన చౌడు బారిన పడిన నేలలకు చౌడు నుంచి ఉపశమనం కలిగి మిత్ర పురుగులతో సంరక్షణ కలగడమే కాకుండా పంట దిగుబడులు పెరుగుతాయన్నారు.

# పంట మార్పిడి పాటించండి - సుస్థిర ఆదాయాన్ని పొందండి

**- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో - జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 21)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల రైతులకు మేలైన సాగు పద్దతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ, బోయినిపల్లి వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రోజు బోయినిపల్లి మండలములో గల రైతువేదిక నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, అందులో భాగంగా రైతులను వచ్చే వానకాలం సాగుకు సమాయత్తం చేసే అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. అలాగే రైతులందరూ పంట మార్పిడి పాటిస్తూ అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ సహా సంచాలకులు, వేములవాడ డివిజన్ . రామ రావు, మాట్లాడుతూ రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు, రావేప్ విద్యార్థినులు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సూత్రాలైన తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి–నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి–కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండిబిభావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి–సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండిబి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలను రైతులకు వివరంగా తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. అలాగే పైన తెలిపిన ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారిని . ప్రణీత, ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వేములవాడ డివిజన్ వ్యవసాయ సహా సంచాలకులు రామారావు, మరియు జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి మరియు శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీమతి. ప్రణీత, మండల పశు వైద్య అధికారి శ్రీ. సతీష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీమతి. శ్రీదేవి, శ్రీ. లక్మణ్ మరియు రావేప్ విద్యార్థినులు మరియు ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ముస్కు శ్రీనివాస్ రెడ్డి...

కోదాడ : మే 21 ( తెలంగాణ పత్రిక )భారతదేశ మాజి ప్రధాని, ఆధునిక భారతదేశ నిర్మాణానికి బాటలు వేసిన మార్గదర్శి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతిని అమీనాబాద్ గ్రామంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్క్ శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండపల్లి వాసు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపి చుండూరు వెంకటేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ పాచ్చా బాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు సాదే కోటేశ్వరరావు బోడపూడి సత్యనారాయణ, చిలకమూడి శ్రీనివాసరావు, రామినేని అప్పారావు, మీసాల లక్ష్మీనారాయణ మేకల శీను, రామినేని శీను, కీత లక్ష్మీనారాయణ, రామినేని సైదమ్మ, చిత్తలూరి వీరబాబు, గోపతి నరసయ్య బత్తిని రాజయ్య మీసాల రాజేష్ కొండమడుగుల నరేష్ దుద్దేల నరేష్ ఇరుగు మధు సాదే సతీష్ రవీందర్ పున్నవేల్లి సీతయ్య బత్తుల శ్రీను ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ అల్లే శ్రీనివాసులు**



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక: క్యాన్సర్ స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహణ. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల వైద్యాధికారులకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ ప్రసంగంలో భాగంగా డాక్టర్ వసి స్టేట్ డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ మహిళల్లో సాధారణంగా కనిపించే సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, పురుషుల్లో ప్రొస్టేట్, ఒంటరి క్యాన్సర్ తదితర అంశాలపై నిపుణులు సమగ్ర సమాచారం అందించారు. స్క్రీనింగ్ పరీక్షల ప్రాముఖ్యత, ప్రారంభ దశలో గుర్తింపు వల్ల చికిత్సలో సాఫల్యం పొందే అవకాశాలు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై చర్చ జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ స్క్రీనింగ్ సదుపాయాలపై కూడా వైద్య సిబ్బందికి వివరంగా మార్గదర్శనం ఇచ్చారు. పలు ఆరోగ్య కేంద్రాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న స్క్రీనింగ్ శిబిరాల ఫలితాలు, అనుభవాలను ఇతరులతో పంచుకునే అవకాశమూ లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సిడి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్రరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు, జిల్లా ఎన్సీడీ సెల్ సిబ్బంది రియాశ్రీ నోడల్ ఆఫీసర్, శ్రీనివాస్ కొండ డిపిసి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా సింగరేణి వర్క్‌షాప్‌లో అవగాహన సదస్సు





భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20మే ( తెలంగాణ పత్రిక)ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. ఉపేందర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు రక్తపోటు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.డాక్టర్ లలిత మాట్లాడుతూ, రక్తపోటు నియంత్రణకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఉప్పు, కొవ్వు, చక్కెర తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవలని,పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, ఆకుకూరలు వంటివి మేలు చేస్తాయనీ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. అధిక బరువు రక్తపోటుకు ప్రధాన కారణమని మద్యపానం, ధూమపానం మానేయాలని ఈ అలవాట్లు రక్తపోటును తీవ్రతరం చేస్తాయి. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచుతాయనీ రోజుకు 7–8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరమని, రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని. సొంత వైద్యం చేసుకోవద్దని. ఒకవేళ వైద్యులు మందులు సూచిస్తే, వాటిని క్రమం తప్పకుండా వాడలనిఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చునీ తెలిపారు.వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆ ఆదేశాలను అమలు చేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులు దురలవాట్లకు దూరంగా ఉండాలని తమ ఆరోగ్యం పట్ల తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీపిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, రక్తపోటు కొరకు తమ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సంస్థ సి అండ్ ఎండీ శ్రీ బలరాం కి, జనరల్ మేనేజర్ షాలెం రాజు కి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం మరియు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా ఓట్ ఆఫ్ థాంక్స్ చెబుతూ, కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్‌మెన్‌లు నాగమోహన్, వెంకట్రామ్, రవి, సీనియర్ కార్మికులు, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనాలి

**- బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



కరీంనగర్ టౌన్,మే21(తెలంగాణ పత్రిక)ప్రతి ఏడాది కరీంనగర్ నడిబొడ్డున నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర ఈసారి మరో శకానికి నాంది పలికేలా ఉండాలంటే హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు గడప గడప నుండి లక్షలాదిగా తరలివచ్చి ఈ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేసి "పహల్గాం మృతులకు అంకితం" చేసే విధంగా ఉండాలంటే ప్రతి హిందువు స్వచ్ఛందంగా ఈ హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించే ఈ హిందూ ఏక్తా యాత్ర గురువారం రోజున సాయంత్రం 4 గంటలకు కరీంనగర్ లోని వైశ్యభవన్ నుండి ప్రారంభమవుతుందని, ఈ యాత్రకు ముఖ్య అతిథిగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి, అఖిల భారత సాంస్కృతిక కళా ప్రముఖ్ శ్రీ అప్పాల ప్రసాద్ జీ పాల్గొంటున్నారని, ఈ యాత్ర వైశ్యభవన్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బస్టాండ్, సిపి ఆఫీస్, కలెక్టర్ క్యాంపు ఆఫీస్, మదీన కాంప్లెక్స్ నుండి తిరిగి మళ్లీ వైశ్యభవన్ కు చేరుకుంటుందని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ హిందూ ఏక్తా యాత్రకు వేలాదిగా కాకుండా లక్షలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని, ఈ యాత్ర విజయవంతంతో దేశంలో ఉంటూ, దేశానికి వ్యతిరేకంగా, హైందవ ధర్మానికి వ్యతిరేకంగా, హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ పాకిస్తాన్ లాంటి ఉగ్రవాద దేశాలకు వంతపాడుతున్న అర్బన్ నక్సల్స్ అనే దేశద్రోహులకు గుణపాఠం చెప్పే విధంగా ఈ యాత్ర కొనసాగాలంటే ప్రతి హిందువు ప్రతి గడప గడప నుండి తరలిరావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ఈ యాత్ర పహల్గాం మృతులకు అంకితం చేసేలా, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపేలా ఉండబోతోందని, వారిని స్ఫూర్తిగా తీసుకొని హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా ఈ యాత్రలో తప్పకుండా పాల్గొని యాత్రను విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలిరావాలని బీజేపీ సీనియర్ నాయకులు, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి కోరుతూ పిలుపునిచ్చారు.

# లారీల కోసం రోడ్ ఎక్కిన రైతులు



తెలంగాణ పత్రిక, కొల్చారం : పది రోజుల క్రితం తూకం వేసిన వారిధాన్యం కొనుగోలు కేంద్రాలను తరలించకపోవడంతో అకాల వర్షాలకు మొలకలు వస్తుందని రంగంపేటలో బుధవారం రంగంపేట, పైతర, కోనాపూర్, తుక్కాపూర్ వైమంతపూర్ గ్రామాలకు చెందిన రైతులు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం తీసుకెళ్లిన లారీలు వారం పది రోజులు గడుస్తున్న తిరిగి రావడం లేదని దీంతో ధాన్యం తరలింపులో జాప్యం జరుగుతుందని అకాల వర్షాల కారణంగా తూకం వేసిన ధాన్యం బస్తాలలో వడ్లు మొలకలు వచ్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై రంగంపేట సహకార సంఘం వద్ద ధర్నా నిర్వహించారు కొల్చారం తహసీల్దార్ శ్రీనివాసాచారి, ఎస్సై మహమ్మద్ గౌస్ రంగంపేట కు చేరుకొని లారీలు వచ్చేలా చూస్తామని, తూకం వేసిన ధాన్యం వెంటనే మిల్లర్లలకు తరలిస్తామని రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు.

# పక్కదారి పడుతున్న సన్న బియ్యం



తల్లాడ తెలంగాణ పత్రిక మేబి21రేషన్ బియ్యం అమ్ముకోవడం. కొనుగోలు చేయడం నేరం.రేషన్ బియ్యం అమ్ముకోవడం నేరం సామాన్యుడికి ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం.బియ్యంతో పోషక బియ్యాన్ని కలిపి సామాన్యుడికి అందిస్తున్న నేపథ్యంలో సామాన్యుడు వాటిని వినియోగించకుండా అమ్ముకోవడం జరుగుతుంది ఇదే అదునుగా తీసుకున్న కొందరు డీలర్లు వారి వద్ద నుంచి రూ.15 20అని సామాన్యుడికి ఆశ చూపించి వారి వద్ద నుంచి బియ్యం కొనుగోలు చేయడం జరుగుతుంది మార్కెట్లో కేజీ బీఎం 40 నుంచి 60 మధ్య ఉండగా ప్రభుత్వం సామాన్యులకు ఫ్రీగా సన్నబియ్యం అందించడం జరుగుతుంది.అందువల్ల సామాన్యులు ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన బియ్యాన్ని తినగలుగుతున్నారు కానీ కొందరు బియ్యపు వ్యాపారులు రేషన్ డీలర్లు వారి వద్ద నుంచి ఆశ చూపించి ఉచిత బియ్యాన్ని. సామాన్యుడు తినకుండా కొనుగోలు చేసి అమ్మకాలు జరుపుకుంటున్నారు.వారిపట్ల సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోగలరు.

# కేసుల దర్యాప్తును సమర్ధవంతంగా పూర్తి చేయాలి

**- చిన్న చిన్న కారణాలతో పెండింగ్ లో ఉన్న కేసుల దర్యాప్తును పూర్తి చేసి బాధితులకు త్వరగా న్యాయం చేయాలి.**
**- దాదాపు 200 కేసులను పూర్తి చేసే దిశగా కార్యచరణ.**
**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-మే 21 :-ఉట్నూర్ సబ్ డివిజన్ పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై డిఎస్పీ కార్యాలయం నందు సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో, సిబ్బంది తో ఒకరోజు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటుసబ్ డివిజనల్ పరిధిలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తిచేసి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ఈ సందర్భంగా వాటిని అవలంబించే దిశగా మొదటి అడుగుగా ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న మూడు సర్కిల్ ఆఫీసులు, 8 పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలోని దాదాపు 200 కేసులను పరిష్కరించే దిశగా ఆదేశాలను ఇవ్వడం జరిగింది. పెండింగ్ లో ఉన్న కేసులలో ఎం.వి.ఐ రిపోర్టులు, పి ఎం వి రిపోర్టులు, అగ్రికల్చర్ కార్యాలయం ఉన్న రిపోర్టులు, వేటర్నరీ కార్యాలయంలో ఉన్న రిపోర్టులను సాధ్యమైనంత త్వరగా తీసుకొని దర్యాప్తు పూర్తిచేసి పెండింగ్ కేసులు పూర్తి చేయాలని సూచించారు. బాధితుల కేసులను దర్యాప్తు పూర్తి చేసి నేరస్తులకు శిక్షలు పడినప్పుడు సరైన న్యాయం చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ వారిగా పెండింగ్లో ఉన్న ఒక్కొక్క కేసు వివరాలను క్షుణ్ణంగా అధికారులను అడిగి తెలుసుకుని, సులువుగా పూర్తి చెసే కేసులను మరియు మొత్తంగా ఈరోజు దాదాపు 200 కేసులను సాధ్యమైనంత వరకు పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ అధికారికి ప్రత్యేకంగా ఈరోజు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా దర్యాప్తును పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, సిఐ లు జి మొగిలి,రహీం పాషా, సబ్ డివిజన్ ఎస్సైలు పోలీస్ సిబ్బంది రైటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు.






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21 (తెలంగాణ పత్రికఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆలయాలు ముస్తాబు అయ్యాయి.గురువారం జరిగే ఈ కార్యక్రమానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు.రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం (భజన మందిరం)లో ఈనెల 22వ తేదీ గురువారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి వారి జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలో, విద్యుత్తు దీపాలు, పచ్చని తోరణాలతో అలంకరిస్తున్నారు.ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల సహకారంతో,ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఆలయ ట్రస్ట్, అభివృద్ధి, సేవా కమిటీ సభ్యులు దాతలు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేకంగా విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.గణపతి పూజ, స్వస్తివాచనం, కలశ స్థాపన,శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకములు,మాన్య సూక్త అభిషేకములు, సింధూర లేపనం, అష్టోత్తర శత నాగవల్లి దలార్చన, వడమాల సమర్పణ, మంగళహారతి, మంత్రపుష్పం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం,మన్యు హెూమం, పూర్ణాహుతి,మహా నైవేద్య నివేదన, మహదాశీర్వచనము,పల్లకి సేవ ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట మే 21 (తెలంగాణ పత్రిక) శ్రీ ఆంజనేయ స్వామి మండల దీక్షలో భాగంగా నేడు నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో ఇరుముడి కట్టుకున్న కన్నె స్వామి నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, కత్తి స్వామి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కన్నె స్వాములు చెన్నబోయిన సాయి శ్రావణ్ దాస్, గడ్డం భీష్మ, స్వాముల మాల విరమణ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, నాడెం నాగేశ్వర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భరత్ రెడ్డి, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, 5వ వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, 5వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల మధు, గద్ద అఖిల్, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# మంజీరా నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



తెలంగాణ పత్రిక/కొల్చారం : పోతంశెట్టి పల్లి టీ జంక్షన్ నుండిఏడుపాయలకు వెళ్లే దారిలో మొదటి బ్రిడ్జి దిగువ భాగంలో ఉన్న చెక్ డాం పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం బుధవారం కనిపించింది. మండలంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు మంజీరా నదిలో చేపలు పడుతుండగా వ్యక్తి మృతదేహం కనిపించిందన్నారు. వెంటనే వారు ఇచ్చిన సమాచారం మేరకు కొల్చారం మహమ్మద్ గౌస్ మంజీరాలోకి వెళ్లి గాలించగా చెక్ డాం పై భాగంలో కుళ్లిపోయిన స్థితిలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించినట్లు ఎస్సై తెలిపారు. పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడు నలుపు రంగు జీన్స్ ప్యాంటు, బ్లూ కలర్ చొక్కా ధరించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు కొల్చారం పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



తెలంగాణ పత్రిక/కొల్చారం/పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన పాతురు లక్ష్మి గత కొన్ని రోజులు క్రితం అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందారు విషయం తెలుసుకున్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో బుధవారం రోజు 29వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు చెక్కును అందజేస్తున్న వారు పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ గడ్డమీ నర్సింలు నాగరాణి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డమీది రాములు గడ్డమీది మహేష్ పులబోయిన పోచయ్య చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్డీవో ఉమారానికి డి.బి.ఆర్.పి పార్టీ ఆధ్వర్యంలో వినతి

**- 111 ప్రభుత్వ భూమిని సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలి**
**- గుడిసె వాసులపై తప్పుడు సమాచారంతో కేసులు పెట్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**
**- డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్**



నర్సంపేట మే (తెలంగాణ పత్రిక) నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ 111 ప్రభుత్వ భూమిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి నిరుపేదలైన వారు గుడిసెలు వేసుకుంటే 2020లో గుర్రపు రమాదేవి బైరు భవాని ఆ భూమి మాది అంటూ ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న దళితుల మీద తప్పుడు సర్వే నెంబర్లతో వారిపై కేసులు పెట్టించి సుమారు 500 మంది గుడిసెలను పోలీస్ సహకారంతో జెసిబి పెట్టి తొలగించి గుడిసె వాసులను ఇబ్బందులు పెట్టరు.111 ప్రభుత్వ భూమి ఇప్పటికైనా సర్వే చేసి గుడిసె వాసులకు న్యాయం చేయాలని రెవెన్యూ డివిజన్ అధికారి ఉమారాణి ని కోరిన డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి బాబు .ఈ కార్యక్రమంలో డిబిఆర్పి డివిజన్ మహిళా కమిటీ అల్లం రాజక్క గండికోట సమ్మక్క డిబిఆర్పి నర్సంపేట మండల ఇన్చార్జి కొలెపాక మొగిలి బాదావత్తు సక్రు పిట్టలేలేంద్ర ముని గాల దేవయ్య మాలోతు విజయ్ దామెర యెల్ల బాయ్ డి సి బాబా దామెర ప్రసాద్ తెప్ప విజయ మొద్దు కోమల పల్లె పోచమ్మ తదితరులు పాల్గొన్నారు

# తడిచిన ధాన్యాన్ని... కొనుగోలు చేస్తాం

**- రైతులు ఆందోళన చెందవద్దు**
**- జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది... రైతులు ఆందోళన చెందవద్దని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. బుధవారం గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలోని ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అకాల వర్షాలతో తడిచిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలువ ఉండగా వెంటనే లారీలను రప్పించి హమాలీలతో లారీలో వరిధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు రవాణా చేయాలని, ఆకస్మికంగా వచ్చే వర్షం నుండి ధాన్యాన్ని కవర్లతో కప్పి తడవకుండా చూడాలని, తడిచిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కాబట్టి ఆలస్యం చేయకుండా తడిసిన ధాన్యాన్ని కూడా మిల్లులకు రవాణా చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను ఆదేశించారు. రైతును సన్మానించిన అదనపు కలెక్టర్. ఈసందర్భంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి జాలిగామ గ్రామానికి చెందిన పెద్ద రైతు సుధాకర్ సుమారు 30 ఎకరాలలో వరిధాన్యాన్ని లాభదాయంగా పండించినందుకు జిల్లా అదనపు కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు.జిల్లా అదనపు కలెక్టర్ వెంట డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, స్థానిక తహసిల్దార్, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# షణ్ముఖ ఫార్మ అండ్ జనరిక్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే దంపతులు





సత్తుపల్లి, మే 21 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, మెయిన్ రోడ్ లో టి.దుర్గాప్రసాద్ ఏర్పాటు చేసిన షణ్ముఖ ఫార్మ అండ్ జనరిక్ స్టోర్ నూతన షాప్ ను సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా,సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చిత్ర పటాన ఘన నివాళ్లు అర్పించిన మైల జయరామ్ రెడ్డి



మంగపేట మే 21 (తెలంగాణ పత్రిక) ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దలు పైడాకుల అశోకన్న సూచనల మేరకు మండల కేంద్రం లో మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హిదాయతుళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి స్వర్గీయ భారత మాజీ ప్రధాన మంత్రి భారత రత్న శ్రీ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు.మన ప్రియతమా నేత భారతరత్న స్వర్గీయ భారతదేశ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి రోజున జాతీయ శోక దినంగా పాటిస్తారు ఆగస్టు 20 1944న ముంబైలో జన్మించారు ఆయన ఇందిరా గాంధీ కుమారుడు మరియు నెహ్రూ గాంధీ ఇలా కుటుంబ సభ్యుడు 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా భారతదేశానికి విశిష్ట సేవలు అందించారు అదేవిధంగా రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నికి ఆర్కిటిక్గా పేరుపొందారు, కమ్యూనికేషన్, టెక్నాలజీ రంగాల్లో విప్లమాత్మకంగా మార్పులు తీసుకొచ్చారు అతని మరణం భారతదేశ చరిత్రలో ఒక మహత్తర నష్టంగా పరిగణించబడుతుంది అదేవిధంగా భారతదేశంలో కంప్యూటర్లను విస్తృతంగా ప్రవేశపెట్టారు 1984లో కంప్యూటర్ పాలసీ ప్రకటించి ఐటి పరిశ్రమలకు బీజాలు వేశారు, ఎంటిఎన్ఎల్ టెలికాం డిపార్ట్మెంట్ సోదరులు చేపట్టి ఫోన్ సేవలను మెరుగుపరిచారు, 1980 లోనే ఆర్థిక స్వేచ్ఛకు మార్గం సిద్ధం చేశారు 1991 సంస్కరణలకు పునాది వేశారు, 1985లో ఎస్ ఏ ఏ ఆర్ సి స్థాపనకు కృషి చేశారు స్థానిక సొపరిపాలన బలపరిచారు దేశవ్యాప్తంగా టీవీ ప్రసారాలు ప్రారంభించారు ట్రాక్ మ్యూజిక్ టెలిఫోన్లో వినియోగాన్ని ప్రజాదరణకు తీసుకొచ్చారు, రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ నిర్మాతగా గుర్తించబడ్డారు ఆయన విధానాలకు 1990లో ఆర్థిక సంస్కరణకు మార్గదర్శకమయ్యాయి , రాజీవ్ గాంధీ అంటే మార్పు యువశక్తి ఆధునిక భారతదేశ స్వప్నం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిళా జయరాం రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం లో..జిల్లానియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# మండల స్థాయిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం..

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 21(తెలంగాణ పత్రిక)ఆలేరు మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తేదీ 21-05-2025, రెండవ రోజు శిక్షణ లో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి మాట్లాడుతూ..మొదటి రోజు జరిగిన విషయాలపై ఉపాధ్యాయులను అడిగి, ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని,విషయాలపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు చక్కటి బోధనలు అందించగలరని శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు పరిసరాల విజ్ఞానం